# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, డిసెంబర్ 10, 2009

13 వ శా. స. III సమావేశము, వాల్యూం -- VI నంబరు -- 4

శక సంవత్సరము – 1931, అగ్రహాయణ – 19

**THURSDAY, THE 10th DECEMBER, 2009**

**13 L.A. III SESSION, VOL—VI, No. – 4**

**19** - Agrahayan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(3వ సమావేశము : 4వరోజు)**

**గురువారము, డిసెంబరు 10, 2009**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వ్రాతపూర్వక సమాధానములు
3. సంతాప ప్రతిపాదనలు

   i) 2.9.2009న నల్లమల అడవుల్లో జరిగిన ప్రమాదంలో మరణించిన నలుగురు అధికారుల మృతిపట్ల

   ii) 2009 అక్టోబరులో వచ్చిన కృష్ణానది వరదలవల్ల చనిపోయిన 95 మంది మృతిపట్ల

   iii) ముగ్గురు ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుల మృతిపట్ల

4. జీరో అవర్
5. ప్రకటన

   లఘుచర్చకు వివిధ పార్టీలకు కేటాయించిన కాలపరిమితి గురించి

6. లఘుచర్చ

   వరదలు, కరవు పరిస్థితులపై లఘుచర్చ (అనుబంధము)


**&&&&&&&&&**

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

### సభా కార్యక్రమము
### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri G. Kishen Reddy garu and others regarding adoption of resolution for formation of separate Telangana State in view of the principle agreement is disallowed.

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వ్రాతపూర్వక సమాధానములు
### పాల సహకార కేంద్రాలలో అవకతవకలు

ప్రశ్న నెం.21(784)

శ్రీ ఎం. ఎన్. ప్రసాదరాజు (నర్సాపురం)
గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో పరస్పర సహాయక పాల సహకార సంఘాలలో అవకతవకలు జరుగుతున్న విషయం వాస్తవమేనా ;
ఆ) నరసాపురం నియోజకవర్గం, వేములదీవిలో పరస్పర సహాయక సహకార సొసైటీ (ఎం.ఎ.సి.)లో అవకతవకలు జరిగాయన్న విషయం కూడా వాస్తవమేనా ;
ఇ) అయితే, ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యలేమిటి?

**సహకార శాఖ మంత్రి (శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి ):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) 1995, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టంలోని, 29 వ సెక్షన్ క్రింద శాసనపరమైన విచారణకు ఉత్తరువు జారీ చేయడమయింది.

శ్రీ ఎం.ఎన్. ప్రసాదరాజు : అధ్యక్షా, నర్సాపురం నియోజకవర్గంలో వేములదీవి అగ్రికల్చర్ మ్యాక్ సొసైటీ వుంది. దానికి మొన్న రుణమాఫీలో రూ. 3 కోట్లు వర్తించింది. వాస్తవంగా స్వామినాథన్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఆ సొసైటీకి అర్హత లభించలేదు. కానీ, ఆ సొసైటీకి రూ. 3 కోట్లు రుణమాఫీలో కేటాయింపులు వెళ్లడం జరిగింది. కానీ రైతులకు ఒక కోటీ యాభై మూడు లక్షలు కూడా ఇవ్వలేదు. అదేవిధంగా అక్కడున్నటువంటి

ఫిక్స్‌డ్ డిపాజిట్లు అన్నీ కూడా అధిక వడ్డీలు వేయడం వల్ల, ఆ సంఘానికి సంబంధించిన వారు అవకతవకలకు పాల్పడుతున్నారు. దీని మీద ఎస్‌బిహెచ్ ఎంక్వైరీ వేయమని సభను కోరడం జరిగింది. దాని మీద పూర్తి విచారణ జరిపి తగు నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా కోపరేటివ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రసాదరాజు గారు ఏదైతే ఈ వేములదీవి ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘంపై ఫిర్యాదు ఇవ్వడం జరిగిందో, దాన్ని జాయింట్ రిజిస్ట్రార్ గారితోనూ, అదేవిధంగా జిల్లా సహకార అధికారి, పశ్చిమ గోదావరి జిల్లా వారితోనూ ప్రాథమిక విచారణ నిమిత్తం పంపడం జరిగింది. సదరు జిల్లా సహకార అధికారి బదిలీపై విజయనగరం జిల్లాకు ఇటీవల వెళ్లడం జరిగింది. నూతన జిల్లా సహకార అధికారి తేదీ. 27.11.2009 నాడు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. వారు సమర్పించిన ప్రాథమిక విచారణ నివేదికలో కొన్ని ఆరోపణలు, ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నట్లు వెల్లడైంది. దాని ఆధారంగా ఏపీ మ్యాక్స్ చట్టం, 1995 సెక్షన్ 29 క్రింద చట్టబద్ధమైన విచారణకు మ్యాక్స్ రిజిస్ట్రార్ వారు ఆదేశించడం జరిగింది. జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి, కృష్ణా జిల్లా వారిని విచారణాధికారిగా నియమించడం జరిగింది. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఎన్. ప్రసాదరాజు : అధ్యక్షా, గతంలో కూడా చాలా రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. దీని మీద ఆర్డీఓ గారు ఎంక్వైరీ చేసున్నారు. కానీ, ఇంతవరకు వారు చేసిన ఎంక్వైరీలో అవకతవకలు జరిగినాయని తేలినా కూడా ఇంతవరకూ ఎక్కడ కూడా బయటపెట్టలేదు. కానీ, నేను శాసనసభ్యుడిని అయ్యాక కూడా రెండు, మూడు సార్లు మినిస్టర్ గారి దృష్టికి తీసుకువచ్చాను. దీని మీద బినామీ పేర్లతో అప్పులు తీసుకున్న రైతులు రుణాలు చెల్లిస్తున్నట్లు కూడా చూపిస్తున్నారు గాని, రైతులకి సక్రమంగా రుణాలు అందడం లేదు, వారికి చెందిన రుణమాఫీ పూర్తయితే కూడా వారికివ్వవలసిన దస్తావేజులు రైతులకివ్వకుండా ఇబ్బందిపెడుతున్నారు. కాబట్టి, దీని మీద తక్షణమే పూర్తి స్థాయిలో ఎంక్వైరీ జరిపి అక్కడ జరుగుతున్న అవకతవకలను బహిర్గతం చేయవలసిందిగా మీ ద్వారా కోపరేటివ్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి : అధ్యక్షా, తప్పకుండా, ఈ విషయం మీద మరోసారి చట్టపరంగా ఎంక్వైరీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా డీసీబీ నుంచి రీఫైనాన్స్ విషయాలను కూడా పరిశీలించి ఏమైనా అవకతవకలు రుజువైతే, బాధితుల మీద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రికవరీ చేసే అధికారం రిజిస్ట్రార్‌కు లేదు. సహకార ట్రిబ్యునల్‌లో రికవరీ కొరకు సూట్ వేయాల్సిందిగా అదేశిస్తాం, తప్పకుండా చేస్తాము అధ్యక్షా.

శ్రీ ఎం. ఎన్. ప్రసాదరాజు : అధ్యక్షా, ఎన్ని రోజుల్లో దీన్ని పరిష్కరిస్తారు? ఎందుకంటే, ఆర్డీఓ గారి ఎంక్వైరీ జరిగి నాలుగు సంవత్సరాలు కావొస్తోంది. దాని మీద ఏం చర్యలు తీసుకున్నారో, ఇంతవరకు స్పష్టం చేయలేదు. ఇప్పుడు ఎంక్వైరీ చేస్తే ఎన్ని రోజుల్లో చేయగలరు, వారి మీద ఏవిధమైన యాక్షన్ తీసుకుంటారో స్పష్టంగా మంత్రి గారు తెలియజేయాలి.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ..

శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి : సార్, వెంటనే ఆప్కాబ్ జీఎం గారిని ప్రత్యేకాధికారిగా వేసి వెంటనే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

MR.SPEAKER: Right. Q. No. 782(22). Minister for Food and Civil Supplies.

**బస్ స్టేషన్‌లలో ఆహార పదార్థాల అధిక ధరలు**

ప్రశ్న నెం. 22 (782)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు-రూరల్), ఎం. మహీధర్‌రెడ్డి (కందుకూరు), జి. రవికుమార్ (అద్దంకి), ఎం. చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి)

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో కూల్ డ్రింకులు మినరల్ వాటర్, ఇతర ఆహార పదార్థాలకు సంబంధించి గరిష్ట చిల్లర ధరకు మించి ఎక్కువగా వసూలు చేయడం వల్ల ప్రయాణీకులు దోపిడీకి గురి అవుతున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) రాష్ట్రంలో అట్టి దోపిడీకి సంబంధించి కొన్ని సందర్భాలున్నాయి.

ఆ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి ప్రత్యేక గణాంకాలు లేనప్పటికీ, ఐస్ క్రీంలు, కూల్ డ్రింక్‌లు, మినరల్ వాటర్, ప్యాకెట్లలోని త్రాగునీటిపై రాష్ట్ర వ్యాప్తంగా గత 5 సంవత్సరాలలో శాఖ నమోదు చేసిన కేసులు ఈ క్రింది విధంగా వున్నాయి.

| ఎఫ్‌వై. | 2004-2005 | 2005-2006 | 2006-2007 | 2007-2008 | 2008-2009 |
|---|---|---|---|---|---|
| కేసుల సంఖ్య | 538* | 337* | 337* | 1043* | 405* |

* మినరల్ వాటర్, ప్యాకెట్లలోని త్రాగునీటికి చెందిన సంఖ్య లభ్యంగా లేదు. పై వివరాలను బట్టి గడచిన సంవత్సరాలలో నమోదు చేసిన కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలియవస్తుంది.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి : అధ్యక్షా, ఏపీఎస్ఆర్టీసీలో ఆహారపదార్థాలు, ఈ మినరల్ వాటర్ బాటిల్స్ గురించి గతంలో కూడా అనేక పర్యాయాలు చర్చించడం జరిగింది. చర్చించిన ప్రతిసారీ కూడా, వీటి మీద చర్యలు తీసుకుంటాం, వీటిని అరికడతామని చెబుతూనే వున్నారుగాని, ప్రశ్నించిన ప్రతిసారీ కూడా ఈ దోపిడీ విధానం మరింత అధికంగా తయారవుతోంది. ఈ రోజు ఆర్టీసీ బస్‌స్టేషన్‌లలో వీరు అమ్ముతున్న ఈ వాటర్ ప్యాకెట్స్, వాటర్‌బాటిల్స్ ధర బయటెక్కడా కూడా ఇంత లేదు. గణనీయంగా రేట్లు పెంచి అమ్ముతున్న మాట వాస్తవం. రెండవది, ఎక్కడా కూడా స్టాండర్డ్ కంపెనీలకు సంబంధించి ఒక యూనిఫార్మిటీ లేదు. ఇవన్నీ కూడా ఐఎస్ఐ మార్కు లేని వాటర్ బాటిల్స్‌ని, ప్యాకెట్స్‌ని విక్రయిస్తున్న మాట వాస్తవం కాదా? ముఖ్యంగా, మా ప్రకాశం జిల్లా కందుకూరు ఆర్టీసీ డిపోలో ఈ రకమైన జన దోపిడీ జరుగుతూంది. ప్రయాణీకులకు ఎండాకాలం వచ్చేసరికి ఒక రేటు, వర్షాకాలం వచ్చేసరికి ఒక రేటు. ఎప్పుడూ కూడా ఎంఆర్‌పీకి అమ్మిన పరిస్థితుల్లేవక్కడ. దయచేసి, దీని మీద మీరు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని గతంలో ఎన్నిసార్లు అడిగినప్పటికీ కూడా మా దగ్గర వీటికి సంబంధించిన గణాంకాలు లేవు, మీకు హోల్‌సేల్‌గా నమోదైన కేసులు చెబుతామనేది కాస్త బాధ్యతారహితంగా వుంది. ఇప్పటికైనా అలాంటి సంస్థల మీద, ఈ యొక్క వ్యాపార సంస్థల మీద మీరు తీసుకోబోయే చర్యలేమిటి? ఇప్పటికైనా ఐఎస్ఐ మార్కు... ఏదైతే అప్రూవ్డ్ వున్నాయో, వాటికి సంబంధించిన వాటర్ బాటిల్స్‌ను, ప్యాకెట్స్‌ను మీరు అమ్మించే కార్యక్రమం ఎప్పటి నుంచి చేపడతారు?

రెండవది, అశ్లీల పుస్తకాలు. ఈ యొక్క ఆర్టీసీ బస్‌స్టేషన్లలో తప్పితే ఎక్కడా దొరకడం లేదు. వీటిని నియంత్రించమని గతంలో కూడా అనేకసార్లు చెప్పడం జరిగింది. చెప్పినప్పటికీ కూడా ఈ రోజుకి కూడా చలనం లేదు. రెండవది, కాలం చెల్లిన అంటే టైం అయిపోయిన ఆహారపదార్థాల్ని, ఎప్పుడో రెండు రోజుల క్రితం చేసిన చట్నీలను ఈ రోజు అక్కడ ఆర్టీసీ క్యాంటీన్లలో ఇస్తూ వున్నారు. ఆర్టీసీ క్యాంటీన్లలో వున్న టేబుళ్ల పరిస్థితిని చూస్తే.. అధ్యక్షా, మీరొక్కసారి కావలి ఆర్టీసీ డిపోలో వున్న టేబుళ్లను చూడండి. అమీబా షేపులో వుంటాయి. వాటికెక్కడా శుభ్రత అనేది వుండదు. అందుకనే, ఈ రోజు ప్రయాణీకులందరూ కూడా బయట ప్రదేశాల్లో ఆర్టీసీ బస్సులను ఆపి ఆహారపదార్థాల్ని తీసుకోవాలని కోరుకుంటున్న పరిస్థితుల్లో, ఆర్టీసీ వాళ్లు కాదూ... మీరు అనారోగ్యమైన ఆహారపదార్థాలనే తినమని చెబుతున్న మాట వాస్తవం కాదా? దీనికి ప్రధానమైన కారణం.. ఆర్టీసీ డిపోల్లో మీరు ఈ టాయ్‌లెట్స్ నిర్వహణని పూర్తిగా విస్మరించినందువల్ల, అక్కడొస్తున్న బ్యాడ్ స్మెల్.. ముఖ్యంగా ఇప్పుడు కందుకూరు ఆర్టీసీ డిపోను చూస్తే అదంతా పందుల నిలయంగా మారి వుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏ రకంగా అక్కడ మీరు ఆరోగ్యపరమైన చర్యల్ని ఆహార భద్రతా విషయంలో తీసుకోబోతున్నారని అడుగుతున్నాను.

ఉ.9.10

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, లీగల్ మెట్రోలజీ డిపార్ట్‌మెంట్లో ఉన్నటువంటి 117 మెంబర్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీషియల్స్ ద్వారా గత సంవత్సరం మొత్తం అన్ని కలిపి 22,337 కేసులు రిజిష్టర్ చేయడం జరిగింది. అట్లాగే ఆర్.టీ.సీకి సంబంధించి కూడ ప్రత్యేకంగా గత ఆరు మాసాలలో 245 ఆర్.టీ.సీ డిపోలకు సబంధించిన స్టేషన్ల పైన 245 కేసులు నమోదు చేయడం జరిగింది. కేసులను నమోదు చేయడం మాత్రమే కాకుండా, పెనాల్టీలను వేయడం ద్వారా గత సంవత్సరం సుమారుగా 11 కోట్ల 78 లక్షలు పెనాల్టీలను కలెక్ట్ చేయడం జరిగింది. డిపార్ట్‌మెంటుకు సబంధించిన ఏదైతే ప్రింటెడ్ ఎమ్మార్పి రేటు ఉంటుందో, ఆ రేటు కంటే ఎక్కువ అమ్మిన వారి పైన చర్యలు తీసుకొని, with limited staff, టార్గెట్ కంటే కూడా మోర్ ద్యాన్ డబల్

కేసులను నమోదు చేసి, కలెక్ట్ చేయడమేకాకుండా, వారి పైన తీసుకోవాల్సిన చర్యలను కూడా తీసుకోవడం జరిగింది. This is not a small number. 117 మంది మెంబర్స్‌తోటి, 22 వేల కేసులను రిజిస్టర్ చేయడమనేది, It shows the performance of the Department.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, వారు అన్ని ప్రాంతాలకు సంబంధించిన గణాంకాలను చెబుతున్నారు. మేం అడుగుతున్నది, ఆర్.టీ.సీకి సంబంధించి మీ డిపార్ట్‌మెంట్ వారు ఎక్కడ కూడా సరైన తనిఖీలు నిర్వహించలేదు. మంత్రిగారు వస్తానంటే, మా ప్రాంతంలోనే మేం చూపిస్తాం, ఎంత అత్యధిక రేటుకు అమ్ముతున్నారంటే, మంత్రిగారు కొన్నకూడా అదే రేటుకి వాళ్లు అమ్ముతారు. రేటు తగ్గించి ఇచ్చేదేం ఉండదు. వ్యాపారుల యొక్క దోరణి విచ్చలవిడిగా తయారైయ్యింది. సిండికేట్‌గా తయారవుతున్నారు. వాళ్ల మీద దాడుల విషయంలో కేవలం మీకు కేసులు కావాలి కాబట్టి, నామమాత్రపు కేసులను మీరు నమోదు చేస్తున్నారు. అంతేగాని దానిని అరికట్టే చర్యలను మీరు తీసుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ : స్పెసిఫిక్ ప్లేసెస్ ఉంటే చెప్పండి.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, మా కందుకూరు నియోజకవర్గంలో ఉన్న కందుకూరు డిపోలో వీళ్లు ఎన్ని కేసుల్ని నమోదు చేశారు? ఇంతవరకు ఒక్క కేసును కూడా నమోదు చేసిన దాఖలాలు లేవు. వీళ్లేమైనా ఒక్క కేసైనా నమోదు చేశారా? వాటర్ బాటిల్ బయట రూ.12లకు దొరుకుతుంటే, వీళ్లక్కడ రూ.15 అమ్ముతున్నారు. వాటర్ ప్యాకెట్ బయట రూ.2లకు దొరుకుతుంటే, వీళ్లక్కడ రూ.4లకు అమ్ముతున్నారు. ఈరోజు ప్రభుత్వం మినరల్ వాటర్ ప్లాంట్లను పెట్టి, 12 లీటర్లను రూ.2 లకు ఇస్తూవుంటే, ఈ రకమైన దోపిడీ జరుగుతూవుంది. ఐఎస్ఐ మార్కు లేని వాటర్ ప్లాంట్లు అనేకం నడుస్తున్నాయి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రకారం టోటల్ నంబర్ చెప్పాను. మొత్తం కేసులు 22 వేల కేసులను రిజిస్టర్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. వారు స్పెసిఫిక్‌గా అడిగిన ప్రకారం, మినరల్ వాటర్ మరియు ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఐస్ క్రీంలు, కూల్ డ్రింకుల గురించి కూడా అడగడం జరిగింది. వీటికి సంబంధించి గత సంవత్సరం 2009-10లో 365 కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది. ఆర్.టీ.సీ డిపోలకు సంబంధించి కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. కేవలం ఈ 2009-10కి సంబంధించి 245 కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది. ప్రకాశం జిల్లాలో కూడా 4 కేసులను రిజిస్టర్ చేయడం జరిగిందని స్పష్టంగా చెబుతున్నాను. ఇవి కూడా విత్ లిమిటెడ్ స్టాఫ్‌తోటి, ప్రకాశం జిల్లాకు సంబంధించి గౌరవ సభ్యులు ఎదైతే స్పెసిఫిక్‌గా అడిగారో, దానికి సంబంధించి కూడా ఆ సమాచారాన్ని తెప్పించి, వారికి ప్రత్యేకంగా పంపించే ఏర్పాట్లు చేస్తాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు చెప్పినవన్నీ చెక్ చేపించండి.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ప్రశ్న వేసిన సభ్యులకు సంబంధించి, మేం నలుగురు సభ్యులం కలిసి అడిగాము. దీనికి సంబధించి, ఆ ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని మంత్రిగారు సిద్దంగా పెట్టుకోవాల్సివుంది. ఇంతకుముందు మాకు ఇంత మంది సిబ్బంది ఉన్నారు, టార్గెట్ కన్నా ఎక్కువ చేస్తున్నామని చెప్పారు. మీకు అంతమంది సిబ్బంది ఉంటే కందుకూరు ప్రాంతమే కాదు, మొత్తం ప్రకాశం జిల్లాలో 10 డిపోలున్నాయి. మీరు చెప్పిన నాలుగు కేసులనేది, నాలుగు డిపోలవే. మీరు ఈ డిపోల మీద విస్తృ

తమైన దాడులను నిర్వహించండి.  ఆర్.టీ.సీ బస్సులలో ప్రయాణించే ప్రయాణీకులందరు కూడా సాధారణ ప్రజలు.  ఆ సాధారణ ప్రజలు దోపిడీకి గురవుతున్నారు.  కాబట్టి, వాళ్లను పర్యవేక్షించే చర్యలు ఇకమీదటైనా మీ డిపార్ట్‌మెంట్ ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి (శ్రీశైలం)ః అధ్యక్షా , ఈరోజు రైల్వేస్‌లో చూస్తే, జెడ్ఆర్‌యుసి అంటే జోనల్ రైల్వే యూజర్స్ కమిటీ ఎన్.ఆర్.యు.సి అంటే నేషనల్ రైల్వే యూజర్స్ కమిటీ అనేవి కొన్ని కమిటీలున్నాయి. అంటే ఇవి ప్లాట్‌ఫాం మీద అమ్ముతున్న ఆహార పథార్థాలకు సంబంధించి, అవి సరిగ్గా ఉన్నాయా లేదా చూస్తాయి.  వాటి రేట్స్‌కి సంబంధించి కూడా కొన్ని కమిటీలు ఉన్నాయి.  ఆ రకంగా మీరు మన స్టేట్‌లో కూడా అటువంటి కమిటీలేవైనా వేసి, వీటిని నియంత్రిస్తారా, క్వాలిటీ వైజ్  వాటర్‌కి సంబంధించి సేల్ ప్రైజ్ వైజ్ చేయడానికి మీరేమైనా ఒక కమిటీని వేస్తారా  అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.. వినకుండా ఉంటే ఎట్లాగండీ.. ప్రతాపరెడ్డిగారూ.. మినిస్టర్‌గారు వినలేదంట, Please be attentive.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి ః అధ్యక్షా, రైల్వే ప్లాట్ ఫాంసు మీద అమ్ముతున్న ఆహార పదార్థాలకు సంబంధించి, సరైన క్వాలిటీ, క్వాంటిటీ, ప్రైజ్ ఇవన్నీ నియంత్రించడానికి వీటిని ఎగ్జామిన్ చేయడానికి, జోనల్ రైల్వే యూజర్స్ కమిటీ అని జెడ్ఆర్‌యుసీ అని ఎన్ఆర్‌యుసి అనే కమిటీలున్నాయి.  వీటన్నింటినీ సెంట్రల్ గవర్న్‌మెంట్ నామినేట్ చేస్తుంది.   ఎక్కడైనా ఎక్కువ తప్పులు జరుగుతున్నట్లు వీళ్ల పర్యవేక్షణలో తేలితే, ఆ కమిటీలు పలానా చోట ఈ విధంగా తప్పులు జరుగుతున్నాయని రికమండ్ చేసి పంపించడం వల్ల వాటి మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఆ రకంగా మీరు ఈ రాష్ట్రంలో అటువంటి కమిటీలను వేసి, నియంత్రించడానికి అవకాశమేమైనా ఉన్నదా, అటువంటి కమిటీలు వేస్తారా? వేయడం వల్ల ఈరోజు ఇటువంటివన్నీ కూడా కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రకారం స్పెసిఫిక్‌గా మళ్లీ స్పెషల్ రెవ్యూస్ కండక్ట్ చేసి, విత్ ఇన్ ద డిపార్ట్‌మెంట్ కమిటీలను కాన్టిట్యూట్ చేస్తాము.  సభ్యులను నేను గమనించమని కోరేదేమిటంటే, ఈ డిపార్ట్‌మెంట్ ద్వారా మొత్తం 42 ప్రోడక్టులకు సంబంధించి రాష్ట్రం మొత్తంగా అన్ని డిపార్ట్‌మెంట్లు వీటి పైన చర్య తీసుకునేటువంటి పరిస్థితి ఉంది.  దీనిలో కూడా  లిమిటెడ్ స్టాఫ్‌తో ఇవన్నీ కూడా ఇరవైనాలుగు, ఇరవై అయిదు వేల కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది.  ఫరదర్‌గా సిస్టాన్ని స్ట్రెంతెన్ చేయడం కొరకు, వారు కోరిన ప్రకారం కమిటీలను కూడా కాన్టిట్యూట్ చేసి, ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేసేవిధంగా, దీనిని అరికట్టేవిధంగా తప్పకుండా ప్రయత్నంచేస్తాం.  అదేవిధంగా, దానికి సంబంధించిన రిపోర్ట్ కూడా గౌరవ సభ్యులకు అందించే ఏర్పాట్లు చేస్తాను.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి ః కమిటీ వేస్తారా అని అడిగాను.

మిస్టర్ స్పీకర్ ః  కమిటీకి సబంధించి కూడా, దీనికి మీకు రిప్లై ఇచ్చే ఏర్పాటు చేస్తాను.  దానిని పరిశీలించి కమిటీని ఏర్పాటు చేస్తాం.  కమిటీ వేయడానికి పరిశీలిస్తాం.

## గిరిజన ప్రాంతాలలో సంచార వైద్య సిబ్బంది

ప్రశ్న నెం.23 (1111)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 108 సర్వీసును ప్రవేశపెట్టిన తరువాత గిరిజన ప్రాంతాలలోని సంచార వైద్య సిబ్బందిని రద్దు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) ఆర్థిక ఇబ్బందుల మూలంగా గిరిజన ప్రాంతాలలో 108 సర్వీసులను నడపకపోవడం వల్ల మలేరియా, మెదడు వాపు, గ్యాస్ట్రిక్ వ్యాధులు మొదలైనటువంటి వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, రాష్ట్రంలోని గిరిజనులకు అత్యవసర వైద్య సహాయాన్ని అందించడానికి సంచార సిబ్బందిని పునరుద్ధరిస్తారా;

ఈ) వ్యాప్తి చెందుతున్న వ్యాధుల నుండి గిరిజనులను రక్షించడానికి గిరిజన ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టపరిచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్ ):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) అవునండీ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారిని ఎక్కువ జవాబుదారీతనం, బాధ్యత కలిగి ఉండేటట్లుగా చేసే ప్రతిపాదన వుంది. ఉప కేంద్రాలకు వైద్య అధికారుల సందర్శనలను క్రమం తప్పకుండా పెంచడం ద్వారా గిరిజనుల ఆరోగ్య అవసరాలను మరింత సంతృప్తికరంగా తీర్చవచ్చని భావించడమయింది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అధ్యక్షా, నేను స్పష్టంగా మంత్రిగారిని ప్రశ్నించడం అనేది జరుగుతున్నది. వారు ఏమో.. లేదండీ.. లేదండీ.. లేదండీ... అంటున్నారు మరి మనమున్నది దేనికండీ.. మీరు వైద్య శాఖ మంత్రిగా.. మీరు, ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉన్నారా.. లేదండీ.. లేదండీ.. లేదండీ.. అని చెప్పడానికి ఉన్నారా? గిరిజన ప్రాంతాలలో, ఏజన్సీ ప్రాంతాలలో ఇప్పటికే 350 మంది చనిపోయారు. ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే 87 మంది చనిపోయారు. డెంగ్యూ కానివ్వండీ, స్వన్‌ఫ్లూ కానివ్వండీ, చికున్ గున్యా కానివ్వండీ, విషజ్వరాలు కానివ్వండీ, అక్కడ రోడ్ల సౌకర్యాలు లేవు. ముఖ్యంగా ఏమంటే, 108 అంబులెన్స్ వాహనాలు అక్కడ ఉన్నవి కూడా పనిచేయడం లేదు. ఆ వాహనాలలో పనిచేసే సిబ్బందికి వేతనాలు

ఇవ్వకపోవడం వలన వాళ్లు కూడా పనిచేయడం లేదు. పీహెచ్‌సీ సెంటర్లలలో మందులు లేవు, సిబ్బంది లేరు. 1020 పోస్టులు కాళీగా ఉన్నాయి. ఆ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆ పీహెచ్‌సీ హాస్పటళ్లు అన్నీ కూడా అక్కడ చూడటానికీ.. పూజచేయడానికున్నాయి తప్పా, ఇంకొకటి కనిపించడం లేదు. చాలా అన్యాయమైన పరిస్థితి ఉంది. గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లోని అనేక గిరిజన ప్రాంతాల్లో విషజ్వారాలనేవి, ~~ఈ~~ వ్యాధులనేవి ప్రతి సంవత్సరం సీజన్లో వస్తున్నాయి. ఈ సీజన్లో వచ్చినప్పుడు చాలా మంది చనిపోతున్నారు. మరి ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా వాళ్లు చనిపోకుండా నివారించడానికి వాళ్లకు వైద్యం చేయడానికి కావలసిన ఎలాంటివి సహాయక చర్యలు వైద్యపరంగా చేపట్టడం లేదు.

ఉ. 9.20

దయచేసి మంత్రిగారు ఇప్పటికైనా అవునండి, చేస్తామండి అని చెప్పాలే తప్ప లేదండి, లేదండి అని అనేక మందిని లేకుండా చేయకండి.

మిస్టర్ స్పీకర్ః- రంగారెడ్డి గారు మీ క్వశ్చన్ స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః-అధ్యక్షా, వైద్య మంత్రిగారు ఆ రకంగా సమాధానం చెప్పేసరికి నేను బాధతో చెబుతున్నాను. కాబట్టి ఇప్పటికైనా అక్కడి ప్రజల ప్రాణాలు పోకుండా కాపాడేందుకు వైద్య బృందాలను ఏర్పాటు చేయండి. ఖాళీగా ఉన్న పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలి. 108 మెడికల్ బృందాల టీమ్‌లు కూడా ప్రతి వెయ్యి మందికి ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి ఆ రకంగా సహాయక చర్యలు చేపట్టాలి, దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః- అధ్యక్షా, మంత్రిగారు (a) ప్రశ్నకు No sir, (b) ప్రశ్నకు No sir, (c) ప్రశ్నకు Does not arise అన్నారు. అసలు వైద్య శాఖకు మంత్రి గారు ఉన్నారా లేరా అన్నది కూడా చెబితే బాగుంటుందని నేను కోరుతున్నాను.

MR.SPEAKER:- You were also a Medical Minister. Unjustified comment is not proper. You ask the question specifically, he will answer specifically.

డా. నాగం జనార్ధన్ రెడ్డి(నాగర్‌కర్నూల్)ః- రాష్ట్రంలో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వస్తున్నాయి, ఆ నిధులు ఇచ్చే పర్పస్ ఏమిటి, ఆ నిధులను వేటికి వినియోగిస్తున్నారనే వివరాలను తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్‌లో ఒక భాగమైన సంచార వైద్యశాలలో గతంలో డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, ఫార్మసిస్టులు ఉండేవారు. ట్రైబల్ ఏరియాలలో గాని రిమోట్ ఏరియాలలో గాని సంచార వైద్యశాలలు తిరిగి వైద్యం పేద ప్రజలకు అందించేవి. ఇప్పుడు ఆ యొక్క సంచార వైద్యశాలల సేవలు అందడం లేదు. మళ్లీ తిరిగి సంచార వైద్యశాలలను పటిష్టపర్చేందుకు ఏం చర్యలు తీసుకుంటారు?

108 సర్వీసెస్ గురించి ప్రభుత్వానికి గాని ముఖ్యమంత్రి గార్కి విజ్ఞప్తి చేసేదేమంటే ఎప్పుడైనా ఎమర్జెన్సీ కేసు ఉంటే అంటే ఉదాహరణకు నాగర్‌కర్నూల్ నుంచి హైదరాబాదుకు ఒక కేసును తీసుకురావాలంటే 108 సర్వీసెస్ సిబ్బంది ఏం చెబుతున్నారంటే మేం 20 లేక 30 కిలో మీటర్లు మాత్రమే తీసుకుపోతామని, జడ్చర్ల దగ్గరకు వచ్చిన తర్వాత అక్కడ ఇంకొక 108 లోకి ఎక్కిస్తాము, అక్కడి నుండి షాద్‌నగర్‌కు వచ్చిన తర్వాత ఇంకొక 108 లోకి ఎక్కిస్తామని, వారికి పరిమితులు అంతరకే ఉన్నాయని చెబుతున్నారు. దీని గురించి ఒకసారి పునరాలోచించి ఎమర్జెన్సీ కేసులు ఉన్నప్పుడు to save the life of the patient అన్నది దృష్టిలో పెట్టుకుని ఎక్కడైతే మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయో అంతవరకు ఒకే 108 ద్వారా తీసుకు వెళ్లేందుకు పర్మీషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా 104 సర్వీసెస్‌కు వినియోగిస్తున్నారు. 104 లు గ్రామానికి specific day లోనే వెడుతున్నాయి. కాని దాంట్లో ఉండేది ఒక ANM, Lab technician ఉంటారు. 104 ద్వారా ఉపయోగాలు ఏమున్నాయని మీరు ఎప్పుడైనా రివ్యూ చేసుకున్నారా? దీని వల్ల ప్రజలకు ఏమైనా ఉపయోగం ఉన్నదా ? అందులో ఒక ANM ఉండి డ్రగ్స్ ఇచ్చేందుకు ఆమెకు అధికారం వున్నదా? ఆమెకు ప్రోటోకాల్ పర్మిట్ చేస్తుందా అనే విషయంలో కూడా సమాధానం ఇవ్వాలి.

గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ట్రైబల్ హెల్త్ సెంటర్లు అనేవి క్రియేట్ చేశాం. ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ ఇప్పుడు కంటిన్యూ చేస్తున్నారా లేదా అనేది తెలియజేయాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. రాజన్నదొర(సాలూరు):- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేదేమిటంటే విజయనగం జిల్లా సాలూరు నియోజకవర్గంలోని బాచిపేట మండలంలో ఇంతకు ముందు సంచార వైద్యశాలలు ఉండేవి. వాటిని ఈ మధ్యనే ఎందుకో విత్‌డ్రా చేయడం జరిగింది. సంచార వైద్యశాలలు ఉండటం వల్ల గిరిజనులు ఉండే ప్రతి ఏరియాకు వెడుతుండేవి. మారుమూల గ్రామాలకు కూడా సంచార వైద్యశాలలు సేవలు అందించేవి. 104, 108 వెహికిల్ కన్‌స్ట్రక్షన్ వల్ల చిన్నగా ఉన్న రోడ్లలో అవి వెళ్లలేవు. అది కూడా అవసరం నిమిత్తం వెడుతుంటాయి. కాబట్టి గౌరవ మంత్రివర్యులకు తమరి ద్వారా విన్నవించుకునేదేమిటంటే కమీషనర్లకు, సెక్రటరీలకు కూడా సంచార వైద్యశాలలను కంటిన్యూ చేయాలని లేఖ వ్రాశాను. సాలూరు నియోజక వర్గంలో సంచార వైద్యశాలలను కంటిన్యూ చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను.

శ్రీ టి. బాలరాజు(పోలవరం):- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏకైక పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కాని అక్కడ సరైన సౌకర్యాలు లేక, పోస్టులు కూడా ఖాళీ ఉండటం వల్ల అక్కడున్న గిరిజనులకు మెరుగైన వైద్యం అందడం లేదు. మా పోలవరం నియోజకవర్గంలోని హెడ్ క్వార్టర్‌లో ఎనిమిది పడకల ఆసుపత్రి గతంలో ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం ఈ యొక్క ఎనిమిది పడకల ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా గుర్తించడం జరిగింది కాని ఇప్పటి వరకు అది పూర్తి స్థాయిలో ముప్పై పడకల ఆసుపత్రిగా అందుబాటులోకి రాలేదు. ముప్పై పడకల ఆసుపత్రికి సంబంధించిన అన్ని సౌకర్యాలు, డాక్టర్లు, ఇతర రకాలైన పోస్టులను భర్తీ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్‌:- అధ్యక్షా, ప్రత్యేకంగా గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు అడిగిన దానికి సుమారు 752 అంబులెన్సులు, 108 లు నడుస్తున్నాయి. ట్రైబల్‌ ఏరియాలలో 58 అంబులెన్సులు ప్రస్తుతం నడుస్తున్నాయి. ప్రత్యేకంగా 24 గంటలు పని చేసే ఆధునిక కాల్‌ సెంటర్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 752 అంబులెన్సులు ప్రతిరోజు అత్యవసర సేవలు అందిస్తున్నాయి. గర్భిణీ స్త్రీల గురించి మరియు ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ గురించి వారు చెప్పడం జరిగింది. NRHM క్రింద వచ్చిన ఫండ్స్‌ గురించి నాగం జనార్ధన్‌ రెడ్డి గారు అడిగారు. సుమారు 800 కోట్ల రూపాయలు NRHM ద్వారా రావడం జరిగింది. అదే విధంగా గ్రామాలలో ఉన్న అంబులెన్సులు కేవలం 30 కిలో మీటర్ల దూరమే పేషంట్లను తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అవన్నీ ప్రియారిటీ కాకుండా జరిగినటువంటి ప్రమాదాన్ని రక్షించడమన్నదే ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం. అందువల్లనే 104, 108 సర్వీసులను స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారు తీసుకురావడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వేరే డాక్టర్లను గాని, అంబులెన్సులను తొలగించారని ఏవైతే ఆరోపణలు చేస్తున్నారో అది కరెక్టు కాదు. ఇందాక జనార్ధన్‌ రెడ్డి గారు వైద్య శాఖకు మంత్రిగారు ఉన్నారా లేదా అని అడిగారు. Whether it is a fact that the mobile medical staff in Tribal areas were abolished after introducing the 108 services అన్నారు. 108 సర్వీసెస్‌ను అమలులోకి తెచ్చిన తర్వాతనే స్టాఫ్‌ను abolish చేశారని అడిగారు కాబట్టే కాదు అని చెప్పడం జరిగింది.

రెండవ ప్రశ్న కూడా మీరు చూడండి అధ్యక్షా, whether it is also a fact that the 108 services are not running in the Tribal areas due to financial constraints leading to rapid spread of disease like malaria, histophilia , gastro వేరేవి ఉన్నాయి, అవి కాదని చెప్పడం జరిగింది. అయితే ఇచ్చిన ప్రశ్నకు సమాధానం కాదని చెప్పడం జరిగింది కాని లేకపోతే ప్రశ్న ఏదైతే ఇచ్చారో దానికి ఆ రకంగా జవాబు చెప్పాల్సిన ఆనవాయితీ వుంది. ఈరోజు ఉన్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యం కాపాడాలనే ఉద్దేశ్యంతో భారతదేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టనటువంటి ఆరోగ్యశ్రీ గాని లేకపోతే మెడికల్‌ సర్వీసెస్‌ విషయంలో గాని ముందంజ వేయడం జరిగింది. ఇంతకు ముందు రంగారెడ్డి గారు చెప్పినట్లుగా ఒక్కదాంట్లో నేను ఏకీభవించేదేమంటే కొన్ని చోట్ల doctors available గా లేరు లేకపోతే medicines available గా లేవని చెప్పారు. NRHM ద్వారా వచ్చే సుమారు 800 కోట్ల రూపాయలకు సంబంధించి మేం మాత్రం పూర్తిగా వాటికి వినియోగించడానికి, కేవలం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారికి, ట్రైబల్‌ ఏరియాలలో ఉన్న వారికి అన్ని రకాల సేవలు అందించాలన్న దృక్పథంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది.

అదే విధంగా బాలరాజు గారు మరియు ఇంకా అనేక మంది సభ్యులు అడిగినట్లుగా PHC లకు సంబంధించి మొన్ననే గులాం నబీ ఆజాద్‌, కేంద్ర ఆరోగ్య మంత్రి గారు వచ్చినప్పుడు వారి సమక్షంలో ఒక సమావేశం జరిగినప్పుడు వారు చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర త్వరలోనే ఒక సమావేశమున్నది. అనంతరం PHC లను upgrade చేయాలని ఒక రిక్వెస్టు కూడా వచ్చింది. ఆ యొక్క ప్రతిపాదన మాదగ్గర ఉన్నది కాబట్టి త్వరలోనే దాన్ని అప్రూవ్‌ చేసి చాలా PHC లను కూడా upgrade చేస్తున్నామని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారిని నేను అడిగేదేమిటంటే గిరిజన ప్రాంతాలలో PHC సెంటర్లలో 1,020 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ఆ పోస్టులను వెంటనే భర్తీ చేస్తారా లేదా? చేస్తే ఎప్పటి వరకు చేస్తారు? రెండవది ప్రతి పది వేల మంది జనాభా కల్గినటువంటి ప్రాంతాలలో మొబైల్ బృందం వుండాలి, అందులో ఒక డాక్టరు, ఒక నర్సు ప్రాథమిక పరీక్షలు జరిపేటట్లుగా ఆ మొబైల్ వ్యానులో ప్రత్యేకంగా ఉండాలి. అప్పుడు మాత్రమే న్యాయం జరుగుతుంది.

ఉ.9.30

అది మీరు ఏర్పాటు చేస్తారా? లేదా? అదే విధంగా 108లో పనిచేస్తున్న ఉద్యోగస్థులకు జీతాలు ఇవ్వడంలేదు. వాళ్లు మధ్యలో ఆపివేసి పోతున్నారు. వాళ్లకి జీతాలు ఇవ్వనటువంటి పరిస్థితి వుంటే, వాళ్లకి ఇచ్చే జీతాలు నామినల్‌గా ఇస్తావున్నారు. ఇచ్చేటటువంటి జీతాలు ఇవ్వకపోవడంవల్ల వాళ్లు డ్యూటి ఎగగొట్టి వ్యాన్లు అక్కడ పెట్టి పోతున్నారు. జీతాలు ఇచ్చే దానికి కావలసినటువంటి చర్యలు తీసుకుంటారా లేదా?

డా.నాగం జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా 800 కోట్ల రూపాయలు వస్తాయి అన్నారు. ఏఏ దాని క్రింద ఎంతెంత ఖర్చు పెడుతున్నారు అనేది అడుగుతున్నాను. గతంలో మొబైల్ మెడికల్ యూనిట్స్ ఉండేవి. ఆ మొబైల్ మెడికల్ యూనిట్స్ ఇప్పుడు పని చేస్తున్నాయా? గతంలో ఎన్ని ఉన్నాయి, ఇప్పుడు ఎన్ని పనిచేస్తున్నాయి? దాంట్లో డాక్టర్లు ఎంతమంది ఉన్నారు? ట్రైబుల్ హెల్త్ సర్వీసెస్ క్రియేట్ చేసినాము. అది ఇప్పుడు పనిచేస్తుందా? ఈ మూడు స్పష్టంగా చెప్పమనండి.

మిష్టర్ స్పీకర్: మినిష్టర్ గారు ఈ ప్రశ్నకు సంబంధించి వుంటే చెప్పండి లేకుంటే రాసి పంపించండి.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, రంగారెడ్డిగారు జీతాలు ఇవ్వడంలేదని చెప్పడం జరిగింది. 104లో 3 ఎఎన్ఎంలు వుంటున్నారు. దానికి కంటిన్యూగా రెవ్యూ కూడా జరుగుతుంది, వారు పనిచేస్తున్నారు. జీతాలు విషయం వారు చెప్పడం జరిగింది. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పడం జరిగింది. వాకిన్ ఇంటర్వ్యూ ద్వారా మేము చాలామందిని ఇప్పటికే అపాయింటు చేయడం జరిగింది. ఇంకా చాలా మందిని పిలవడం జరిగింది. రాబోయే రోజుల్లో వాకిన్ ఇంటర్వ్యూ ద్వారా తీసుకోవాలని ఆదేశాలు చాలా స్పష్టంగా స్థానికంగా వున్నటువంటి డిఎంహెచ్ఒలు వారికి ఇవ్వడం జరిగింది. పెద్దలు నాగం జనార్దనరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు పూర్తి సమాచారం లేదు.

మిష్టర్ స్పీకర్: మీ డిపార్టుమెంటు ద్వారా ఒక నోట్ రాసి పంపించండి.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, ఎన్ఆర్ఎస్ఎఫ్ క్రింద వచ్చిన 800 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా చైల్డు హెల్త్‌కి కాని, టి.బి., లెప్రసీతోబాటు 108కి కాని ఉపయోగించడం జరుగుతావుంది. నాగం జనార్దరెడ్డిగారు అడిగిన సమాచారం తప్పకుండా పంపిస్తాను. నాగం జనార్దనరెడ్డిగారు మంత్రిగా పనిచేసినారు, వారు డాక్టర్,

నేను డాక్టర్ కాదు. కాని ఆయన వేసినది సర్కాస్టిక్ క్వొశ్చన్, కాకపోతే మంత్రిగారు ఉన్నారా లేదా అన్నారు. ఎప్పుడన్నా మీరు పేషెంటు అయితే మాత్రం ట్రీట్‌మెంటు మాత్రం గ్యారెంటీ గా ఇస్తారు.

మిస్టర్ స్పీకర్: ఆయన పేషెంటు కాదులేండి.

## పంటల భీమా పథకం

ప్రశ్న నెం . 24 (1176)

సర్వశ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ), పి.పుల్లారావు (చిలకలూరిపేట), అంబటి బ్రాహ్మణయ్య (అవనిగడ్డ), రావుల చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి), బి.దుర్గా ప్రసాదరావు (గూడూరు)

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటూ పంటల బీమాపథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) గత 2 సంవత్సరాలలో రైతులకు నష్ట పరిహారంగా ఎంత మొత్తాన్ని చెల్లించారు;

ఇ) అయితే, జిల్లా వారీగా, పంటల వారీగా చెల్లించిన నష్టపరిహారం వివరాలు ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ ఎస్.రఘువీరారెడ్డి):**

అ) అవునండీ.

ఆ) 2007-08 సంవత్సరం ఖరీఫ్, రబీ సీజనులో24,824 మంది రైతులకు 1145.01 లక్షల రూపాయలు చెల్లించినారు. 2008-09 సంవత్సరంలో ఖరీఫ్‌లో 7,58,309 మంది రైతులు 80120.47 లక్షల రూపాయలు క్లెయిం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా విడుదల చేసి జి.ఒ. జారి చేసింది. కేంద్ర ప్రభుత్వం తన వాటా మొత్తాన్ని విడుదల చేసిన వెంటనే క్లెయిం పరిష్కారం అవుతుంది.

ఇ) జిల్లా వారీ, పంట వారీగా పంటల బీమా క్లెయింల వివరాలను 1 నుండి IVవరకు గల అనుబంధంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ANNEXURE.I

## NATIONAL AGRICULTURAL INSURANCE SCHEME

### DISTRICT WISE DETAILS OF COVERAGE DURING KHARIF 2007

| Sl.No. | District | Farmers Covered | Area ( Hec.) | Sum Insured (Rs.) | Full Premium (Rs.) | Premium Subsidy (Rs.) | Claim (Rs.) | Farmers Benefited |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 102679 | 112078 | 1594072594 | 39539099 | 3311102 | 0 | 0 |
| 2 | Vizianagaram | 86977 | 89993 | 1064243680 | 28046445 | 2547443 | 107431 | 88 |
| 3 | Visakhapatnam | 60404 | 56397 | 885913959 | 24680800 | 2291456 | 0 | 0 |
| 4 | East Godavari | 165214 | 187472 | 3050373230 | 78353576 | 6040642 | 41830665 | 7322 |
| 5 | West Godavari | 182957 | 262917 | 4129785550 | 108458442 | 6947479 | 14817771 | 1881 |
| 6 | Krishna | 129944 | 148078 | 2691513809 | 70496134 | 5246182 | 0 | 0 |
| 7 | Guntur | 44191 | 78748 | 1245638195 | 44492757 | 3422930 | 0 | 0 |
| 8 | Prakasam | 19025 | 35669 | 530360601 | 18658041 | 1221421 | 0 | 0 |
| 9 | Nellore | 17907 | 33589 | 593405566 | 14826403 | 947684 | 0 | 0 |
| 10 | Kadapa | 182922 | 295706 | 3886281150 | 135037866 | 6504369 | 0 | 0 |
| 11 | Ananthapur | 430660 | 1045619 | 8567327432 | 300227685 | 14563137 | 9131140 | 1704 |
| 12 | Kurnool | 60274 | 158614 | 1343007631 | 46144873 | 1716346 | 1947026 | 705 |
| 13 | Chittoor | 28817 | 33513 | 868864420 | 26751217 | 2303799 | 0 | 0 |
| 14 | Rangareddy | 16103 | 32518 | 282154016 | 10535600 | 736430 | 43227 | 33 |
| 15 | Mahabubnagar | 113676 | 213478 | 2048295014 | 59029224 | 3501357 | 1640923 | 1266 |
| 16 | Medak | 57708 | 67837 | 1167157292 | 32204414 | 2478250 | 215 | 1 |
| 17 | Nizamabad | 116412 | 137150 | 2036136335 | 53106034 | 4433443 | 0 | 0 |
| 18 | Nalgonda | 56310 | 99245 | 1430269131 | 39799573 | 2889147 | 1219059 | 335 |
| 19 | Warangal | 50747 | 76744 | 838862586 | 27237133 | 2279308 | 0 | 0 |
| 20 | Khammam | 52453 | 90994 | 1246815049 | 49657487 | 4090252 | 0 | 0 |
| 21 | Karimnagar | 53934 | 89625 | 1225336576 | 32755658 | 2166619 | 56154 | 17 |
| 22 | Adilabad | 81344 | 131316 | 1281474580 | 48205865 | 3193250 | 1765315 | 740 |
| | **State Total** | **2110658** | **3477300** | **42007288396** | **1288244326** | **82832046** | **72558926** | **14092** |

N. RAGHUVEERA REDDY
MINISTER FOR AGRICULTURE

ANNEXURE.II

## NATIONAL AGRICULTURAL INSURANCE SCHEME

### CROPWISE DETAILS OF COVERAGE DURING KHARIF 2007

| Sl.No. | Crop | Farmers Covered | Area (Hec.) | Sum Insured (Rs.) | Full Premium | Premium Subsidy (Rs.) | Claim (Rs.) | Farmers Benefited |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | PADDY | 1045967 | 1459408 | 19679402946 | 491989734 | 35355685 | 58521182 | 10031 |
| 2 | JOWAR | 1499 | 1966 | 17272157 | 431804 | 26272 | 0 | 0 |
| 3 | BAJRA | 18 | 29 | 292000 | 10220 | 469 | 0 | 0 |
| 4 | MAIZE | 34293 | 55280 | 390813313 | 9771901 | 696372 | 0 | 0 |
| 5 | BLACKGRAM | 2521 | 3183 | 30873162 | 771829 | 51491 | 1697077 | 1283 |
| 6 | GREENGRAM | 5779 | 8850 | 68708100 | 1717703 | 115984 | 0 | 0 |
| 7 | REDGRAM | 14082 | 27114 | 213236423 | 5330911 | 324829 | 0 | 0 |
| 8 | GROUNDNUT ( I ) | 9106 | 16441 | 185283186 | 6484912 | 361873 | 0 | 0 |
| 9 | GROUNDNUT (UI) | 642055 | 1435611 | 12910278094 | 451859736 | 21877066 | 12243711 | 2763 |
| 10 | CASTOR | 4235 | 6253 | 49890800 | 1746178 | 118831 | 0 | 0 |
| 11 | SOYABEAN | 7136 | 13689 | 107321650 | 3756258 | 243153 | 215 | 1 |
| 12 | SUNFLOWER | 12728 | 36906 | 254316471 | 8901077 | 333798 | 0 | 0 |
| 13 | COTTON ( UI ) | 42624 | 70997 | 784692189 | 69445259 | 5136999 | 96742 | 14 |
| 14 | SUGARCANE ( P ) | 113775 | 123480 | 2972909918 | 99592483 | 7828299 | 0 | 0 |
| 15 | COTTON ( I ) | 43383 | 65003 | 1032426735 | 31489016 | 2017920 | 0 | 0 |
| 16 | SUGARCANE ( R ) | 106075 | 114162 | 2622016037 | 52500659 | 4032888 | 0 | 0 |
| 17 | CHILLY ( I ) | 20387 | 30869 | 539029337 | 37193024 | 3103286 | 0 | 0 |
| 18 | CHILLY (UI ) | 4160 | 6988 | 121614717 | 11066939 | 899784 | 0 | 0 |
| 19 | BANANA | 835 | 1069 | 26911161 | 4184686 | 307047 | 0 | 0 |
| | **STATE TOTAL** | **2110658** | **3477300** | **42007288396** | **1288244329** | **82832046** | **72558927** | **14092** |

N. RAGHUVEERA REDDY
MINISTER FOR AGRICULTURE

ANNEXURE.III

## NATIONAL AGRICULTURAL INSURANCE SCHEME

### DISTRICT WISE DETAILS OF COVERAGE DURING RABI 2007-08

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ADILABAD | 963 | 2021 | 19123700 | 382474 | 25349 | 10544 | 1 |
| 2 | ANANTAPUR | 3169 | 8203 | 70733266 | 1414665 | 43236 | 0 | 0 |
| 3 | CHITTOOR | 1341 | 1642 | 33897162 | 677943 | 42908 | 0 | 0 |
| 4 | CUDDAPAH | 10049 | 15739 | 228026371 | 4925071 | 172278 | 18621052 | 1955 |
| 5 | E.GODAVARI | 9624 | 12864 | 222231110 | 4444622 | 278744 | 728386 | 257 |
| 6 | GUNTUR | 6788 | 12919 | 161139985 | 3222800 | 175312 | 3939922 | 1165 |
| 7 | KARIMNAGAR | 10755 | 19217 | 247375600 | 4947512.00 | 298710.00 | 0 | 0 |
| 8 | KHAMMAM | 3300 | 5985 | 93062240 | 3074362.00 | 216072.00 | 0 | 0 |
| 9 | KRISHNA | 3502 | 5888 | 86762159 | 1735243 | 102795 | 3714515 | 1037 |
| 10 | KURNOOL | 10286 | 27511 | 263500081 | 5270011.00 | 181921.00 | 414115 | 195 |
| 11 | MAHABUBNAGAR | 41553 | 77542 | 815180731 | 16303615.00 | 1042803.00 | 0 | 0 |
| 12 | MEDAK | 12471 | 13357 | 197591800 | 3953358.00 | 316361 | 0 | 0 |
| 13 | NALGONDA | 20056 | 31684 | 540696575 | 10813932 | 767126 | 1827804 | 984 |
| 14 | NELLORE | 17688 | 28084 | 476387875 | 9558817 | 593856 | 451966 | 262 |
| 15 | NIZAMABAD | 11009 | 12906 | 223440409 | 4468808.00 | 341163.00 | 0 | 0 |
| 16 | PRAKASAM | 13416 | 25579 | 387840383 | 10077785 | 656854.00 | 4173241 | 475 |
| 17 | RANGAREDDY | 1744 | 3867 | 38630400 | 772631 | 65371 | 59135 | 45 |
| 18 | SRIKAKULAM | 6384 | 8018 | 109546121 | 2192550 | 165307 | 0 | 0 |
| 19 | VISAKHAPATNAM | 806 | 1336 | 12190040 | 244206 | 21495 | 0 | 0 |
| 20 | VIZIANAGARAM | 5648 | 6829 | 88818395 | 1776984 | 149971 | 0 | 0 |
| 21 | WARANGAL | 9949 | 34532 | 196631140 | 4532964 | 347563 | 423306 | 244 |
| 22 | W..GODAVARI | 22263 | 32303 | 490223194 | 9836834 | 606887 | 7577801 | 4112 |
| | **State Total** | **222764** | **388026** | **5003028737** | **104627187** | **6612082** | **41941787** | **10732** |

N. RAGHUVEERA REDDY
MINISTER FOR AGRICULTURE

ANNEXURE.IV

| NATIONAL AGRICULTURAL INSURANCE SCHEME | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| CROP WISE DETAILS OF COVERAGE DURING RABI 2007-08 | | | | | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | Paddy | 169530 | 293376 | 3896582911 | 77931358 | 5105490 | 16834550 | 7392 |
| 2 | Maize | 3759 | 5862 | 65811120 | 1316222 | 96431 | 10544 | 1 |
| 3 | Jowar(Un-Irrigated) | 911 | 1477 | 11090942 | 221819 | 17172 | 0 | 0 |
| 4 | Blackgram(URD) | 1973 | 2847 | 24110350 | 482207 | 32292 | 3593374 | 1081 |
| 5 | Bengalgram(Chana) | 13526 | 33174 | 324479242 | 6489585 | 247540 | 2535719 | 219 |
| 6 | Greengram(MUN) | 5 | 10 | 103000 | 2060 | 56 | 0 | 0 |
| 7 | GroundNut | 20085 | 29780 | 362257821 | 7245156.00 | 461110.00 | 18828676 | 2017 |
| 8 | Sunflower | 10154 | 17015 | 221720306 | 4798463.00 | 178648.00 | 0 | 0 |
| 9 | Onion | 92 | 73 | 1400000 | 30040 | 2200 | 141491 | 22 |
| 10 | Chilly(IRRI) | 2729 | 4409 | 95473045 | 6110275.00 | 471142.00 | 0 | 0 |
| 11 | **State Total** | 222764 | 388023 | 5003028737 | 104627185 | 6612081 | 41944354 | 10732 |

N. RAGHUVEERA REDDY
MINISTER FOR AGRICULTURE

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి సభ దృష్టికి తెచ్చేది ఏమంటే సర్ ఈ ఇన్సూరెన్సు 2008 ఖరీఫ్ గురించి మాట్లాడుతున్నారు. దాదాపు 1 1/2 సంవత్సరం దాటిపోయి రెండు అగ్రికల్చర్ సీజన్సు అయిపోయిన తరువాత కూడా ఆ నిబంధనల కోసం ప్రభుత్వం వైపు ప్రజలు చూసే

పరిస్థితి చాలా బాధాకరంగా వుంది. ఒకవైపు ఏమో ఈ సంవత్సరం అన్నా పంట వచ్చి వుండివుంటే రైతు నిలదొక్కొనేవాడు, పూర్తిగా కరువు వచ్చింది. పశువులను తెగనమ్ముకుంటున్నారు. ఈ టైమ్‌లో గవర్నమెంటు రైతుల రక్షణకు రావలసినటువంటి పరిస్థితులు వున్నాయి, కేవలం మాయమాటలతో కాలం గడిపేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఎప్పుడు సర్ పంట పోయింది 2008 ఖరీఫ్. ఇక్కడ వున్న శాసన సభ్యులకు నెల నెల జీతాలు వస్తున్నాయి. పెట్టుబడులు పెట్టిన రైతులకు మాత్రం ఈ రోజు వరకు ఒక్క నయాపైసా అందడం లేదు. ఒక్కటి సర్ రైతుల్లో ఆవేదన చాలా తీవ్రంగా వుంది. 1 కాదు 2 కాదు 5 లక్షల మంది అనంతపురం జిల్లాలో రైతాంగం మొత్తం 7 లక్షల మంది ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన అంశం . నిన్న, మొన్నే సంతాప తీర్మానం జరుగుతావుంటే దాంట్లో కూడా మేము ఏదో చేశామని లబ్ది చేసుకొనే ప్రయత్నం చేశారు తప్ప నిజంగా బెనిఫిట్ మాత్రం క్రిందకు పోలేదు. ఇన్సూరెన్సు ఏమిటి? రైతులు ప్రిమియం కడతారు పంట నష్ట పోతే ఇన్సూరెన్సు కంపెనీ చెల్లిస్తుంది. జిల్లాలో మాత్రం స్టేట్‌మెంట్సు మీద స్టేట్‌మెంట్సు వేయిస్తున్నారు. వేరుశనగ మొక్కలకి డబ్బులు పండేలా చేస్తామంటున్నారు. డబ్బులు కాదు సర్ వాళ్ల డొక్కలు ఎండిపోయాయి, రైతులకు తిండి గింజలు కరువు అయినాయి. రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ. ఇచ్చిందని చెబుతున్నారు. సరస్వతి ప్రసన్నం కాదు సర్, లక్ష్మీ ప్రసన్నం కావాలి. ఇంతవరకు ట్రెజరీకి డబ్బులు పోలేదు, ఆ జి.ఒ.లో కూడా ఇబ్బందులు వున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఫైనాన్సు డిపార్టుమెంటు దానికి అడ్డంకులు పెట్టిందని చెబుతున్నారు. కేంద్రం ఇచ్చే నిధులు కోసం ఎందుకు చూడాలి. లక్ష కోట్ల రూపాయలు బడ్జెటు పెట్టారు. అనంతపురం జిల్లాకు అదనంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 300 కోట్ల రూపాయలని ఇవాళ మీరు విడుదల చేసి రేపు మీరు సర్దుకోలేరా అని అడుగుతున్నాను. ప్రభుత్వాన్ని మేము సూటిగా అడుగుతున్నాము, ఒకవైపు అఖిలపక్ష దర్నాలు జరుగుతున్నాయి, ఉద్యమాలు జరుతున్నాయి, రైతులు రోడ్డు ఎక్కివున్న పరిస్థితి వుంది. ప్రభుత్వం చెప్పేటటువంటి మాటలకు క్రెడిబుల్టి పోయింది. ఎందుకంటే 2004లో ఇదే మంత్రిగారు ఏమి చెప్పారు అంటే డబ్బులు విడుదల అయిపోయినాయి, ఇదిగో వచ్చేసింది హైద్రాబాదు నుంచి అనంతపూర్ అకౌంటులో పడ్డాయి, అనంతపూర్ నుంచి మీ అకౌంటులో పడ్డాయి అన్నారు. చివరకు ఏమి అన్నారు? గత ప్రభుత్వ వైఫల్యాలవల్ల మేము ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. ఈ రోజు మంత్రులు చెప్పిన మాటలకు విలువలేదు. శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రిగారు ఇవ్వవలసిన పరిస్థితి వుంది. వెంటనే విడుదల చేస్తున్నారా లేదా చెప్పమనండి. ఇన్సూరెన్సు ప్రాసెస్ కూడా రెవ్యూ చేయవలసిన అవసరం వుంది. అది త్రెష్‌హోల్డుఈల్డు అనేది 5 సంవత్సరాలు పెట్టడం మూలానా రైతులకు నష్టం జరుగుతోంది. అయితే బెస్టు 5 సంవత్సరాలుగా మార్చేటటువంటి ఆలోచన ప్రభుత్వం ముందుకు తీసుకొని వెళ్లాలని కోరుతున్నాను. అట్లాగే శనగను, ప్రత్తిని కూడా ఇన్సూరెన్సులోకి ఇన్‌క్లూడ్ చేయవలసిందిగాకోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం వాటా మీరు అడ్వాన్సుగా విడుదల చేస్తారా లేదా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి:అధ్యక్షా, పంటల బీమాకు సంబందించినంతవరకు ఐడింటిఫికేషన్ ఏ జిల్లాలో ఏ పంటను బీమా క్రింద తీసుకుంటున్నారో మనం ఒకసారి ఆలోచిస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, నల్గొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌లలో వరిని తీసుకున్నారు. అదే విధంగా రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మొక్కజొన్న తీసుకున్నారు, అదిలాబాద్‌లోసోయాబీన్ తీసుకున్నారు. అట్లాగే చిత్తూరు, *అనంతపూర్, కడప, కర్నూలు జిల్లాల్లో వేరుశనగ పంటను తీసుకున్నారు. 2007-08 గురించి* మీరు ఇచ్చిన సమాధానం చూస్తే మనం కట్టిన ప్రీమియం కాని వచ్చిన ఇన్సూరెన్సు క్లెయిం గాని చూస్తే 10 జిల్లాల్లో మనకు ఏమి రాలేదు. అంటే

లోప భూయిష్టంగా వుంది అనేది ప్రభుత్వం ఎప్పుడైనా సమీక్ష చేసిందా అనేది ప్రశ్న. పంటల ఐడింటిఫికేషన్ తోబాటు క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్‌మెంటు లోపభూయిష్టంగా వుంది. దానితోబాటు ఇన్సూరెన్సు కంపెనీలతో మీరు కుదుర్చుకున్న అగ్రిమెంటు కూడా లోపభూయిష్టంగా వుంది. అట్లా క్రాపుకి ఇన్‌క్లూడ్ చేయడమే కాకుండా దానికి వున్న నిబంధనలు కూడా రైతునుండి ఎట్లా ప్రీమియం తీసుకొని ఎట్లా ఇన్సూరెన్సు డబ్బు ఎట్లా ఎగగొట్టాలనే దానికే నిబంధనలు వున్నాయి. రైతుకు ప్రయోజనం జరిగేటట్లు నిబంధనలు వుండాలి, దానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. మనది కమర్షియల్ ఆర్గనైజేషన్ కాదు. కంపెనీలు వాళ్ల నిబంధనలు పెడతారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనం చూడాలి.

ఉ.9.40

అధ్యక్షా, ఎట్లా ఇవ్వకుండా చూడాలని వాళ్లు చూస్తారు. ఎట్లా ఎక్కువ ఇప్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వం చూడాలి. మన రోల్ అది సార్. నాది ఇంకొక్క సూచన, పంటల బీమా పథకం ఎవరికీ వస్తుంది సార్? ఇన్సూరెన్స్ ఎవరికి ఇస్తున్నామంటే పంటలకు అప్పు తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ వస్తుంది. బ్యాంకులో at the source deduct చేసి ప్రీమియం కట్టేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః డైరెక్ట్‌గా కూడా ఇప్పుడు కడుతున్నారు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, చాలా తక్కువ, దీనికి సంబంధించిన ప్రచారం గాని, సమాచారం గాని క్రింది స్థాయిలో లేదు. మన రాష్ట్రంలో వున్న రైతుల సంఖ్యను తీసుకుంటే, ఇన్సూరెన్స్ కవరేజీలో వస్తున్న వాళ్లు చాలా తక్కువ అనేది నా ఆవేదన సార్. దీనికితోడు చిన్న, సన్న కారు రైతులకు ప్రభుత్వం ప్రీమియం టోటల్‌గా చెల్లించడానికి కూడా గతంలో ఒప్పుకున్నారు. దానితో పాటు పంటల బీమా పథకాన్ని village as a unit అని అన్నారు. పంటలను ఏ ఏ జిల్లాల్లో ఏది అని అన్నారు. ఇవన్నీ కూడా లోపభూయిష్టంగా వున్నాయి. మనం ఏమి అగ్రిమెంట్ ఎంటర్ అయ్యాం? ఎంత ప్రీమియం ఇప్పించామనేది లోపభూయిష్టంగా వుంది. దీనికి సంబంధించి ఏమైనా పునస్సమీక్ష చేసి రైతులకు ప్రయోజనంగా వుండే విధంగా చూసారా? ప్రత్యేకించి మహబూబ్ నగర్ జిల్లా గురించి చెబుతున్నాను సార్. అనంతపురం జిల్లాలాగ మేము ఎప్పుడు కరువులో వుండే వాళ్లం. దురదృష్టవశాత్తు వరదను కూడా మేము ఈసారి ఫేస్ చేశాం. ఇటువంటి సందర్భంలో రైతులకు ప్రభుత్వం ఇచ్చే సహాయం కాకుండా ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి ఇప్పించి వుంటే బాగుండేది. అనంతపురం జిల్లా గురించి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు, నాకు అభ్యంతరం లేదు. ఇదే శ్రద్ధను నియోజక వర్గాలకు, జిల్లాలకు పరిమితం కాకుండా, రాష్ట్రం మొత్తంగా మంత్రులుగా వుండాలనేది మంత్రులకు నా సూచన సార్.

శ్రీ పి. పుల్లారావుః అధ్యక్షా, రాష్ట్రంలో పత్తి సాగు విస్తీర్ణం ప్రతి సంవత్సరం పెరుగుతున్నది. కాని ఇంతవరకు పంటల బీమా పథకంలోకి తీసుకోలేదు. కాబట్టి ఇప్పటికైన ప్రభుత్వం పత్తిని పంటల బీమా పథకంలోకి తీసుకునే ఆలోచన చేస్తున్నదా? అటువంటి ఆలోచన చేసినట్లైతే గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నదా లేదా మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నదా అనేది మంత్రి గారు చెప్పవల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా రాష్ట్రంలో కేవలం నాలుగు పంటలకు మాత్రమే గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఇన్సూరెన్స్ పథకం వర్తింప చేసే నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మిగిలిన పంటలకు కూడా మండలం యూనిట్‌గా కాకుండా, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకునేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వున్నదా?

కేంద్ర మంత్రి శరద్  పవార్ గారు ఇన్సూరెన్స్ పేమెంట్ చేస్తున్నాము అని అన్నారు,  ఇప్పటికి రెండు నెలలు అయినా కూడా ఇంతవరకు పేమెంట్ చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటిలోగా  ఇన్సూరెన్స్ రైతులకు చెల్లించే ఆలోచనలో వున్నాయో  గౌరవ మంత్రి గారు చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ముఖ్యమైన అంశాన్ని లేవనెత్తినారు.  2008వ సంవత్సరం ఖరీఫ్‌కు సంబంధించి ఇందాకే చెప్పాను.  రూ. 80120.47 లక్షలు మంజూరు అయింది, ఈ చెల్లింపులో జాప్యం జరిగిందనేది ఏదైతే గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారో,  ఒక రైతుగా కాని, మంత్రిగా గాని నేను కూడా తప్పకుండా ఒప్పుకుంటాను.  కేంద్ర ప్రభుత్వం మాకు చెప్పినది ఏమిటంటే 600 కోట్ల రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం వాటాగా బడ్జెట్‌లో పెట్టుకున్నారు.  కాని, క్లెయిమ్స్ ఈసారి దాదాపు 1500 కోట్ల రూపాయల సెంట్రల్ షేర్ వచ్చినందు వల్ల 600 కోట్ల రూపాయలు మొదట వచ్చినటువంటి నివేదికలు పంపినటువంటి రాష్ట్రాలకు ఇచ్చినారు.  అదనంగా 900 కోట్ల రూపాయలు అవసరం అయింది. దానికి  సప్లమెంటరీ బడ్జెటులో అప్రూవ్ అయితే గాని మేము ఇవ్వలేమనే మాట అన్నారు. దీనికి సంబంధించి పెద్దలు ముఖ్యమంత్రి గారు ఫోన్‌లో మాట్లాడారు, లెటర్ వ్రాశారు, మొన్న స్వయంగా వెళ్లి కూడా మాట్లాడడం జరిగింది.  నేను కూడా రెండు, మూడు సార్లు స్వయంగా వెళ్లి మాట్లాడడం జరిగింది.  దివంగత రాజశేఖర రెడ్డి గారు కూడా అప్పుడు వున్నప్పుడు మాట్లాడడం జరిగింది.  కేంద్ర ఆర్థిక మంత్రి గారు ఈ సప్లమెంటరీ బడ్జెటులో పెడుతామని అన్నారు.  ఈ రోజు ఉదయమే నేను ఎంపీలతో కూడా మాట్లాడాను.  దానికి సంబంధించిన సప్లమెంటరీ బడ్జెటు ఈ రోజు పార్లమెంట్‌లో వాళ్లు ప్రవేశపెట్టడమే కాకుండా ఈ రోజే అది పార్లమెంట్‌లో ఆమోదం కూడా లభిస్తుందనే మాట ఉదయం ఎజెండాలో వచ్చిందనే విషయం నాకు చెప్పారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఫైనాన్స్ కూడా క్లియర్ చేసింది.  మన వాటా 361 కోట్ల రూపాయలు, అదేవిధంగా ఇన్సూరెన్స్‌కు సంబంధించి 808 కోట్ల రూపాయలు వాళ్ల డబ్బు కూడా సిద్ధంగా వుంది.  వాళ్లు 356 కోట్ల రూపాయలు అక్కడ నుంచి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది.  ఇది జాప్యం జరుగుతుంది, నేను కాదు అని చెప్పను.  ఇది ఏదో ఇప్పుడే జాప్యం జరిగింది కాదు.  For the information of the House - నేను చెబుతున్నాను.  2001వ సంవత్సరం ఖరీఫ్‌లో 87,000 కోట్ల రూపాయలు  మొత్తం ఇన్సూరెన్స్ మంజూరు అయింది.  కాని, పేమెంట్ చేసిన తేదిః 28.03.2003.  ఇది ఏమో justify చేసుకోవడానికే  కాదు.  విధానంలోనే లోపం వుందనేది నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.  ఖరీఫ్ 2002వ సంవత్సరంలో 249  కోట్ల రూపాయలు అది వాళ్లు ఇచ్చింది ఎప్పుడంటే తేదిః 31.03.2004న ఇచ్చారు.  ఖరీఫ్ 2003వ సంవత్సరం దానికి కూడా వాళ్లు ఇచ్చింది ఎప్పుడంటే తేదిః 04.11.2004న  ఇవ్వడం జరిగింది.  గౌరవ సభ్యులు సూచించినట్లు ఇది వెంటనే claims settle చేయాలనేటటువంటి దాంట్లో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని వస్తున్నాము.  మీరు అపార్థం చేసుకోకపోతే, గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే  2001వ సంవత్సరంలో గాని, 2002వ సంవత్సరంలో గాని కేంద్ర ప్రభుత్వం డబ్బు వచ్చిన మూడు, నాలుగు మాసాల తర్వాత ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేయడం జరిగింది.  ఇక్కడ మీకు చెప్పేదేమిటంటే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు, ఆర్థికంగా ఎంత ఇబ్బంది వున్నా మన డబ్బు ready గా వుంది.  అది వస్తేనే ఇవ్వడం జరుగుతుంది.  ఇక్కడ ఆలస్యం ఎందుకు జరిగిందనేది నేను ఏమైనా తప్పు మాట మాట్లాడేది కాదు.  కొంత మంది ఇన్సూరెన్స్ దగ్గరికి పోయారనేది అధికారులు నాతో మాట్లాడిన మాట.  ప్రత్యేకించి అనంతపురం జిల్లాలో పంటలు వేసిన విస్తీర్ణానికి, రెవిన్యూ రికార్డులకు, వ్యవసాయ శాఖాధికారులు తీసుకున్న దానికి ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టినటువంటిది  చాలా తేడాలు వున్నాయి.  ఇది ఏమి అని విచారణ చేయడానికి పోయారు.  బహుశా వాళ్ల ఉద్దేశం ఇంకొక్క రకంగా వుందని నేను అనుకోను.

దానితో మళ్లీ రీఎంక్వైరీకి పంపినారు. మేము ఇక్కడ నుంచి మళ్లీ వివరాలు పంపిన తర్వాత కూడా వాళ్లు సంతృప్తి చెందలేదు. We were the first State to send the proposal to Delhi. దురదృష్టవశాత్తు ఆ రీఎంక్వైరీలు రాకపోయి వుంటే మొదటి 600 కోట్ల రూపాయలలోనే మనకు రావాల్సిన 356 కోట్ల రూపాయలు వచ్చేవి అనే విషయాన్ని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికే ఆలస్యం జరిగింది. అది పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుంది. ఇది వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందనే ఒక మాట చెబుతున్నాను. ఇది ఇంత పెద్ద ఎత్తున ఎట్లా వచ్చింది? భారత దేశం అంత 3,000 కోట్ల రూపాయలు అధ్యక్షా, మన ఒక రాష్ట్రంలోనే 800 కోట్ల రూపాయలు. మనం చేసిందంతా గ్రామాన్ని యూనిట్‌గా ఇన్సూరెన్స్‌ను అమలు చేశాం. 2005వ సంవత్సరంలో అయిదు జిల్లాలు, 2006వ సంవత్సరం, 2007వ సంవత్సరంలో పది జిల్లాలు, 2008వ సంవత్సరం నుంచి 22 జిల్లాలు. పెద్దలు అడిగారు అయ్యా, ఒక్కొక్క పంటే పెట్టారు, మిగిలిన పంటల పరిస్థితి ఏమి అని అన్నారు. ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేస్తున్నది. మొదటి ప్రధానమైనటువంటి పంటను ఇప్పుడు గ్రామం యూనిట్‌గా చేయడం జరిగింది. మిగిలిన పంటలు మండల యూనిట్‌గా వున్నాయి. రెండవ ప్రధానమైన పంట, మూడవ ప్రధానమైన పంట కూడా రాబోయే రోజులలో తప్పకుండా తీసుకొనిరావల్సిన అవసరం వుందని మేము ఖచ్చితంగా భావిస్తున్నాం. అదేవిధంగా గౌరవ సభ్యులు చెప్పారు దీంట్లో threshold yield అని ఇవి అన్ని చాలా లోపాలు వున్నాయి. అందులో పేమెంట్‌లో లోపాలు వున్నాయి. Crop Cutting Experiments లో లోపాలు వున్నాయి. క్రాఫ్ కట్టింగ్ చేసిన తర్వాత కూడా ఏదైనా నష్టం జరిగితే వాళ్లకు రావడం లేదు. లేక sowing జరిగినప్పుడు రావడం లేదు. ఇవి అన్ని సవరించాలని పెద్దలు రాజశేఖర రెడ్డి గారు వున్నప్పుడే కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తే It is almost final stageలో వుంది.

ఉ.9.50

బహుశా రావుల చంద్రశేఖరరెడ్డిగారు పార్లమెంటు మెంబరుగా ఉన్నప్పుడు చూసి ఉంటారు. It is almost in final stage. తప్పకుండా రాష్ట్రప్రభుత్వం తరపున గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు మేమంతా కూడా కలిసి రైతులకు అనువైన భీమా పథకాన్ని మరింత బాగా తీసుకువచ్చేట్లు గట్టి ప్రయత్నం చేస్తాం. I am telling you one thing. శరద్‌పవార్‌గారు "Andra Pradesh is the best State as far as implementation of Insurance is concerned." అని చెప్పారు. ఈనాటికి కొన్ని రాష్ట్రాల్లో కేంద్రప్రభుత్వం వాటా ఇచ్చినా మూడు, నాలుగు సంవత్సరాల వరకూ బీమా సెటిల్ చేయని రాష్ట్రాలు ఉన్నాయి. మన రాష్ట్రంలోనే 2001 సంవత్సరంలో ఇస్తే 2003 సంవత్సరంలో, 2002 సంవత్సరంలో ఇస్తే 2004 సంవత్సరంలో ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. But I am assuring the House. Definitely, నేను కూడా ఒక రైతునే. తప్పక వీలున్నంత త్వరలో బీమాను సెటిల్ చేస్తాం. వారు ఉద్యమాల గురించి చెప్పారు. దాని గురించి నేను మాట్లాడితే వారు బాధ పడతారు. స్వాతంత్ర్య సమరంలో పోరాడిన పోరాటయోధులను చూడలేకపోయానే అని నేను బాధపడుతుండేవాడిని. దానిని మరిపించే విధంగా వారు ఈ రోజున ఉద్యమాలు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః కేశవ్‌గారూ, మంత్రిగారు ఎక్స్‌టెన్సివ్‌గా సమాధానం చెప్పారని నేను అనుకుంటున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్ ః అధ్యక్షా, మంత్రిగారు ఏమి చెప్పారు? శరద్‌పవార్‌గారు ఆయనకు సర్టిఫికేట్ ఇచ్చారని మంత్రిగారు చెప్పారు. ఆయన నియోజకవర్గంలోని రైతు ఇన్సూరెన్స్ విషయంలో వారికి సర్టిఫికేట్ ఇస్తారో లేదో వారిని తేల్చుకోమనండి. రైతు సర్టిఫికేట్ ఇచ్చిన రోజు వారిని సభలో గర్వపడమనండి. వారు ఏమి మాట్లాడుతున్నారు?

మిస్టర్ స్పీకర్ః కేశవ్‌గారూ, Please come to the point.

శ్రీ పయ్యావుల కేశవ్ః అధ్యక్షా, వారు ఉద్యమాలను ఎగతాళి చేసే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరచడం అవుతుంది. రఘువీరారెడ్డిగారికి ఈ రోజు *త్రికరణశుద్ధి లేదు. ఇవ్వలేకపోవడాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎదుటివారి మీద దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా మేము అడిగింది ఒక్కటే ప్రశ్న. వారు సెంట్రల్ గవర్నమెంట్ డబ్బులు ఇవ్వలేదు కాబట్టి ఇవ్వలేదని అంటున్నారు. లక్ష కోట్ల బడ్జెట్‌లో బీమాకు సంబంధించిన* బిల్లు పాస్ అవుతుందనే నమ్మకం వారికి ఉంటే ఈ రోజే రిలీజ్ చేయమనండి. ముఖ్యమంత్రి గార్కి మేము చేతులెత్తి నమస్కారం చేస్తాం. మా రిక్వెస్ట్ ఒక్కటే. 2001, 2002 సంవత్సరాల్లో బిల్లు పాస్ చేయడంలో జాప్యం జరిగిందని వారు చెప్పారు. బిడ్డ పుట్టగానే పరిగెట్టడు. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారి తెలుగుదేశం ప్రభుత్వం బీమా పథకాన్ని ఆరంభించిందన్న విషయాన్ని వారు మరచిపోతున్నారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః కేశవ్‌గారూ, మీరు వారిని రెచ్చగొట్టకుండా మీకు స్పెసిఫిక్‌గా ఏమి కావాలో మాట్లాడండి. మీరు నేరుగా ప్రశ్న అడగండి. మంత్రిగారిని నేరుగా సమాధానం చెప్పమంటాను. మీరూ వారిని రెచ్చగొట్టకండి, వారూ మిమ్మల్ని రెచ్చగొట్టరు. Let the House go on.

శ్రీ పయ్యావుల కేశవ్ః అధ్యక్షా, వారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. కాని, ఆయన రెచ్చగొట్టే శాఖకు మంత్రిగా అనుకుంటున్నారు. ఎంతసేపూ ఎదుటి వారి మీద దుమ్మెత్తి పోయడం, రెచ్చగొట్టడం చేస్తున్నారు. అధ్యక్షా, మా డిమాండ్ ఒక్కటే. 2004 సంవత్సరంలో ఇదే మంత్రిగారు ఇలాంటి కల్లిబొల్లి మాటలు చెప్పి కాలం గడపడం వల్ల రైతులకు నష్టం జరిగింది. ఈ రోజు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఈ నిధులను వెంటనే విడుదల చేస్తామని ముఖ్యమంత్రిగారు మా అనంతపురం జిల్లా రైతాంగానికి హామీ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాం. ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాం.

శ్రీ బల్లి దుర్గాప్రసాద రావుః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పంటల భీమా పథకం 2001 సంవత్సరంలో మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలలో మొట్టమొదట ప్రవేశ పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా తమరికి తెలియచేస్తున్నాను. ఈ రోజు మంత్రిగారు సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. వారు ఇచ్చిన చార్టును చూస్తే, ఎంతమంది రైతులకు ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో లబ్ది కలిగింది అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఇటీవల సంభవించిన తుఫాను వల్ల తీర ప్రాంతాల్లో ఉన్న పొలాల్లో ఇసుకమేట వేస్తే కేవలం ఎకరాకు రూ. 1200 అంటే, హెక్టారుకు రూ. 3000 మాత్రమే నష్టపరిహారం చెల్లించారు. ఎకరాకు దాదాపు రూ రూ.30,000 నుండి రూ. 50,000 ఖర్చు పెడితే కాని పొలంలో ఉన్నటువంటి ఇసుకను .........

మిస్టర్ స్పీకర్ ః దుర్గాప్రసాద్ గారూ, Is it connected with Insurance scheme? Confine yourself to the question.

శ్రీ బల్లి దుర్గాప్రసాద రావుః అధ్యక్షా, పంటల నష్టాన్ని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా చెల్లిస్తున్నారు. పంటల బీమా పథకాన్ని ఏ పద్ధతిలో చెల్లిస్తున్నారు? వారు చెల్లించే బీమా ఎంతమందికి అమలులో ఉంది? ప్రైవేటు రైతులకు ఎంతమందికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. కేవలం బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న ప్రైవేటు రైతులకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ క్రియేట్ చేసి, వారి దగ్గర ఉన్న ఆదర్శ రైతులతో ప్రోగ్రామ్ పెట్టి, రైతులందరికి వర్తించే విధంగా చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, వారు విమర్శించినా నేను ఉన్న వాస్తవాలను చెపుతాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో వారి దురదృష్టం వల్ల ఏడు సంవత్సరాలు కరవు ఉంది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

వారు అధికారంలో ఉన్నప్పుడు రూ . 700 కోట్లు మాత్రమే ఇన్సూరెన్స్ డబ్బు రైతులకు అందింది. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో 2007 సంవత్సరంలో ఖరీఫ్ పంటలో మాత్రమే కరవు సంభవించింది. వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏడు సంవత్సరాలు కరవు ఉంది. మా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు పంటలు పుష్కలంగానే పండాయి. కేవలం అనంతపూర్, కడప వంటి జిల్లాల్లో ఒకటి రెండు సంవత్సరాలు కరవు రావడం మినహాయిస్తే, ఈ ఐదు సంవత్సరాల్లో పంట పుష్కలంగానే ఉంది. అధ్యక్షా, The claims that we have paid are to the extent of - 1,962 కోట్ల రూపాయలు. బీమా మొత్తాలు హెచ్చు మొత్తంలో వస్తున్నాయి. వీటిని ఇంకా బాగా చేయాలి. త్వరిత గతిన ఇవ్వాలనే అంశాన్ని మేము అంగీకరిస్తున్నాం. కాని, వారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వవచ్చు కదా అని అడుగుతున్నారు. వారు మాట్లాడే విధానాన్ని ఎదురు దాడి అంటారు. కేంద్రప్రభుత్వం 2001, 2002 సంవత్సరంలో ఖజానాకు డబ్బు కట్టి మూడు, నాలుగు మాసాలైనా వారు ఎందుకు ఇవ్వలేకపోయారు? We do not want to compare with them at all. ఆ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. But still ఆలస్యం జరిగింది. ఈ రోజు నేను ఎమ్.పి లతో మాట్లాడి ఇన్ఫర్మేషన్ వారితో షేర్ చేసుకుంటున్నాను. కేంద్రప్రభుత్వం నుండి ఆమోదం వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి బీమా మొత్తాలు రైతులకు అందచేయడం జరుగుతుంది. కౌలు రైతుల గురించి చంద్రశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ వారికి సమాధానం రాలేదన్నారు. 2006, 2007 సంవత్సరాలలో కౌలు రైతులే కాదు, అప్పులేని రైతులు ..........

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఉ.10.00

నాన్‌లోనింగ్ ఫార్మర్స్‌కి 2006-07కి ......

మిస్టర్ స్పీకర్ : కేశవ్ గారూ, ఈ రోజు పార్లమెంటులో పాస్ అవుతుంది. **Please sit down.** మీరు చెప్పిన దానికి ఈ రోజు పార్లమెంటు మెంబర్సుతో మాట్లాడేను, రాగానే ఇస్తామని చెప్పారు. చంద్రశేఖర రెడ్డి గారు అడిగిన దానికి ఆన్సర్ ఇస్తున్నారు. ఆయన ఆన్సర్ ఇచ్చేక మాట్లాడండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నాన్‌లోనింగ్ ఫార్మర్సు గురించి అడిగేరు. 2006-07లో ఫస్ట్ టైం we have started నాన్ లోనింగ్ ఫార్మర్సుకు కూడా ప్రీమియం చెల్లిస్తూ, ఇన్స్యూరెన్సు యిచ్చేది. 2006-07 లో ఖరీఫ్‌లో కేవలం ఐదుమంది రైతులు మాత్రమే ప్రీమియం చెల్లించారు. రబీకి వచ్చేసరికి 29 వేలు. 2007-08 కి వచ్చేసరికి ఖరీఫ్ లో 10 వేల మంది. కాని, 2008-09లో 1 లక్షా 70 వేల మంది నాన్‌లోనింగ్ ఫార్మర్స్‌కి ప్రీమియం చెల్లించడం జరిగింది. ఎక్కడైతే వాళ్లు నష్టపోవడం జరిగిందో వాళ్లకు ప్రీమియం గాని, ఇన్సూరెన్సు గాని వెంటనే ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మా వూళ్లో నర్సయ్య అనే ఆయన ఉన్నాడు. ఆయన రోజూ తాలూకా ఆఫీసుకు, ఎండివో ఆఫీసుకూ పోతాడు. అక్కడ ఏమేమి కార్యక్రమాలు జరుగుతున్నాయో చూసి, వాటిని ముందే కనుక్కుని ఒక బులెటిన్ విడుదల చేస్తాడు. ఒక్కొక్కసారి ఆ పనులు కాకుండా కూడా ప్రయత్నం చేస్తాడు. ఆయన పెద్ద లిటిగెంటు. పని అవుతోందని తెలిసినపుడు ముందే వచ్చి, నేనే చేయించాను అంటాడు. ఈ డిసెంబరులో క్లెయిమ్సు సెటిల్ అవుతున్నాయని తెలిసి ఉద్యమాలంట

( శ్రీ పి. కేశవ్ నుంచి అభ్యంతరాలు)

MR.SPEAKER: By December, they are going to settle.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : లాస్ట్ వరకూ అకౌంటు సెటిల్ చేస్తాము. రైతుల అకౌంటుకు నేరుగా పంపించడం జరుగుతుంది. We will settle the amounts. మీతో పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదు.

## పంచాయితీ చెరువులలో చేపలు పట్టుటకు హక్కులు

ప్రశ్న నెం. 25(815)

MR.SPEAKER: Question No.25(815) is postponed at the request of the Member. Now, Question No.904, Minister for Civil Supplies.

ప్రశ్న నెం.24(1176)(కొనసాగింపు)

( తెలుగు దేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు లేచి తీవ్ర అభ్యంతరాలు తెలిపారు.)

MR.SPEAKER: Please take your seats.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (నగరి): మేము ప్రొటెస్టు చేస్తాం సార్.

MR.SPEAKER: Please sit down. ఇంతకంటే స్పెసిఫిక్ ఆన్సర్ రాదు. ఈ రోజు పార్లమెంటులో పాస్ అవుతుంది. డిసెంబరులోగా సెటిల్ అవుతుంది అన్నారు. ఇంతకంటే స్పెసిఫిక్ ఆన్సర్ రాదు. I am sorry. The answer is very specific.

డా. కె. రోశయ్య (ముఖ్యమంత్రి): అధ్యక్షా, ఇంత వివాదం, ఆవేశం అక్కర్లేదు. రైతుకు చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించడంలో జాప్యం అవుతున్నదని నేను అర్థం చేసుకున్నంత వరకూ ప్రశ్న. మినిస్టరు గారు చెప్పింది, ప్రయత్నం చేస్తున్నామని. ఆ ప్రయత్నం తుది దశలో వుంది. అది రాగానే త్వరగా అందరికీ పంపిణీ చేస్తామని అంటూ, జాప్యం పరిపాలనా సంబంధమైనదే తప్ప మరొకటి కాదు, అది కూడా సార్టవుట్ అవుతుందని చెప్పారు. దీని మీద ఇంత ఆవేశం అక్కర లేదు. నేను మనవి చేసేది, మీ ఉద్దేశ్యం, ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా నష్టపోయిన రైతుకు అంతో ఇంతో సహాయం జరగాలని. ఆ సహాయం ఇప్పించడానికి ప్రయత్నం జరుగుతోంది. తప్పనిసరిగా త్వరలోనే అందుతుందని నాకు తెలుసు.

(శ్రీ పి. కేశవ్ నుంచి అంతరాయం)

MR.SPEAKER: Minister's assurance and the Hon'ble Chief Minister's assurance is one and the same. కేశవ్ గారూ, పేపర్ కటింగూ, అసెంబ్లీలో సమాధానం ఒకటి కాదు.

శ్రీ పయ్యావుల కేశవ్ : టైము చెప్పండి. ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలి. It is not the paper cutting. It is his own Statement.

మిస్టర్ స్పీకర్ : నేను 20 ఏళ్ల నుంచి హౌస్‌లో వున్నానండీ . దీనికంటే స్పెసిఫిక్ ఆన్సర్ రాదు. స్పెసిఫిక్‌గా ఈ రోజు పార్లమెంటులో పాస్ అవుతుందని, డిసెంబరులోగా ఇస్తామని అన్నారు. ఇంతకన్న ఏం కావాలి? ముఖ్యమంత్రి గారు చెప్పారు. You don't listen properly. I have heard as to what they have said. The answer given is very specific

ఉ.10.10

(అంతరాయం)

## ఎల్.పి.జి. సరఫరాలో జాప్యం

ప్రశ్న నెం. 26 (904)

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు (రాజమండ్రి)

గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్ర వ్యాప్తంగా ఎల్.పి.జి. (గృహ సంబంధ) కనెక్షన్ కోసం ధరఖాస్తు చేసుకున్న వ్యక్తుల సంఖ్య ఎంత :

ఆ) గ్యాసు కంపెనీలు కొత్త కనెక్షల్ల మంజారుకు సమ్మతించని విషయం వాస్తవమేనా :

ఇ) వినియోగదారులకు సిలిండర్లను సరఫరా చేయడంలో మితిమీరిన జాప్యం జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**ఆహార, పౌరసరఫరాలు లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి ( శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) ఏప్రిల్ 2009 నుండి నవంబరు 2009 కాలంలో ఎల్.పి.జి. కనెక్షన్ల విడుదల కోసం ఆయిల్ మార్కెటింగు కంపెనీలు అనగా, ఐఓసిఎల్, హెచ్‌పిసిఎల్ మరియు బిపిసిఎల్‌లకు ఇంత వరకు 7,66,586 ధరఖాస్తులు అందాయి.

ఆ) లేదండీ. ఏప్రియల్ 2009 నుండి నవంబరు 2009 వరకు ఎల్‌పిజి కనెక్షన్ల విడుదలను కోరుతూ ఓఎంసిలకు7,66,586 దరఖాస్తులు అందాయి. వాటిలో 6.86 లక్షల కనెక్షన్లను విడుదల చేయడమయింది. ఎల్‌పిజి కనెక్షన్లను విడుదల చేయడానికి 80,587 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.

ఇ) లేదండీ. సాధ్యమైనంత తక్కువ సమయంలో వినియోగదారులకు ఎల్‌పిజి రీఫిల్స్‌లను సరఫరా చేసేందుకు ఓ.ఎం.సి.లు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఈ ) పెండెన్సీని తగ్గించడానికి ప్రభుత్వం నియతకాలికంగా రీఫిల్‌ల డెలివరీతో పర్యవేక్షణ, పరిశీలనలను
కూడా చేపడుతున్నది.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం లక్షల సంఖ్యలో మన రాష్ట్రంలో విరివిగా కనెక్షన్స్ ఇవ్వాలని చెప్పి ...

ప్రశ్న నెం.24(1176)(కొనసాగింపు)

(అంతరాయం)

MR.SPEAKER : I am sorry. It is not proper. మంత్రి గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. ఇంతకంటే స్పెసిఫిక్‌గా సమాధానం ఉండదు. దయచేసి ప్రొసీడింగ్స్‌కి అంతరాయం కల్గించవద్దు. It is not proper behaviour. I am sorry. The answer given was very specific. Nothing more is required.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం లక్షల సంఖ్యలో.....

(అంతరాయం)

( తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ పి.కేశవ్ తదతరులు పోడియం దగ్గరకు వచ్చారు.)

మిస్టర్ స్పీకర్ : పార్లమెంట్‌లో ఈ రోజు పాస్ అవుతోందని, రాగానే డిసెంబరు లోపల ఇస్తామని అన్నారు. ఇంతకంటే స్పెసిఫిక్ సమాధానం ఏమి ఉంటుంది. It was very specific. Government is very clear on that.

(అంతరాయం)

We cannot run the House like this. Please take your seats now. ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయమై ఇంటర్వ్యూలో చెప్పారు. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో విరివిగా కనెక్షన్స్ ఇవ్వాలని ...........

(అంతరాయం)

MR.SPEAKER : The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 10.12 a.m.)

ఉ.10.40

( విరామానంతరం సభ తిరిగి 10.48 గంటలకు సమావేశమైనది.
గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

### వెనుకబడిన తరగతుల పునర్వర్గీకరణ

**ప్రశ్న నెం.27(1154)**

MR. DEPUTY SPEAKER : Question No.27(1154) has been postponed at the request of the Member. Question No.854, Minister for Health and Family Welfare...

### రంగంపేట మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రం

ప్రశ్న నెం . 28(854)

శ్రీ నల్లమెల్లి శేషా రెడ్డి (అనపర్తి)

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా,

అ) అనపర్తి నియోజక వర్గం, రంగంపేట మండలంలో కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా;

ఆ) అయితే, ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు; ఎప్పటిలోగా నిర్వహణలోకి వస్తుంది?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విధాన పరిషత్తు, ఆసుపత్రుల సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్ ):**

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.50

శ్రీ నల్లమెల్లి శేషారెడ్డి: అధ్యక్షా, రంగంపేట మండలం చాలా పెద్ద మండలం. ముఖ్యంగా ఇది మెట్ట ప్రాంతం. ఈ సంవత్సరం డ్రౌట్ డిక్లేర్ చేయబడింది. అటువంటి వెనుకబడిన ప్రాంతంలో, అత్యధిక జనాభా కలిగిన మండలంలో ఒక్క కమ్యూనిటి ఆరోగ్య కేంద్రం కూడా లేకపోవటం చాలా శోచనీయం. పేదవాడు వైద్య సేవలకొరకు అటుప్రక్క రాజమండ్రికిగాని, ఇటుప్రక్క కాకినాడకుగాని వెళ్లవలసి వస్తోంది. మా మండలంలో కమ్యూనిటి హెల్త్ సెంటర్ లేకపోవటంవలన ఎటువంటి సమస్య వచ్చినా, ఒక స్త్రీ ప్రసవానికి వచ్చినా చాలా ఇబ్బంది అవుతుంది. ఎ.డి.బి. రోడ్డు అనేది చాలా మంచి రోడ్డు. ఆ రోడ్డుపైన ఎప్పుడూ విపరీతమైన యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఆవిధంగా యాక్సిడెంట్స్ జరిగినప్పుడు వారు వెంటనే రాజమండ్రికిగాని, కాకినాడకుగాని వెళ్లటానికి చాలా ఇబ్బంది అవుతుంది కాబట్టి ఈ రెండింటి మధ్యలో ఉన్న రంగంపేట పి.హెచ్.సి.గురించి మంత్రివర్యులు తప్పనిసరిగా ఆలోచించి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మార్చవలసిన బాధ్యత వారిపై ఉన్నదని తెలియచేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్యక్రమంద్వారా పేదవారికి అనేక వైద్యసేవలు అందిస్తున్న ఈ తరుణంలో ముఖ్యమంత్రిగారిని కూడా నేను మనస్ఫూర్తిగా కోరుతున్నాను. కనీసం ఒక్క కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను అయినా ఈ మండలంలో ఇచ్చినట్లయితే ఆ మండలానికి అంతటికీ ఉపయోగపడుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ దానం నాగేందర్: ప్రత్యేకంగా ఈ పి.హెచ్.సి., సి.హెచ్.సి.లకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ మధ్య కాలంలో ఒక సమావేశం ఏర్పాటుచేశాము. 11వ ఫైనాన్స్ కమిషన్‌కు ఒక ప్రపోజల్ కూడా పంపించటం జరిగింది. అన్ని పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి.లను అప్‌గ్రేడ్ చేయటానికి ప్రపోజల్స్ పంపించటం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట 8 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచి 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా చేయాలని గౌరవసభ్యులు చెబుతున్నారు. అయితే రంగంపేటకు అందుబాటులో 25 కిలోమీటర్ల దూరంలో అనపర్తిలో ఒక కమ్యూనిటి హెల్త్ సెంటర్ ఆల్‌రెడి ఉన్నది. రంగంపేటనుండి రాజమండ్రి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రాజమండ్రిలో జిల్లా హాస్పటల్ ఉంటుంది కాబట్టి వైద్యసేవలు అక్కడ కూడా అవసరమైన వారికి అందించటం జరుగుతోంది. అయినప్పటికీ దీనికి సంబంధించిన ప్రపోజల్స్‌ను 11వ ఫైనాన్స్ కమిషన్‌కు పంపించటం జరిగింది. రేపు వచ్చే బడ్జెట్‌లో ఇది వస్తుంది. అన్ని వివరాలను ఇంతకు ముందు ప్రశ్న సమయంలో చెప్పటం జరిగింది. నెక్స్ట్ ఇయర్ బడ్జెట్‌లో నిధులు కేటయించినప్పుడు ఇవన్నీ అప్‌గ్రేడ్ చేయటం జరుగుతుంది. కేంద్రమంత్రివర్యులు శ్రీ గులాంనబీ అజాద్‌గారు సుమారు రూ.300 కోట్లు ఎన్.ఆర్.ఎస్.ఎమ్.నుండిగాని, ఇతర పథకాల నిధులనుండిగాని ఇస్తామని అంగీకరించారు. డీటెయిల్డ్ ప్రపోజల్స్ పంపించమని చెప్పటం జరిగింది, మేము పంపించాము. 11వ ఫైనాన్స్ కమిషన్‌లో పెట్టాము. రాబోయే బడ్జెట్‌లో ఇవన్నీ అప్‌గ్రేడ్ అవుతాయని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## ఎల్.పి.జి. సరఫరాలో జాప్యం

ప్రశ్న నెం. 26 (904) (కొనసాగింపు)

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు (రాజమండ్రి)

గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రవ్యాప్తంగా ఎల్.పి.జి. (గృహ సంబంధ) కనెక్షన్ కోసం ధరఖాస్తు చేసుకున్న వ్యక్తుల సంఖ్య ఎంత :

ఆ) గ్యాసు కంపెనీలు కొత్త కనెక్షల్ల మంజూరుకు సమ్మతించని విషయం వాస్తవమేనా :

ఇ) వినియోగదారులకు సిలిండర్లను సరఫరా చేయడంలో మితిమీరిన జాప్యం జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ)ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**ఆహార, పౌరసరఫరాలు లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి ( శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) ఏప్రిల్ 2009 నుండి నవంబరు 2009 కాలంలో ఎల్.పి.జి. కనెక్షన్ల విడుదల కోసం ఆయిల్ మార్కెటింగు కంపెనీలు అనగా,

ఐఓసిఎల్, హెచ్‌పిసిఎల్ మరియు బిపిసిఎల్‌లకు ఇంత వరకు 7,66,586 ధరఖాస్తులు అందాయి.

ఆ) లేదండీ. ఏప్రియల్ 2009 నుండి నవంబరు 2009 వరకు ఎల్‌పిజి కనెక్షన్ల విడుదలను కోరుతూ ఓఎంసిలకు7,66,586 దరఖాస్తులు అందాయి. వాటిలో 6.86 లక్షల కనెక్షన్లను విడుదల చేయడమయింది. ఎల్‌పిజి కనెక్షన్లను విడుదల చేయడానికి 80,587 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.

ఇ) లేదండీ. సాధ్యమైనంత తక్కువ సమయంలో వినియోగదారులకు ఎల్‌పిజి రీఫిల్స్‌లను సరఫరా చేసేందుకు ఓ.ఎం.సి.లు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఈ) పెండెన్సీని తగ్గించడానికి ప్రభుత్వం నియతకాలికంగా రీఫిల్‌ల డెలివరీతో పర్యవేక్షణ, పరిశీలనలను కూడా

చేపడుతున్నది.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు: కోట్లాదిమందికి సంబంధించిన సబ్జక్ట్ ఇది. ఈ రోజు కేంద్రప్రభుత్వం లక్షల సంఖ్యలో క్రొత్త గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వటం జరుగుతోంది. దీనికి సంబంధించి 'గ్రామీణ ఎల్.పి.జి. వితరణ్' అనే పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా మన రాష్ట్రంలో కూడా విరివిగా కనెక్షన్స్ ఇవ్వటానికై ఈ ఏడాది జులై 28న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఆయిల్ కంపెనీస్‌తో సమావేశమై ప్రతి సంవత్సరం సుమారు 10 లక్షల క్రొత్త గ్యాస్ కనెక్షన్స్, అయిదు సంవత్సరాల్లో 50 లక్షల కనెక్షన్స్ ఇవ్వటానికి ఒప్పించటం జరిగింది. దానికి సంబంధించి ఈ నెలలో 1,50,000 కనెక్షన్లు ఇవ్వవలసి ఉండగా కేవలం 20,000 కనెక్షన్లు మాత్రమే ఇవ్వటం జరిగింది. ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు, తదితర రాష్ట్రాలకు తరలించటం జరుగుతోంది. ఈ విషయం గౌరవ మంత్రివర్యుల దృష్టికి వచ్చిందో, లేదో తెలియచేయాలని కోరుతున్నాను. బుక్‌చేసిన 21 రోజులకుగాని గ్యాస్ బుకింగ్ చేసుకోవటంలేదు. వినియోగదారుల గృహ అవసరాలకు వినియోగించవలసిన గ్యాస్‌ను బ్లాక్‌మార్కెట్‌కు తరలించి కమర్షియల్ అవసరాలకు వాడుతున్నారు.

ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి కమర్షియల్ యాక్టివిటీస్ చేసేవారికి ఉపయోగపడుతోంది. దీనిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దీపం కనెక్షన్స్ విషయంలో పెండెన్సీ చాలా ఎక్కువగా ఉన్నది. ఎప్పటిలోగా ఈ పెండెన్సీని క్లియర్ చేస్తారు? పౌరసరఫరాలద్వారా నిత్యం సరఫరాచేసే గ్యాస్ సప్లైను నియంత్రించే చర్యలో భాగంగా నిత్యం పత్రికలద్వారా పారదర్శకంగా ప్రకటించే ఆలోచన ఏదైనా చేస్తారా?

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: దీపం పథకం క్రింద కనెక్షన్స్ ఇవ్వటంలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళలకు కూడా కనీసం దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వటంలేదు. ప్రత్యేకంగా పుత్తూరు, నగరిలలో నాలుగేళ్లకు ముందు సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌వారు అక్కడ ఉన్న ఏజెంట్ ఏదో చిన్న పొరపాటు చేశాడని వారిని తీసిపారేశారు, రిమూవ్ చేసేశారు. ఆల్టర్‌నేటివ్‌గా ఇప్పటివరకు డీలర్‌ను నియమించలేదు. నాయుడుపేటనుండి నగిరికి ఒక డీలర్‌ను ఎటాచ్ చేశారు. అదేవిధంగా మరోచోటుకు తిరుపతినుండి ఎటాచ్ చేశారు. ఇప్పుడు అక్కడ కనీసం సిలిండర్స్ ఇచ్చే దిక్కు కూడా లేదు. వచ్చిన పదో, ఇరవయ్యో దీపం కనెక్షన్స్ కూడా డిస్ట్రిబ్యూట్ చేయలేని పరిస్థితి ఉన్నది. మన డిపార్ట్‌మెంట్‌వారికి ఆయిల్ కంపెనీస్‌తో కోఆర్డినేషన్ లేకుండా ఉన్నందున, డీలర్‌షిప్స్‌ను ఇష్టం వచ్చినట్లు రిమూవ్ చేస్తుంటే, వీరు కంట్రోల్ చేయలేదు, వారూ కంట్రోల్‌లో లేరు. ఇంతకుముందు పది రూపాయలు ఎక్కువ తీసుకున్నారని రిమూవ్ చేస్తే ఇప్పుడు ఉన్నవారు యాభై, వంద రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. దానిపైన ఎవరి కంట్రోల్ లేకుండా ఉంది. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ తరపున ఎందుకు తీసుకోవటంలేదో తెలియచేయాలి.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు గతంలో ఉన్నదానికంటే గ్యాస్ కనెక్షన్స్ తగ్గాయనే పద్ధతిలో మాట్లాడుతున్నారు, అది కరెక్ట్ కాదు. 2007-08లో 5,33,000 కనెక్షన్స్ ఇవ్వటం జరిగింది. 2008-09లో 5,67,000 కనెక్షన్స్ ఇవ్వటం జరిగింది. ఏప్రైల్ 2009 నుండి నవంబర్ 2009 వరకు 6,86,000 రెగ్యులర్ కనెక్షన్స్ ఇవ్వటం జరిగింది. వెయింటింగ్ లిస్ట్‌లో ఇంకా సుమారు 80,000 కనెక్షన్స్ ఉన్నాయి. గతంతో కంపేర్ చేస్తే ఇంక్రీజ్ చేయటం జరిగింది. టార్గెట్ అనేది ఇంక్రీజ్ చేయటం జరిగింది. గత ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు సంవత్సరానికి 10 లక్షల కనెక్షన్స్ ఇవ్వాలనే ఆలోచన చేయటం జరిగింది. ఇంకా ఈ ఫైనాన్షియల్ ఇయర్ మార్చ్ వరకు ఉన్నది. ఇప్పటికే 6 లక్షలకు పైగా కనెక్షన్స్ ఇవ్వటం జరిగింది. బ్యాలెన్స్ కనెక్షన్స్‌కు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సానుకూలంగానే ఉన్నారు. అవసరమైన నిధులు రిలీజ్ చేస్తున్నారు. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లోనే 4 లక్షల గ్యాస్ కనెక్షన్స్ దీపం పథకం క్రింద ఇచ్చే ఏర్పాటుచేస్తున్నాము. Before the end of this financial year, we will complete this target. Both put together, it will come to roughly 10 lakhs. అదేవిధంగా సప్లైలో ఆలస్యమౌతోందని చెప్పటం జరిగింది. వాస్తవంగా కొన్ని ఏజన్సీలలో కొంత ఆలస్యం అవుతున్న మాట వాస్తవమే. 5 నుండి 10 రోజులు డిలే చేస్తున్న ఏజన్సీలు కొన్ని, 10 రోజులు మరియు ఆపైన డిలే చేస్తున్న ఏజన్సీలు మరికొన్ని ఉన్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులతో రెవ్యూ చేయటం కూడా జరిగింది. వాటిని స్పీడప్ చేయటం కోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ద్వారా సాఫ్ట్‌వేర్ వినియోగించి చేయటానికి ఈ కంపెనీస్ కూడా ముందుకు రావటం జరిగింది. ఇ-సేవ సెంటర్స్ వారితో సమన్వయం చేసి రైట్ ఫ్రమ్ గ్యాస్ బుకింగ్‌నుండి గ్యాస్ సప్లైదాకా టోటల్‌గా ఆన్‌లైన్ చేయటం, ఎస్.ఎమ్.ఎస్.ద్వారా కూడా పంపే పద్ధతిని వినియోగించి ఎక్కడా కూడా లాప్సెస్ జరగకుండా ఉండటానికి we are putting all our efforts. Shortly, that will be materialized.

ఉ.11.00

అట్లాగే సబ్సిడీ విషయానికొస్తే గతంలో కంటే ఎక్కువ చెల్లిస్తున్నాం. గతంలో సిలిండర్‌కు రూ. 20 ఇస్తుంటే ఇప్పుడు రూ. 50 ఇస్తున్నాం. గతంలో కంటే ఎక్కువగా ఇప్పుడు ప్రతి సంవత్సరు రూ. 176 కోట్లు సబ్సిడీ రూపేణా ఇవ్వటం జరుగుతున్నది. దీపం పథకం క్రింద ప్రతి సిలిండర్‌కు కన్స్యూమర్‌కు రూ. 1400/-లు ఫ్రీగా ఇవ్వటం జరుగుతున్నది. గౌరవ సభ్యులు ముద్దుకృష్ణమ నాయుడు గారు ఏదైతే డీలర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారో దానికి సంబంధించిన సమాచారం తెప్పించుకొని వారికి సంతృప్తికరమైన పద్ధతిలో సమాధానం పంపించే ఏర్పాటు చేస్తాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌: యు కెన్ సెండ్ ది రిటన్ ఆన్సర్ టు ది మెంబర్....... నౌ క్వశ్చన్ నెంబర్ 916....... మినిస్టర్ ఫార్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్.......

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎస్.వేణుగోపాలాచారి మరియు ప్రజారాజ్యం సభ్యురాలు శ్రీమతి వంగా గీత గారు తమకు ఉప ప్రశ్నలడగటానికి అవకాశమివ్వాల్సిందిగా పట్టుపట్ట సాగారు)

మంత్రి గారు సుదీర్ఘంగా సమాచారమిచ్చారు. దాదాపు పది లక్షల కనెక్షన్లు ఈ సంవత్సరం వస్తున్నాయని చెప్పారు. ఉయ్ విల్ లీవిట్ నౌ ప్లీజ్....... క్వశ్చన్ నెంబర్ 916.......

## మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో త్రాగునీరు

ప్రశ్న నెం. **29(916)**

**శ్రీ ఎ. రాజేందర్ (మల్కాజ్‌గిరి)**

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. మల్కాజ్‌గిరి నియోజక ప్రాంతంలోని ఇందిరానగర్, నెహ్రూనగర్, బి.జె.ఆర్ నగర్ మరియు మౌలాలి ప్రాంతాలలో నీటి పైపుల నుండి లీకేజి కారణంగా త్రాగునీటి సరఫరాలో తరచుగా అంతరాయాలు కలుగుతున్న విషయం వాస్తవమేనా,

ఆ. అందుచేత, సదరు ప్రాంతాలలోని ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా,

ఇ. అయితే, సదరు ప్రాంతాలలో నిరంతరాయంగా త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి)**

అ. లేదండీ. కాని కొన్ని ప్రాంతాలలో ప్రస్తుతమున్న నీటి సరఫరాకు చెందిన నెట్‌వర్క్, పాత పివిసి /ఆర్‌సిసి /ఏసి / హెచ్‌డిపిఇ పైపులను మునిసిపాలిటీ చాలా కాలం క్రిందట వేసింది.

ఏమయినప్పటికీ, ఏవేని లీకేజీలు దరుగుతున్నట్లు దృష్టికి వచ్చిన వెంటనే వాటిని మరమ్మతు చేయడమవుతున్నది.

ఆ. లేదండీ. సదరు ప్రాంతాలలో, మూడు రోజులకొకసారి నీటిని సరఫరా చేసేందుకు నిర్ణయించడమయింది. దీనిని సక్రమంగా నిర్వహించడమవుతున్నది.

ఇ. మునుపటి మునిసిపాలిటీల కోసం రూ. 2000 .00 కోట్లతో బృహత్ ప్రణాళిక ప్రతిపాదనలను రూపొందించడమయింది. ఇందులో మల్కాజ్‌గిరి ప్రాంతంలో నీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు రూ. 225 .00 కోట్ల మొత్తాన్ని చేర్చడవయింది. ఈ ప్రతిపాదనలను జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం / జెఐసిఏ నిధులతో చేపట్టడమవుతుంది. బృహత్ ప్రణాళికను అమలు చేసిన తర్వాత, ఈ ప్రాంతానికి ప్రతిరోజు నీటిని సరఫరా చేయడమవుతుంది.

శ్రీ ఎ.రాజేందర్‌: అధ్యక్షా, మా మల్కాజిగిరి ప్రాంతంలో మంచినీటి సరఫరా కోసం20 సంవత్సరాల క్రితంమునిసిపాలిటీగా ఉన్నప్పుడు వేసినటువంటి ఆర్‌సిసి, పివిసీ పైప్‌లైన్లు ప్రస్తుతం లీకేజీకి గురవుతున్నాయి. మూడు నెలల క్రితం మా ప్రాంతం మంచినీటి సరఫరా బాధ్యతను మునిసిపాలిటీ పరిధి నుండి వాటర్ బోర్డు వారు తమ ఆధీనంలోకి తీసుకోవటం వల్ల ఆ వాటర్ ప్రెజర్‌కి పైప్‌లైన్స్ తట్టుకోలేకపోవటంతో పైప్‌లైన్స్ లీకేజీలకు గురికావటమే కాకుండా నీళ్లు కూడా కలుషితమైపోయాయి. కాబట్టి లీకేజీలకు గురవుతున్న ఆ పాత పైపులైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు మల్కాజిగిరి గతంలో మునిసిపాలిటీగా ఉండేది. 2007లో గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ ఏర్పడ్డాక దానిని జిహెచ్‌ఎమ్‌సి పరిధిలోకి తీసుకురావటం జరిగింది. దరిమిలా మల్కాజిగిరి మంచినీటి సరఫరా సిస్టంను ఆగస్టు,5,2009న, అంటే గత నాలుగు మాసాల క్రితమే హైదరాబాదు మెట్రో వాటర్ సప్లై బోర్డు క్రిందికి తీసుకురావటం వలన పైప్‌లైన్ లీకేజీలను అరికట్టటానికి టెంపరరీ రెస్టోరేషన్‌కింద మెయింటైన్ చేయటానికి అవసరమైన విధంగా రూ. 1.92 కోట్లతో పనులు చేపట్టటం జరుగుతున్నది. దానిని స్టేజ్ వన్ ప్రపోజల్స్ క్రింద ప్రారంభించాం. స్టేజ్ రెండు క్రింద రూ. 17.01 కోట్లతో ప్రణాళికలను సిద్ధం చేయటం జరిగింది. రాబోయే కొద్ది రోజుల్లో జిహెచ్‌ఎమ్‌సి పరిధిలో సెకండ్ స్టేజ్ క్రింద రూ. 34 కోట్ల తో పనులు చేపట్టడమవుతుంది. అందులో భాగంగా ఆ డబ్బును తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికైతే స్టేజ్ వన్ క్రింద మల్కాజిగిరి ప్రాంతంలో రెండు రిజర్వాయర్లను నిర్మించటం జరుగుతున్నది. వీటిలో ఒకటి రాబోయే జనవరిలోనూ, మరొకటిరాబోయే మార్చిలోనూ పూర్తి అవుతాయి. ఇవి రెండూ పూర్తయితే మల్కాజిగిరి మునిసిపాలిటీలో మంచినీటి సరఫరా సక్రమంగా చేయటానికి వీలవుతుంది. నాలుగు మాసాల క్రితం మల్కాజిగిరి మంచినీటి సరఫరాను వాటర్ వాటర్ బోర్డు పరిధిలోకి తీసుకువచ్చిన తరువాతనే మంచినీటి సరఫరా పథకాలను మెరుగుపరచటానికి తగిన నిధులిచ్చి రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టటం జరిగింది. త్వరలోనే ఆ రెండు రిజర్వాయర్లను పూర్తి చేసి మెరుగైన పద్ధతిలో అక్కడ మంచినీటి సరఫరాను చేయటం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## ఆయిల్ పామ్‌కు మద్దతు ధర

**ప్రశ్న నెం.30(1174)**

సర్వశ్రీ డి. వెంకట బాలవర్ధనరావు (గన్నవరం) , సిహెచ్. రామకోటయ్య (నూజివీడు), సిహెచ్. ప్రభాకర్ (దెందులూరు), టి. వనిత (గోపాలపురం), ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి), పి. వెంకటేష్ (రాజానగరం), కె. సూర్య నాగ సన్యాసిరాజు (చోడవరం)

గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. రాష్ట్రంలో ప్రతినెలా ఉత్పత్తి అవుతున్న ముడి పామ్ ఆయిల్ పరిమాణమెంత,

ఆ. ఆయిల్ పామ్ బంచెస్ ధర నిర్ణయించడానికి ప్రాతిపదిక ఏమిటి,

ఇ. లాభదాయకం కాని ధర కారణంగా ఆయిల్ పామ్ చెట్లను నరికి వేస్తున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా,

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వ్యవసాయం, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి)**

అ. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఉత్పత్తి అవుతున్న ముడి పామ్ ఆయిల్ పరిమాణ వివరాలను సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

ఆ. జాతీయ పరిశోధ కేంద్రం (ఆయిల్ పామ్) రూపొందించిన శాస్త్రీయ ఫార్ములాను 1.8.2 000 తేదీగల వ్యవసాయ, సహకార (-ఉద్యానవన) శాఖ ఎం.ఎస్.నెం. 222 జి.ఒ1 ద్వారా ప్రభుత్వం ఆమోదించింది. ఈ ఫార్ములా ప్రకారం, తాజా పండు బంచ్‌ల ధరను, పామ్ గింజల వసూలు విలువలో 33 శాతాన్ని చేర్చుతూ ప్రస్తుత మాసానికి ముడి పామ్ ఆయిల్ (ఏ.పి ఆయిల్ ఫెడ్ వసూలు చేసిన) నికర నెలవారీ తూకం వేసిన సగటు ధరలో 12 శాతాన్ని తీసుకోవడం ద్వారా ధరను నిర్ణయించడం జరుగుతుంది.

ఇ. అవునండీ. 28.34 హెక్టార్లు మాత్రమే.

ఈ. 1.3.2009 నుండి 30.4.2009 వరకు గల కాలానికి మార్కెట్ ప్రమేయ పథకం కింద ఆయిల్ పామ్ తాజా పండ్ల బంచ్‌లు మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ. 500/- లుగా కనీస సేకరణ ధరను 15.7.2009 తేదీ గల వ్యవసాయ సహకార (ఉద్యానవన) శాఖ ఎం.ఎస్.నెం. 176 జి.ఓలో ప్రభుత్వం నిర్ణయించి, ఆయిల్ పామ్ రైతులకు నష్ట పరిహారాన్ని ఇవ్వడం కోసం యాభై శాతం రాష్ట్ర వాటా నిమిత్తం రు. 2.34 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

## ప్రశ్న నంబరు 1174 (a) ఖండానికి సమాధానము

2009-10 సంవత్సరములో కంపెనీ వారీగా, నెలవారీగా ఉత్పత్తి అయిన క్రూడ్ పామ్ ఆయిల్ వివరాలను తెలిపే వివరణ

(మెట్రిక్ టన్నులలో)

| క్రమ సంఖ్య | కంపెనీ పేరు | ఏప్రియల్ -09 | మే -09 | జూన్ -09 | జులై -09 | ఆగష్టు -09 | సెప్టెంబరు -09 | అక్టోబరు -09 | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | M/s.ఎ.పి. ఆయిల్ ఫెడ్ | 610.836 | 878.938 | 956.734 | 1103.662 | 1088.452 | 896.678 | 777.967 | **6313.267** |
| 2 | M/s.మ్యాక్ ఆయిల్ పామ్ | 427.147 | 793.340 | 741.225 | 1010.305 | 1087.179 | 1029.254 | 867.646 | **5956.096** |
| 3 | M/s.పామ్ టెక్ ఇండియా లిమిటెడ్ | 1107.021 | 1203.593 | 1454.830 | 1862.800 | 1667.108 | 1629.785 | 1181.205 | **10106.342** |
| 4 | M/s.నవభారత్ ఆగ్రో లిమిటెడ్ | 418.000 | 673.385 | 933.304 | 1058.160 | 1150.160 | 967.390 | 736.700 | **5937.099** |
| 5 | M/s.లక్ష్మి బాలాజి ఆయిల్స్ | 36.250 | 57.880 | 87.582 | 98.800 | 93.560 | 76.870 | 74.690 | **525.632** |
| 6 | M/s.శ్రీనివాసా ఆయిల్ పామ్ మిల్ | 0.000 | 21.595 | 19.220 | 19.230 | 20.130 | 18.845 | 9.655 | **108.675** |
| 7 | M/s.రాధికా వెజిటబుల్ ఆయిల్స్ | 88.150 | 189.500 | 229.900 | 194.150 | 397.550 | 358.650 | 283.300 | **1741.200** |
| 8 | M/s.సింహపురి ఆగ్రో ప్రొడక్ట్స్ | 30.640 | 67.280 | 93.590 | 157.560 | 167.110 | 103.654 | 88.644 | **708.478** |
| 9 | M/s.ఆగ్రో కోఆపరేటివ్ కార్పొరేషన్ | 38.840 | 65.353 | 65.757 | 139.291 | 117.213 | 96.310 | 76.675 | **599.439** |
| 10 | M/s.గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ | 872.420 | 1447.701 | 1742.622 | 1878.846 | 2279.658 | 2085.640 | 1543.175 | **11850.062** |
| 11 | M/s.ఫుడ్స్, ఫాట్స్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్ | 505.205 | 528.623 | 921.389 | 976.585 | 966.039 | 890.195 | 639.594 | **5427.630** |
| | **మొత్తము** | **4134.509** | **5927.188** | **7246.153** | **8499.389** | **9034.159** | **8153.271** | **6279.251** | **49273.920** |

ఎస్. రఘువీరారెడ్డి,
వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ, ఎ.టి.ఎం. శాఖా మంత్రి.

శ్రీ సిహెచ్ ప్రభాకర్‌: అధ్యక్షా, మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం మార్చి, ఏప్రిల్ రెండు నెలలకు గాను రాష్ట్ర ప్రభుత్వం వాటా క్రింద అమౌంట్ రిలీజ్‌చేయటం జరిగిందని చెప్పారు. అయితే రైతాంగానికి ఆ అమౌంట్ అందలేదు. అంతే కాకుండా గడచిన ఏడు నెలలుగా రైతాంగం ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించటం కోసం హెక్టార్‌కి రూ. 23 వేలు చొప్పున ఖర్చు పెట్టి ఆయిల్ పామ్ తోటలను పెంచటం జరిగింది. అయితే గిట్టుబాటు ధరలు లేకపోవటం వల్ల ఆ తోటలను వాళ్లు తీసివేయటం జరిగింది. ప్రస్తుతం రెండు మాసాల కోసం రిలీజ్ చేసిన రూ.2.34 కోట్లు మాత్రమే కాకుండా మిగిలిన ఏడు మాసాల కాలానికి కూడా అమౌంట్ రిలీజ్ చేసే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? దాని గురించి సరియైన సమాధానమివ్వాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా ఏదైతే రిలీజ్ చేశామో ఆ మొత్తం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి మార్కెటింగ్ కమీషనర్‌కు, మార్కెటింగ్ కమీషనర్ నుండి ఆయిల్ ఫెడరేషన్‌కు ఇవ్వటం జరిగింది. ఆయిల్ ప్రాసెసర్స్ రాష్ట్రంలో 12 మంది ఉన్నారు. వారు ఆడిట్ రిపోర్ట్స్ ఇవ్వవలసి వుంది. వారు ఆ రిపోర్ట్స్ ఇచ్చిన వెంటనే మార్కెటింగ్ కమీషనర్ గారు మరియు ఆయిల్ ఫెడరేషన్ ఎమ్‌డి గారు రైతాంగానికి డబ్బు ఇవ్వటం జరుగుతుంది. మిగిలిన కాలానికి కూడా డబ్బు చెల్లించాలని గౌరవ సభ్యులు కోరడం జరిగింది. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి వారి వాటా డబ్బు రావలసివుంది. అది రాగానే చెల్లించే ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రస్తుతమున్న రూ. 4,134/-ల మెట్రిక్ టన్ను మార్కెట్ ఇంటర్వెన్షన్ మొత్తాన్ని ఐదువేల రూపాయలకు పెంచాలని కేంద్రానికి ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపించటం జరిగింది. కేంద్రం ఆమోదం రాగానే తప్పకుండా దానిని కన్సిడర్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.10

MR. DEPUTY SPEAKER : Now, Condolence Motions, ముఖ్యమంత్రిగారు సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టండి.

## సంతాప ప్రతిపాదనలు

### i ) 2.9.2009న నల్లమల అడవుల్లో జరిగిన ప్రమాదాలలో మరణించిన నలుగురు అధికారుల మృతిపట్ల

డా. కె. రోశయ్య : 1. " అధ్యక్షా, కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో గత సెప్టెంబర్ 2వ తేదీన జరిగిన ఘోర ప్రమాదంలో డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డితో బాటు నలుగురు అధికారులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యమంత్రిగారి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ ఎ.సి.యస్.వెస్లీ, హెలికాప్టర్ పైలెట్స్-గ్రూప్ కమాండర్స్ శ్రీ సునీల్ కుమార్ భాటియా, కెప్టెన్ యం . సత్యనారాయణరెడ్డి లు ఈ ప్రమాదంలో మరణించడం మనందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది.

పొట్టి శ్రీరాములు జిల్లాకు చెందిన డాక్టర్ పి. సుబ్రహ్మణ్యంగారు రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ హోదాలలో పని చేశారు. తన 26 సంవత్సరాల ఉద్యోగ కాలంలో అనేక సందర్భాలలో ప్రభుత్వ ప్రశంసలు అందుకున్నారు. నెల్లూరుతో ఆయనది విడదీయరాని అనుబంధం . పేదరికం అంటే ఏమిటో తెలిసిన శ్రీ పి. సుబ్రహ్మణ్యం పేదవారికి ఎంతో సహాయం చేసేవారు. అందుకే ఆ జిల్లాలో వున్న పేద కుటుంబాలు ఆయన మృతితో విషాదంలో మునిగిపోయాయి. విధి నిర్వహణలో విరామం ఎరుగని క్రమశిక్షణకు మారుపేరు ఆయన.

శ్రీ జాన్ వెస్లీ ప్రకాశం జిల్లా, అద్దంకికి చెందిన వారు. ముఖ్యమంత్రి భద్రతాధికారిగా తక్కువ కాలంలోనే ప్రశంసలు పొందారు. ఈ నలుగురు అధికారులు హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం పొందడం పట్ల ఈ శాసనసభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తోంది. వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని

భగవంతుణ్ణి ప్రార్థిస్తోంది. శోక సముద్రంలో వున్న ఈనలుగురు అధికారుల కుటుంబ సభ్యులకు ఈ సభ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. "

ii ) **2009 అక్టోబరులో వచ్చిన కృష్ణానది వరదలవల్ల చనిపోయిన 95 మంది మృతిపట్ల**

2. " గత అక్టోబర్ మొదటి వారంలో రాష్ట్రంలో సంభవించిన జల ప్రళయం ఐదు జిల్లాల ప్రజలను అతలాకుతలం చేసింది. అనూహ్యంగా వచ్చిన కృష్ణానది వరద ప్రవాహం వల్ల 95 మంది దుర్మరణం పాలయ్యారు. వేలాది పశువులు మృతి చెందాయి. వేల కోట్ల రూపాయల పంటలకు, ఆస్తులకు నష్టం సంభవించింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అసలే కరువుతో విలవిలలాడుతున్న తరుణంలో అకస్మాత్తుగా ముంచుకు వచ్చిన కృష్ణమ్మ వరదలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా కొంతమేరకు దెబ్బతీశాయి. ఈ జలప్రళయంలో మరణించిన వారికి ఈ శాసనసభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోంది. మృతుల కుటుంబ సభ్యులకు, సర్వస్వమూ కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాల వారికి సభ సానుభూతిని తెలియజేస్తోంది. "

అధ్యక్షా, ఈ తీర్మానాలను ఆమోదించవలసిందిగా సభను కోరుతూ, రెండు నిముషాలు మౌనం పాటించవలసిందిగా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: I have few more Condolence Motions, I will finish that and then we will combine it.

**iii ) ముగ్గురు ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుల మృతిపట్ల**

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Arsanapalli Venkateswara Rao Garu, Former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family.

Sri Arsanapalli Venkateshwara Rao Garu represented Narsampeta Assembly Constituency in Warangal District during 1962-1967. He rendered enormous services for the development of his Constituency. He expired on 3rd October, 2009."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Nimma Raji Reddy Garu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family.

Sri Nimma Raji Reddy Garu represented Cheriala Constituency during 1983-1985; 1985-1989, 1989-1994 and also 1994-1999. He served as a Minister for Handloom Textiles and Power in the Cabinet of Sri N.T.Rama Rao. He rendered enormous services for the development of his Constituency. He expired on 19th October, 2009".

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Tangi Satyanarayana Garu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Tangi Satyanarayana Garu represented Srikakulam Assembly Constituency during 1967 and 1983. He served as a Speaker during 1983-1984. He also served as Minister for Revenue in the Cabinet of Sri Nadendla Bhasker Rao. He rendered enormous services for the development of his Constituency. He expired on 25th October, 2009".

I request all the Members to observe silence for two minutes as a mark of respect to the departed souls.

(The House observed silence for two minutes)

## జీరో అవర్

శ్రీ కె.యస్.యన్. ఎస్. రాజు (చోడవరం): అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా, చోడవరం చక్కెర కార్మాగారం సహకార రంగంలో బాగా లాభాలలో పని చేస్తున్నటువంటి చక్కెర కార్మాగారం . మూడు సంవత్సరాలుగా అంటే 2007 లో ఐదు లక్షల టన్నుల చెరకు క్రష్ చేస్తే, 2008 లో మూడు లక్షల టన్నులు, ఈ సంవత్సరంలో రెండు లక్షల టన్నుల కన్నా తక్కువ క్రష్ చేసిన పరిస్థితి వున్నది. దీనికి ప్రధాన కారణం – చెరకుకు మద్దతు ధర ప్రకటించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి అని నా అభిప్రాయం . మీద్వారా ముఖ్యమంత్రిగారిని, సంబంధిత మంత్రిగారిని కోరేదేమంటే – మీరు ఈరోజు చెరకుకు రూ. 1800 లు మద్దతు ధర ప్రకటించారు, దానికి కనీసం రూ. 2500 లు మద్దతు ధర ప్రకటిస్తే తప్పకుండా మాప్రాంతంలోని చెరకు రైతులందరూ కూడా షుగర్ ఫ్యాక్టరీకి చెరకు సప్లై చేయడానికి అవకాశం వుంది. లేకుంటే వారు జాగరీకి ఆప్షన్ ఇచ్చే పరిస్థితి వుంది. చోడవరం చక్కెర ఫ్యాక్టరీ భారతదేశంలోనే సహకార రంగంలో చక్కగా పని చేస్తున్న ఫ్యాక్టరీ . దాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రభుత్వం ఖచ్చితంగా మంచి మద్దతు ధరను ప్రకటించాలి, ఆవిధంగా ప్రకటిస్తే రైతులందరూ చెరకు సప్లై చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ సూచనను పరిశీలించి, మా సహకార చక్కెర కార్మాగారం వున్న పరిస్థితిని బట్టి, కోజనరేషన్ ద్వారా ఇతరత్రా వస్తున్న ఆదాయాన్ని పరిశీలించి, చెరకుకు తప్పకుండా రూ. 2500 లు మద్దతు ధర ప్రకటించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవిన్యూ శాఖమంత్రి): గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తగిన చర్యలు తీసుకుంటాం . విషయాన్ని సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ జి. కమలాకర్ : అధ్యక్షా, గతంలో జీ.ఓ . నెం . 901 మరియు 902 లు జారీ చేసి Building Penalization Scheme and Land Regulation Scheme క్రింద ఆంధ్రప్రదేశ్‌లో అన్ని మున్సిపాలిటీలలో, కార్పోరేషన్లలో కోట్ల రూపాయలను ప్రజల దగ్గర నుంచి కట్టించుకోవడం జరిగింది, ఆయా మున్సిపాలిటీలలో, కార్పోరేషన్స్‌లో ఆ మొత్తం జమై వుంది. గౌరవ మున్సిపాల్ శాఖా మంత్రిగారు సభలోనే వున్నారు, వారికి దీని మీద పూర్తి అవగావన ఉంటుంది. BPS, LRS ల క్రింద జమైన డబ్బంతా కూడా ఆయా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోనే వుంది. ఆ డబ్బును ఆయా మున్సిపాటిలీలు, కార్పోరేషన్లే ఖర్చు చేసుకోమని, వాడుకోమని చెబుతున్నారా, లేకుంటే గవర్నమెంటు పద్దులో ఆ మొత్తాన్ని జమ చేసుకుని తర్వాత డెవలప్‌మెంటు కోసం వారికి ఇస్తారా? ఈ విషయంపై క్లారిటీ లేదు. తర్వాత – ఆయా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో ఈ స్కీముల క్రింద జమైన మొత్తాన్ని గవర్నమెంటు ఎకౌంటులో జమ చేయాలని చెబుతూ జీ.ఓ. 642 ను ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. ఈ జీఓ ప్రకారం ఆ మొత్తం గవర్నమెంటు ఎకౌంటులో జమ అయిందా? లేక ఆమొత్తాన్ని ఆయా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోనే వాడుకోవచ్చని చెప్పారా? ఏ మున్సిపాలిటీ/కార్పోరేషన్‌లో వసూలు చేసిన మొత్తాన్ని ఆ మున్సిపాలిటీ/కార్పోరేషన్‌కే వెచ్చిస్తారా? లేకుంటే, ఆ మొత్తాన్ని ముందు గవర్నమెంటు తెప్పించుకుని తర్వాత డెవలప్‌మెంటుకోసం ఇస్తారా? ఒకవేళ నిజంగా ఆ

డబ్బును ఆయా మున్సిపాలిటీలలో వాడితే – పాత బిల్లుల పేమెంటు చేస్తారా, కొత్త వర్క్సుకు ఏమైనా ప్రొసీడింగ్స్ ఇస్తారా? గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, త్వరలో వారికి సమాధానం పంపిస్తాం .

శ్రీ యస్. రాజగోపాల్ (జగ్గయ్యపేట): అధ్యక్షా, జగ్గయ్యపేట నియోజకవర్గంలో పోలపల్లి గ్రామం దగ్గర మున్నేరుపై బ్యారేజీ నిర్మాణానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో 2004 లో శంఖుస్థాపన చేశారు. రెండు సంవత్సరాలలో ఈ బ్యారేజీని పూర్తి చేస్తామని శంఖుస్థాపన రోజు హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికి ఐదు సంవత్సరాలు గడచినా ఈనాటికీ ఆ బ్యారేజీ నిర్మాణం పూర్తి కాలేదు. దీనికి ముఖ్య కారణమేమిటి? నిధుల కొరతా? లేక కాంట్రాక్టర్ అలసత్వమా? ప్రభుత్వంలో సంబంధిత శాఖ నుంచి సరైన ఫాలో అప్ లేకపోవడమా? చెప్పాలని కోరుతున్నాను. శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే నియోజకవర్గ సమస్యలు సభలో ప్రస్తావించి చర్చిస్తారని పేపర్లలో వ్రాస్తారు. కానీ మాకున్న అన్ని సమస్యలు Starred or Unstarred Questions రూపంలో రావడం లేదు. కాబట్టి కనీసం జీరో అవర్‌లోనైనా వాటి గురించి మాట్లాడడానికి ఎక్కువ అవకాశం ఇచ్చి, మాకు సమాధానం చెబితే satisfy అవుతాం .

ఉ.11.20

మొన్న బడ్జెట్ సమావేశంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీ డ్రింకింగ్‌వాటర్ గురించి అడిగాము. దానికి సమాధానం రాలేదు. దయచేసి మాలాంటి కొత్త ఎమ్.ఎల్.ఎలకు ఈ జీరో అవర్‌లో సద్వినియోగపరచుకోవడానికి అవకాశం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సభ్యులు చెప్పింది నోట్ చేసుకుంటున్నాను. జీరో అవర్‌లో వెంటనే సమాధానం ఇచ్చే సాంప్రదాయం కాని ప్రొసిజర్స్ కాని లేవు. రిటెన్ ఆన్సర్ సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. ఎక్కడైనా ఒకటి, అర ఉంటే తరువాత తెలియ చేయడం జరుగుతుంది.

MR.DEPUTY SPEAKER: I will speak on his behalf. ముఖ్యమంత్రిగారు గత సమావేశంలో ప్రస్తావించిన ఇష్యూస్ గురించి వెంటనే రిప్లై చేస్తామని మనం సభ్యులందరికీ మాట ఇచ్చారు. దయచేసి ప్రభుత్వం నుండి...

డా.కె. రోశయ్య: నేను ఈ నెల నాలుగవ తేదిన ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ అందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఈ నెల 7వ తేది నుండి సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇదివరలో చాలా నిర్లక్ష్యం చూపించారు. కాని ఆ నిర్లక్ష్యానికి అర్థం లేదు. అది కొనసాగడానికి వీలు లేదు. లెజిస్లేచర్ డిపార్ట్‌మెంట్ నుండి మంత్రిగారికి వచ్చి, మంత్రిగారి నుండి మాకు రావడానికి ఆలస్యం అవుతుంది. ఆ ప్రొసిజర్ కూడా మార్చి త్వరితగతిన వచ్చేట్టు చూడమన్నాము. పార్లమెంట్‌లో ఈ రోజు జరిగిన ప్రొసీడింగ్సు రాత్రికల్లా వస్తున్నాయి. మనం కూడా సిస్టమ్‌ను ఇంప్రూవ్ చేసుకోవాలి. ఏమైనా ఈ సెషన్‌లో జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాల మీద సభ్యులకు తప్పనిసరిగా ఒక వారం

రోజులలో సమాధానం పంపాలని చెప్పాను. నాకు విశ్వాసం ఉంది. గతంలో లాగా నిర్లక్ష్యం చేయకుండా వస్తాయి. నేను కూడా బాధ్యత తీసుకొని చూస్తాను.

శ్రీ మల్లాది విష్ణు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, విజయవాడ నగరంలో పాయకాపురం, సింగినగర్‌లో లక్షమంది జనాభా ఉంటారు. అక్కడ డంపింగ్ యార్డ్ చాలా కాలం నుండి ఉంది. దానిని నున్నలోకి మారుస్తారని అధికారులు చెబుతున్నారు. దానిని మార్చకపోవడం వల్ల అక్కడున్న ప్రజలందరూ జ్వరాలు వచ్చి వ్యాధులకు గురిఅవుతున్నారు. కాబట్టి దానిని మున్సిపల్ అధికారులు నున్నకు మారుస్తామని చెబుతున్నారు. దీని మీద ప్రభుత్వం వెంటనే సరిగా ఆదేశాలు ఇచ్చి డంపింగ్ యార్డ్‌ను మార్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన డంపింగ్ యార్డ్ విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా వారికి ఆ సమాచారాన్ని అందించే ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఎమ్.విజయ ప్రసాద్(విశాఖపట్నంవెస్ట్): అధ్యక్షా, విశాఖపట్టణం జివిఎమ్‌సి పరిధిలో ఉన్న జెడ్.పి. హైస్కూల్స్ మెయింటెనెన్స్ లేక అలా ఉండిపోయాయి. జిల్లా పరిషత్‌లో అడిగితే జివిఎమ్‌సి వారికి హ్యాండోవర్ చేస్తామని వాళ్లు చూసుకుంటారని అన్నారు. జివిఎమ్‌సిని అడిగితే మాకు హ్యాండోవర్ చేయలేదు, అందువల్ల మేము ఎటువంటి మెయింటెనెన్సు చేయలేమని చెబుతున్నారు. అందువల్ల భవనాలు శిధిలావస్థలో ఉండి మౌలికసదుపాయాలు కల్పించలేని పరిస్థితిలో స్కూల్సు అన్నీ ఉన్నాయి. దాని మీద వెంటనే దృష్టి పెట్టి జిల్లా పరిషత్ నుండి జివిఎమ్‌సికి హ్యాండోవర్ చేసి వెంటనే మెయింటెనెన్సు చేయాలని కోరుతున్నాను. జిల్లాపరిషత్ ల్యాండ్స్ జివిఎమ్‌సిలో పరిధిలో ఉన్న వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. అవి అన్యాక్రాంతం అయ్యే పరిస్థితిలో ఉన్నాయి. ఆ విషయాల్లో దృష్టి పెట్టి ఆ ల్యాండ్స్‌ను పరిరక్షణ చేసి కల్యాణ మండపాలుగా చేస్తే కమర్షియల్‌గా డెవలప్ అవుతుంది. ఆ ల్యాండ్స్‌ను జివిఎమ్‌సికి హ్యాండోవర్ చేస్తే వారు సంరక్షణ చేస్తారు కాబట్టి ఆ ల్యాండ్స్ అన్యాక్రాంతం కాకుండా ఉంటాయి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్‌లో స్కూల్సు జిల్లాపరిషత్ పరిధిలో ఉన్న ల్యాండ్స్ జివిఎమ్‌సి పరిధిలోకి వచ్చాయని ప్రస్తావించారు. వాటి గురించి సమాధానం తెప్పించి వారికి అందిస్తాము.

శ్రీ వి. రామకృష్ణ బాబు(విశాఖపట్నం ఈస్ట్): అధ్యక్షా, గత సమావేశంలో నేను ఇదే ప్రశ్న అడిగాను. కాని సమాధానం రాలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. దయచేసి కూర్చోండి, ఓపిక పట్టండి.

డా.వి.ఎమ్.అబ్రహం(అలంపూర్): అధ్యక్షా, అక్టోబర్ నెలలో వచ్చిన వరదల వల్ల కృష్ణానది, తుంగభద్రా నది పరివాహక ప్రాంతంలో ఉన్న అలంపూర్ నియోజక వర్గం చాలా దెబ్బతిన్నది. అక్కడ దాదాపు No. of villages –35, No. of houses damaged – 6356, No. of cattle and poultry lost – 16847, Crops damaged (in crores) 31,909, Land spoiled ( in acres ) - 4100, No. of persons died – 13, Shops damaged- 253.

ఈ వరదలకు గురైన ఐదు జిల్లాలో అలంపూర్ నియోజక వర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ వరదలకు గురైన ప్రాంతాల్లో వచ్చిన నీళ్లు రెండు, మూడు రోజులలో తగ్గాయి. కాని అలంపూర్ నియోజక వర్గంలో వచ్చిన నీరు వారం రోజుల వరకు తగ్గలేదు. ఎందుకంటే ఆ ప్రాంతం అంతా లోతట్టు ప్రాంతంలో ఉంది. కాబట్టి అక్కడి ప్రజలకు చాలా ఇబ్బంది ఏర్పడింది. వాళ్లు కట్టుబట్టలతో నిలిచి, సర్వస్వం కోల్పోయారు. కాబట్టి ప్రభుత్వం ద్వారా పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లను కట్టింటి వారికి పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. పాక్షికంగా నష్టపోయిన ఇళ్లకు పరిహారం చెల్లించాలి. అలంపురం, రాజోలు, మద్దూరు, ననునూరు, పెద్ద దవ్వాడ, చిన్న దవ్వాడ, చేర్‌పల్లి, కల్‌కుట్ల మొదలైనవన్నీ లోతట్టు ప్రాంతాలు. వారికి ఎత్తైన ప్రాంతాలలో ఇళ్లు కట్టించి పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. చేనేత కార్మికులు కూడా చాలా దెబ్బతిన్నారు. వారికి కూడా ఇళ్లు కట్టించి, షాప్స్ కట్టించి, పనిముట్లు అందించాలని కోరుతున్నాను. బెస్తవారు కూడా ఈ వరదల వల్ల చాలా నష్టపోయారు. కాబట్టి వారికి పునరావాసం కల్పించాలి. రైతులకు పంట నష్టం ఏర్పడింది. అక్కడ భూములలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. అందువల్ల అవి పంటకు పనికి రావు కాబట్టి ఎన్‌ఆర్‌ఇజిపి క్రింద చేసి వాటిని టేకప్ చేసి చేయాలని కోరుతున్నాను.

SRI DHARMANA PRASADA RAO :- I have noted down. This is regarding the issues raised by the Hon'ble Member. I will take appropriate action in this regard.

SRI G. BAPU RAO(Payakarao Pet) :- Mr. Deputy Sir, In Vizag district, one poor Dalit by name Satyanarayana, was found dead at Parawada Police Station on 4th December. No action has been taken so far and no culprit was arrested so far. I request the Hon'ble Minister to take immediate action against the culprits and give financial assistance and also give some job to one of the members of the bereaved family.

SRI DHARMANA PRASAD RAO : I have noted down. సంబంధిత సమాచారం కన్‌సర్న్డ్ మంత్రిగారికి పాస్ ఆన్ చేస్తాము. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి వంగా గీత (పిఠాపురం ): అధ్యక్షా, 2008లో జి.ఒ.నెం . 210 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 68 డిగ్రీ కళాశాలలు శాంక్షన్ చేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలోని జగ్గంపేట నియోజకవర్గం, పిఠాపురం నియోజక వర్గాలలో డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఆ కాలేజీలలో టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, ప్రిన్సిపల్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ కాలేజీలను బిల్డింగ్ కాని, ల్యాండ్ కాని ఏమీ లేక షిఫ్ట్ సిస్టమ్‌లో జూనియర్ కాలేజీలో పెట్టడం జరిగింది.

ఉ 11.30

దాని వల్ల ఎవరూ కూడా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు చూసేవారు లేరు, ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ చేసే వారు లేరు. 150 మంది స్టూడెంట్స్ కూడా అందులో వుండడం వల్ల వారికి చాలా ఇబ్బంది కలుగుతుంది. ముఖ్యంగా పేరెంట్స్ కూడా చాలా ఆందోళన చేస్తున్నారు. ఎందుకంటే ఎవరి యొక్క పర్యవేక్షణ లేకపోవడం వల్ల. టీచింగ్ స్టాఫ్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతు న్నాను. వెంటనే కలెక్టరు గారికి ఆదేశాలు జారీ చేసి ఒక ల్యాండ్ ఏర్పాటుచేసేలాగ, అదే విధంగా బిల్డింగ్ శాంక్షన్

చేసేలాగ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. టీచింగ్ స్టాఫ్, నాన్-టీచింగ్ స్టాఫ్ వేసి విద్యార్థుల యొక్క భవి ష్యత్తును కాపాడమని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి (సహకార శాఖమంత్రి): అధ్యక్షా, నోట్ చేసుకున్నాను తగిన చర్యలు తీసు కుంటాము.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట): అధ్యక్షా, ఈ రోజు అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం చేయాలని విద్యార్థుల జాయింట్ యాక్షన్ కమిటీ 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం మనకందరికీ తెలుసు. అయితే ఈ సంద ర్భంగా వేలాది మంది విద్యార్థులను, ఉద్యమకారులను ఇటు హైదరాబాదులో గానీ అటు తెలంగాణా వ్యాప్తంగా గాని అరెస్టు చేయడం జరిగింది. ఈ రోజు వాళ్ల ప్రోగ్రాంను డ్రాప్ చేసుకున్నారు. వెంటనే ఆ విద్యార్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించి, వాళ్లందరినీ కూడా విడుదల చేయమని చెప్పి కోరుతున్నాను. అదే విధంగా 15 రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రక టించారు. దానిని విత్‌డ్రా చేసుకొని, విద్యాసంస్థలను తిరిగి తెరిపించి, ఆ హాస్టళ్లను కూడా తిరిగి తెరిపించాలని మీద్వారా ప్రభు త్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి. యాదగిరి రావు (మునుగోడు): అధ్యక్షా, నేను ఈయొక్క సమస్యను పోయిన బడ్జెట్ సమావేశాలలో జీరో అవ ర్‌లోనే ప్రస్తావించాను. నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజక వర్గంలో వేసిన ఆర్ అండ్ బి రోడ్లు దాదాపు 15 సంవత్స రాల క్రితం వేసినవి. వాటిపైన తిరిగి రీబిడ్ వేయలేదు. దానివల్ల ప్రయాణీకుల బస్సులకు గానీ, వేరే ఏవైనా వెహికల్స్‌కు గానీ చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. కనగల్‌మాల్ రోడ్డు, అట్లాగే మల్లేపల్లి-నాంపల్లి రోడ్డు, మర్రిగూడ-గుర్రంపోడవా యి-నాంపల్లి రోడ్డు ఈ మూడు రోడ్లకు కూడా కొన్ని నిధులు మంజూరు చేశారు. కానీ ఎందుకు ఈ ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారో మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వెంటనే ఈయొక్క పనులను ప్రారంభించి పూర్తిచేయవల సిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది. తగిన సమాచారాన్ని వారికి కమ్యూనికేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, నార్కట్‌పల్లి-అద్దంకి ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రతిరోజు కూడా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఒకరో, ఇద్దరో చనిపోతున్నారు. కొన్ని వెహికల్స్ కూడా డ్యామేజ్ అయినందున ప్రయాణీ కులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పైన అనేకసార్లు డిఆర్‌సి మీటింగులో కూడా చర్చించడం జరిగింది. ఇయన్‌సి గారితో, మినిష్టరు గారితో కూడా చెప్పాము. 60 లక్షల రూపాయలు మంజూరు చేశారు, టెండర్స్ పిలిచారు. కానీ ఆ డబ్బులు మంజూరు చేయడం లేదని కాంట్రాక్టరు మరమ్మత్తులు చేయడం లేదు. ప్రతిరోజూ ఆందోళన చేస్తున్నారు. ముఖ్యంగా తిప్పర్తి నుండి వాడపల్లి వరకు ఒక 50 కిలోమీటర్ల పోర్షన్ బాగా దెబ్బతిని, గుంతలు పడి భయానకమైన పరిస్థితి వుంది. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి తిప్పర్తి-వాడపల్లి వరకు బాగా దెబ్బతిన్నటువంటి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రతిరోజూ ఒకరో, ఇద్దరో చనిపోతే ప్రభుత్వ హత్యలుగా భావించవలసి వస్తుంది తప్ప ఇంకొకటి కాదు. వెంటనే ఆదేశాలు ఇచ్చి చేయించా లని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సభ్యులు చెప్పినటువంటి రోడ్డు, దాని మరమ్మత్తుల విషయాన్ని నోట్ చేసుకున్నాము, తగిన చర్యల కోసం డిపార్టుమెంట్‌కు పంపించడం జరుగుతుంది.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ(నిజామాబాద్ అర్బన్) ః అధ్యక్షా, సమగ్రమైనటువంటి రేషన్ కార్డుల విషయంలో జరగవలసిన దర్యాప్తు, ఎంక్వయిరీ ఏవైతే వున్నాయో జరుగని పరిస్థితి వుంది. దీని వల్ల అర్హులైన పేదవాళ్లు, రేషన్ కార్డులు ఇప్పటి వరకూ రాక ఇంకా మిగిలిపోతున్నటువంటి స్థితి వుంది. వాటి విషయమై ఏ విధమైనటువంటి జాగ్రత్తలు తీసుకుంటు న్నారు? పేదవాళ్లు కిరాయికి తరచుగా ఇల్లు మార్చే పరిస్థితి వుంటుంది. అట్లా మార్చిన సందర్భాలలో రేషన్ కార్డుల అడ్రెస్ మార్పిడి గురించి ఈ బృందాలు ఏ విధమైనటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? రేషన్ కార్డుల తొలగింపు విషయంలో శాసన సభ్యుల సమక్షంలో నిర్ణయం తీసుకోడానికి ఏమైనా ఆలోచన వుందా అనేది ఒకటి. మరొకటి ఏమంటే కార్డులు పీకివేస్తారనే భయాందోళనలను తొలగించి, వారికి ధైర్యాన్ని ఇవ్వడానికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, ఈ రేషన్ కార్డులకు సంబంధించి రీడూప్లికేషన్ ప్రాసెస్‌లో వుంది. వారు చెప్పినటువంటి విషయంలో ఎక్కడా అనుమానం లేకుండా టోటల్‌గా ట్రాన్స్‌పరెంట్‌గా వారికి న్యాయం జరిగే విధంగా కన్సిడర్ చేస్తాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః తగిన సమాచారం సభ్యులకు పంపించండి.

جناب سیداحمد پاشاہ قادری: اسپیکر صاحب! میرا بھی موضوع محکمہ سول سپلائیز سے متعلق ہے۔ ہزاروں راشن کارڈس منسوخ کردئے گئے،جس کی انکوایری چل رہی ہے۔ سفید راشن کارڈس اگر نقلی ہوں تو یقیناً آپ انکوایری کرکے ان کو منسوخ کیجئے،لیکن نئے کارڈس بنانے کا سلسلہ بھی ختم کردیا گیا۔ آج بھی سلم علاقوں میں بے شمار لوگ راشن کارڈس سے محروم ہیں۔ اہم بات تو یہ ہے کہ راشن کی دکانوں کی کمی ہے۔ آٹھ مہینوں سے ان پر Stay ہے،اورحکومت اس Stay کو vacate نہیں کرپارہی ہے۔ راشن کی دکانوں کی قلت ہے۔ ایک ایک دکان پر ہزاروں راشن کارڈس ہیں۔ عوام کو راشن لینے کے لئے تکلیف ہورہی ہے،اورنئے کارڈس نہیں بنائے جارہے ہیں جس کی انکوایری جاری ہے۔ اس کیلئے میرا مطالبہ ہے کہ اس کے لئے ایک مدت مقرر کی جائے کہ اتنے مہینے میں یہ انکوایری مکمل ہوگی۔ نئے راشن کارڈس بنانے کا کام فوراً شروع کیا جانا چاہئے۔ آج بھی ہزاروں لوگ راشن کارڈس سے محروم ہیں۔ اس کی بنیاد پر Old Age Pensions بھی cancel کئے جارہے ہیں اورروک دئے جارہے ہیں،جبکہ Old Age Pensions سے اس کا کوئی تعلق نہیں ہے۔ راشن کارڈس نہ ہونے کی وجہ سے کلکٹر کی جانب سے پینشن روک دئے جارہے ہیں۔ اس لئے میں چاہتا ہوں کہ فوراً راشن کارڈس بنائے جائیں،اوردکانوں کے لئے اسٹے vacate کیا جائے،اورجن لوگوں کو نئے راشن کارڈس کی ضرورت ہے،انکوایری کرکے ان کو راشن کارڈس دئے جائیں۔ جو اصلی وحقیقی سفید راشن کارڈ ہولڈرس ہیں،ان کے راشن کارڈس منسوخ نہ کئے جائیں۔ سفید راشن کارڈ والوں کو حکومت کی جانب سے جو سہولتیں مہیا کی جانی چاہئے،وہ بھی برابر مہیا نہیں کی جارہی ہیں،ان کو مہیا کیا جائے۔

جناب جے کرشنا راؤ: پاشاہ قادری صاحب! آپ نے جو بھی مسئلہ اٹھایا ہے،اس میں سب کے ساتھ انصاف کیا جائے گا۔ ہائی کورٹ کا Stay Order بھی vacate کرنے کے لئے کوشش جاری ہے۔ آپ نے جو کچھ بھی کہا ہے،سب کو نوٹ کرلیا گیا ہے۔

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ప్రభుత్వం కొన్ని నెలల క్రితం వందలాది ప్రయివేటు కళాశాలల విద్యార్థులకు, యస్‌సి, యస్‌టిలకే కాకుండా బిసిలకు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ఫీజు రియంబర్స్

మెంట్‌ను ప్రకటించడం జరిగింది. కానీ ఇప్పటికీ కూడా చాలా కళాశాలల బకాయిలు వున్నాయి, ప్రభుత్వం నుండి ఫీజులు అందలేదు. విద్యార్థులను అసౌకర్యానికి గురిచేస్తున్నారు, పరీక్షలకు కూర్చోడానికి వీలులేదని చెబుతున్నారు. అందుచేత ఈ రెండు కోర్కెలను ప్రభుత్వాన్ని నిర్దిష్టంగా కోరుతున్నాను. దయచేసి వెంటనే ఫీజుల బకాయిలను కళాశాలలకు చెల్లించండి. ఈలోగా వీరందరికీ నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వండి. ఈ విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వమే బాధ్యత తీసుకుంది కాబట్టి వారిని ఏ విధమైన ఇబ్బందులకు గురి చేయకుండా వారు పరీక్షలకు కూర్చొనే విషయంలో ఇబ్బంది పడకుండా, వారు విద్యా సంవత్సరమును నష్టపోకుండా వ్రాతపూర్వకంగా ఆదేశాలు ఇవ్వమని చెప్పి కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ (సాంఘీకసంక్షేమశాఖమంత్రి): తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. రాములు (అచ్చంపేట): ఇది ప్రాథమికంగా విద్యా శాఖకు సంబంధించిన అంశం. మా అచ్చంపేట నియోజక వర్గానికి సంబంధించినటువంటి దాదాపు 40 గ్రామాల ఏజెన్సీ ప్రాంతాలలో వున్నటువంటి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో గిరిజనులు మాత్రమే పని చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులలో వుంది. దీని ప్రకారంగా ఈ రోజున అన్ని ఉన్నత పాఠశాలలో గానీ, ప్రాథమిక పాఠశాలలో గానీ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం లేదు. దాదాపు పది,పదిహేను శాతానికంటే ఎక్కువ గిరిజన ఉపాధ్యాయులు లేరు. ఇవాళ పాఠశాలలన్నీ మూతపడే పరిస్థితిలో వున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలందరూ కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరుగుతుంది. కలెక్టరు గారికి, అదే విధంగా విద్యా శాఖ అధికారులకు ఎన్ని విన్నపాలు చేసినా వారు స్పందించడం లేదు. మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే గిరిజన ఉపాధ్యాయులలో అర్హులైన వారికి కూడా ప్రత్యేకమైనటువంటి డియస్‌సిని ఏర్పాటుచేసి ఉపాధ్యాయులను నియమించాలి, లేదా అటువంటి పరిస్థితి లేకపోతే విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గిరిజనేతర ఉపాధ్యాయులు ఎవరైతే పనిచేస్తున్నారో వారికి అక్కడ పోస్టింగ్ ఇవ్వాలి. ఎందుకంటే వారికి ఇంకొక రెండు,మూడు నెలల్లో పరీక్షలు వున్నాయి. మూడు నెలల నుండి ఇదే బాధతో వున్నటువంటి విద్యార్థులు వున్నారు. తక్షణమే దానిపైన స్పందించాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : గౌరవసభ్యులు రాములు గారు చెప్పినటువంటి విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను.

ఉ.11. 40

శ్రీ వి. రామకృష్ణ బాబు : అధ్యక్షా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి, వెయ్యి కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. జి.వి.యం.సి కౌన్సిల్ సమావేశంలో సాక్షాత్తు అధికార పార్టీకి సంబంధించినటువంటి డిప్యూటి మేయర్ గారు ఆరోపణలు చేయడం జరిగింది. ఈ విషయం అన్ని పత్రికలలో కూడా వచ్చింది. దీని మీద సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఈ పత్రికలను మీ ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్‌చేస్తుకున్నాను. వెయ్యి కోట్ల రూపాయల కుంభకోణానికి సంబంధించి సమాచారం తెలుసుకొని తప్పకుండా సమాధానం పంపిస్తాను.

శ్రీ యం. ఉగ్ర నరసింహా రెడ్డి(కనిగిరి): అధ్యక్షా, ప్రకాశం జిల్లాకు చెందిన కనిగిరి చాలా వెనుకబడిన ప్రాంతం. మా ప్రాంతంలో దొంగ పాస్ బుక్కులను ఇవ్వడం వల్ల ప్రజలు బ్యాంకుల నుండి లోన్లు తెచ్చుకొని ఆ లోన్లను తిరిగికట్టడం లేదు. ఒకరి ల్యాండుకు సంబంధించి ఇంకొకరికి పట్టాలు ఇస్తున్నారు. గతంలో పనిచేసిన

యం.ఆర్.ఓలు బ్యాక్ డేట్ వేసి పాస్ బుక్కులు ఇస్తున్నారు. ఆ విధంగా గ్రామాలలో గలాటా జరుగుతుంది. దయచేసి మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

## ప్రకటన

### లఘుచర్చకు వివిధ పార్టీలకు కేటాయించిన కాలపరిమితి గురించి

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that the allocation of two hours' time that we have among the various political parties to speak on the situation arising out of the floods and drought - Short Discussion - is INC - 40 minutes, TDP - 30 minutes, PRP - 10 minutes, TRS - 8 minutes, MIM - 7 minutes, CPI - 5 minutes, BJP - 5 minutes, CPI (M) - 5 minutes, Lok Satta - 5 minutes and Independents - 5 minutes. We will start the discussion initiated by Ravula Chandrasekhara Reddy of TDP.

## లఘుచర్చ

### వరదలు, కరవు పరిస్థితులపై లఘుచర్చ

(అనుబంధము)

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి): సార్, ధన్యవాదాలు. మీరు టైం చెబుతున్నప్పుడు నాకు కొంచెం ఇబ్బంది కలిగింది. వరదలు, కరవుకు సంబంధించి రెండు గంటల సమయం అంటే కష్టం. రెండు గంటల సమయంలో వరదలు, కరవు పైన చర్చించాలి. నిధుల విడుదలలో ఉదారంగా లేకపోయినా సమయం విషయంలో డిప్యూటి స్పీకర్‌గారు ఉదారంగా ఉండాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మీకిచ్చిన సమయాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి: మాకున్న ప్రాబ్లమ్ ఏమిటంటే, వరదలు, కరవు పైన అరగంట సేపు మా పార్టీకి మాట్లాడడానికి టైం ఇచ్చారు.

MR. DEPUTY SPEAKER: Chandrasekhar Reddy garu, please begin.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి: సార్, నేను ముందు నా బాధని చెప్పుకోకపోతే ఎట్లా? సెప్టెంబరు, 29వ తేదీ మొదలుకొని అక్టోబరు 4వ తేదీ వరకు మన రాష్ట్రాన్ని అనుకోని విధంగా, ఎప్పుడూ రాని విధంగా వర్షాలు, వరదలు వచ్చాయి. అసలే కరవుకు గురయ్యే మహబూబ్‌నగర్ జిల్లా మాది. మహబూబ్‌నగర్ జిల్లాలో

వరదలంటే ఎవరూ నమ్మరు. ఆ రకంగా వరదలు వచ్చాయి. కృష్ణా, తుంగభద్ర రెండు నదులు ఉప్పొంగడం జరిగింది. పై నుండి విపరీతంగా వరదలు రావడం వల్ల మహబూబ్‌నగర్, కర్నూలు రెండు జిల్లాలు కూడా నష్టపోయాయి. అదే విధంగా కృష్ణా నదికి వరదలు రావడం వల్ల, ఒకేసారి పెద్ద ఎత్తున కిందికి నీటిని విడుదల చెయ్యడం వల్ల గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజలు ఈ వరదలలో కష్టపడ్డారు. నల్గొండ జిల్లాలోని కొంత ఏరియాలో వరదల వల్ల తీవ్ర నష్టం జరిగింది. నేను ప్రత్యేకించి వరదలకు కన్‌ఫైన్ అవుతాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారు కూడా వరదలు వచ్చినప్పుడు ఆయా ప్రాంతాలను సందర్శించారు. నేను కొన్ని అంశాలను వారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ వరదల గురించి మంత్రి గారు ప్రత్యేకించి ఒక నోట్‌ని ఇచ్చారు. మేము కూడా వివిధ మార్గాల ద్వారా స్వయంగా అనుభవించిన పరిస్థితిని, చూసిన పరిస్థితిపై సంక్షిప్తంగా ఒక నోట్ ప్రిపేర్ చేసుకున్నాము. ఇరవై లక్షలకు పైగా ప్రజలు ఈ వరదల వల్ల కష్టపడ్డారు. దాదాపు నాలుగు లక్షల ముప్పై వేల ఎకరాలలో పంట దెబ్బతింది. నాలుగు లక్షల ముప్పై వేల ఎకరాల పంట దెబ్బతింది, లక్ష ఎకరాల తోటలు పోయాయి. దాదాపు యాభై వేల ఎకరాల భూమిలో ఇసుక మేట వచ్చింది. దాదాపు ముప్పై వేల ఎకరాల ల్యాండ్‌కి ఎరోషన్ వచ్చింది. అంటే, దాని షేప్ మారిపోయింది. వాటర్ ఫ్లో వల్ల, ఇతర కారణాల వల్ల ఎరోషన్ వచ్చింది. వ్యవసాయానికి యోగ్యం కాని విధంగా భూమి తయారయ్యింది. వరదల బీభత్సం తీరును మనం ఒకసారి చూసినట్లయితే .. అది unprecedented. ఎప్పుడూ వినలేదు, చూడలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగైదు నియోజకవర్గాలైన కొల్లాపూర్, వనపర్తి, గద్వాల్, అలంపూర్, మక్తల్ ప్రాంతాలు విపరీతంగా నష్టపోయాయి. అదే విధంగా కర్నూల్ పట్టణమే అనేక రోజుల పాటు నీళ్లలో ఉన్న సందర్భాన్ని మనం చూసాము. ఈ వరదలు రావడానికి మానవ తప్పిదాలు కొన్ని ఉన్నాయి. ఒక వైపు వర్షం వల్ల పెద్దఎత్తున వరదలు వచ్చాయి. కర్నాటక నుండి నీటిని విడుదల చేసే విషయంలో మనకు ముందు సమాచారం ఉందా లేదా, శ్రీశైలం డ్యామ్ నీటి మట్టాన్ని మనం ఎంత పెట్టుకోవాలి, ఆ రోజుకు ఎంత ఉండాలి అనే వివరాల లోకి వెళ్తే, ప్రత్యేకించి శ్రీశైలం జలాశయం అప్పటికే నిండిపోయిన సరే, నీటిని సకాలంలో మనం విడుదల చేయకపోవడం వల్ల మహబూబ్‌నగర్ జిల్లాలోని యాభై ఆరు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ సందర్భంగా ఒక విషయాన్ని మనవి చేస్తున్నారు. ఈ 56 గ్రామాలు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా పునః నిర్మించిన గ్రామాలే. ఇవి రిహేబిలిటేటెడ్ విలేజెస్. శ్రీశైలం ప్రాజెక్టును నిర్మించేటప్పుడు వెయ్యి మెగావాట్ల విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తామని అన్నారు. యాభై ఆరు గ్రామాలు నీట మునిగాయి. అప్పుడు పునరావాసం కల్పించారు. అవే గ్రామాలు మళ్లీ ఇప్పుడు నీట మునిగాయి. అప్పుడేమో ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఖాళీ చేయించింది. ప్రాజెక్టులో నీటి నిలువ ఎక్కువ అవ్వడం వల్ల, పై నుండి నీరు రావడం వల్ల మరోసారి ఆ గ్రామాలు నీట మునిగాయి. వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఏమో కాని వెయ్యి మెగావాట్ల చీకటి ఆ గ్రామాలలోని కుటుంబాలలో ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కర్నూలు జిల్లాకు సంబంధించి ఇరవై, ముప్పై ఎకరాల భూమి ఉన్న రైతులు, అదే విధంగా పెద్ద ఎత్తున వ్యాపారం చేసే వారు వరదల సందర్భంగా ఆహార పొట్లాల కోసం హెలికాప్టర్ వైపు చూసిన పరిస్థితి చాలా బాధ కలిగించే సంఘటన. ఆ సంఘటన చూసిన వారెవరూ కంటతడి పెట్టకుండా ఉండరు. వారం నుండి పది రోజుల పాటు ప్రజానీకం వరదల వల్ల ఇబ్బంది పడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో రాజోలి గ్రామం ఉంది. నాణ్యవంతమైన, కళాత్మకమైన చీరలు ఇక్కడ తయారుచేస్తారు. ఆ గ్రామవాసులు ఇవ్వాళ చినిగిపోయిన దుస్తులతో గుడారాలు వేసుకొని ఉన్నారు. పెద్ద ఎత్తున వరదలు వచ్చాయి. ఇరవై లక్షల మంది డిస్‌ప్లేస్ అయ్యారు. లక్షల ఎకరాల పంట పోయింది, ఇసుక మేటలు వచ్చాయి, తోటలు పోయాయి, చాలా మంది ఇళ్లు కోల్పోయారు. ఈ విధంగా అక్కడి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ యాభై ఆరు గ్రామాలను పునర్నిర్మించవలసిన అవసరం ఉంది. మామూలుగా మనం ఇంటి జాగాకు రెండు, మూడు సెంట్ల స్థలాన్ని ఇస్తాము. పల్లెల్లో వ్యవసాయ కుటుంబాలుంటాయి.

మనం ఇచ్చే ఇంటి జాగా వారికి సరిపోదు. వారికి పశువులు ఉంటాయి. పశు సంపద ఉంటుంది. ఫొడర్ పెట్టుకోడానికి స్థలం కావాలి. ఇంటి జాగాలను ఇచ్చేటప్పుడు ప్రభుత్వం ఈ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. వరదలు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి సెంట్రల్ వాటర్ కమీషన్ వారు మన రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు ఒకటవ తేదీనే తెలిపారు.

ఉ. 11.50

అక్టోబరు ఒకటవ తేదీ ఉదయం ఆరున్నరకే పెద్ద ఎత్తున వరదలు రాబోతున్నాయని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. ఏం జరిగిందన్నది కూడా ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది. ఒకటవ తేదీ ఉదయం ఆరున్నరకి వరదలొస్తున్నాయి, అప్రమత్తం కావాలి, unprecedentedగా పై నుండి వాటర్ వస్తుంది, పెద్ద ఎత్తున వర్షం కురిసింది, పైన నారాయణ్‌పూర్ గాని, అదేవిధంగా ఆల్‌మట్టి నుండి వరద ప్రవాహం రాబోతుందని చెబితే దానికి మన అధికారగణం తీసుకున్న చర్యలేమిటో ఇవాళ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరముంది.

అదేవిధంగా, 2004 సెప్టెంబరు 28 న ప్రభుత్వం ఒక జీఓ ఇచ్చింది. అది జీఓ నెం . 107. ఈ జీఓ ద్వారా 834 అడుగుల నీటిమట్టాన్ని శ్రీశైలం ప్రాజెక్టులో వుంచవలసి వస్తే, Minimum Draw Down Level (MDDL) ను ఈ జీఓ ద్వారా 854 కు పెంచినారు. ఈ జీఓ వల్ల వచ్చిన కాన్సిక్వెన్సెస్, రిపర్‌కషన్స్ ఏమిటి? ఒకసారి ప్రజానీకంలో అనేక రకాల భయాలు గాని, ఆందోళన గాని వున్నాయి. ఇంత పెద్ద ఎత్తున నీటిని నిల్వచేసేటప్పుడు, వాటర్ డిశ్చార్జ్‌కు మనం ఏమాత్రం ఎక్విప్డ్‌గా వున్నాం, మన పరిస్థితి ఏమిటి, అసలక్కడ మనం ఆ షెట్టర్స్ ఓపెన్ చేస్తే ఎంతకాలంలో ఓపెన్ చేయగలుగుతాం, ఎంత వాటర్ పై నుండి వస్తే, డిశ్చార్జ్‌కు మనకున్న ఫెసిలిటీ ఏముందన్నది ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది. నేను ఈ సందర్భంగా, చాలా క్లియర్‌గా ప్రజల్లో వున్న మనోభావాలకు అనుగుణంగా I charge the Government, ఈ 107 జీఓ ద్వారా నిర్లక్ష్యంగా మీరు వ్యవహరించడం వల్ల, ప్రభుత్వ తప్పుడు ఆదేశాల ఫలితంగా సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల పెద్ద ఎత్తున విపత్తు వచ్చిందని చెబుతున్నాను. 56 గ్రామాలు మునిగిపోవడానికి కారణం మన అజాగ్రత్త, నిర్లక్ష్యమేనని ఈ సందర్భంగా సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇవాళ నీటి మట్టం ఒకవైపు అట్లా వుంటే, ప్రజలను బయటకు తీసుకువచ్చే విషయంలో తగు విధంగా వ్యవహరించలేదు. పంటలను ఎట్లాగూ కాపాడుకోలేకపోయాం, జన నష్టాన్ని నివారించే విషయంలో క్రిందిస్థాయిలో పెద్ద ఎత్తున మేమందరం కూడా క్యాంపెయిన్ చేసాము.

వరదలు వచ్చినప్పుడు నేను స్వయంగా వెళ్లాను. 6, 7 గ్రామాల వారికి నచ్చజెప్పి సురక్షిత ప్రాంతాలకు రమ్మని చెప్పి అక్కడి ఎస్.ఇ. గారితో ఫోన్ ద్వారా మాట్లాడి, వరద మట్టం పెరగబోతోంది, ఊర్లు మునిగే ప్రమాదముందని చెబితే నాలుగైదు గ్రామాల వారిని అప్రమత్తం చేసి బయటకు తీసుకువచ్చాము. ఈ తీసుకువచ్చిన వారందరినీ క్యాంపుల్లో పెట్టాము. క్యాంపుల్లో వారం, పది రోజులున్నారు. వారు తిరిగి వారి

గ్రామాలకు వెళితే ప్రభుత్వం నుండి ఏ రకమైన సహాయం అందలేదు. కారణం ఏం చెప్పారంటే – ఇల్లు కూలిపోతేనే బియ్యం, డబ్బులిస్తాము అన్నారు. ఇల్లు కూలిపోతేనే సహాయం దొరుకుతుంది. మీకిస్తామన్న 20 కిలోల బియ్యం గాని, కిరోసిన్ గాని క్యాంపులకు వచ్చిన వారికివ్వలేదనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మాకు వరదలు వస్తే ఒక మంత్రిగారొచ్చారు. పంచాయితీ రాజ్ మంత్రి గారు. మేము ఆయన దగ్గరకి వెళ్లాము. సార్, ఈ క్యాంపులకు వచ్చిన వారు వారం, పదిరోజులున్నారు కనీసం వారికి బియ్యంగాని, కిరోసిన్ గాని ఇవ్వండి అంటే ఆయన అన్నారు – మీరు చాలా రోజుల నుంచి రాజకీయాల్లో వున్నారు, ఆ మాత్రం తెలియకపోతే ఎట్లా? ఇస్తున్నామన్నారు. కాదండీ... ఇవ్వడం లేదని మేమంటే, ఆయన ఆర్డీఓని పిలిచి అడిగితే, లేదండీ.. మేము నిర్ధిష్టంగా ఇల్లు కూలిపోతేనే ఇస్తున్నామని చెబితే – No, No. I am ordering ఇచ్చేయండి అన్నారు. నేనన్నాను రిటన్‌గా ఒక ఆర్డరివ్వండి సార్ అంటే – ఇస్తానండీ, I am the minister, I am the Government అని అన్నారు. రెండు నెలలు దాటిపోయింది, ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఇంతకుముందు ఎప్పుడో వినుంటారు. మర్రి చెన్నారెడ్డి గారు వున్నప్పుడు పబ్లిక్ మీటింగ్‌లో చెప్పినారు జీఓ క్రింద తీసుకోమని. మరి మంత్రులందరి ముందు చెబితే కూడా ఆర్డర్స్ ఇంకా రాలేదు. పంచాయితీరాజ్ మినిస్టర్ గారు లేనట్లున్నారు. ఆయన అన్నారు సార్. అందరి ముందు పెద్దగా నాకు అండర్‌స్టాండింగ్ కూడా లేదన్నట్లుగా చెప్పారు. I am the Minister, I am the Government అన్నారు. I don't know what happened to the Government and what happened to the Minister. ఇప్పటిదాకా ఏమీ రాలేదు సార్ వాళ్లకు. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్యాంపులకు వచ్చిన వాళ్లందరూ కూడా 5 నుండి పది రోజులున్నారు. వాళ్లను నిర్వాసితులుగా తీసుకుని వాళ్లకి ప్రభుత్వం నుండి పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత వుంది. మీరు ఒక జీఓ ఇచ్చారు. అంతకుముందు వారం రోజులు నీళ్లలో ఇల్లు వుంటేనే పరిహారం ఇస్తారనేది ఒక్క రోజుకు కుదించారు. ఫైన్.. కానీ, వారికి సహాయం అందించడంలో, ఈ జీఓను ఇంప్లిమెంట్ చేయడంలో కూడా క్రింది వాళ్లకు సరైన ఆదేశాలందడం లేదనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా కర్నూలులో గాని, మంత్రాలయంలో గాని, ఆలంపూర్‌లో గాని జరిగింది ఏమిటనేది మనం ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. కర్నూలులో అన్ని రోజులపాటు పెద్ద ఎత్తున నీళ్లొచ్చాయి. నీటిని అక్కడ నుంచి తోడిపోయడానికి సరైన వనరులు గాని, సౌకర్యాలు గాని, వసతులు గాని, పరికరాలు గాని, మెన్ గాని, మెటీరియల్ గాని మనం అక్కడ డంప్ చేయలేకపోయామనేది సుస్పష్టం. అదేవిధంగా, అలంపూర్ జోగుళాంబ దేవస్థానం సార్.. శక్తిపీఠం అది. అక్కడ కూడా ఆ దేవాలయానికి నెల రోజులకు పైగా పూజలు కూడా ఇవ్వలేని స్థితిలో దేవాలయం మునిగిపోయింది. దానికి సంబంధించి కూడా నిర్ధిష్టంగా తీసుకున్న చర్యలేమిటో ప్రభుత్వం చెప్పాలి. దానికి తోడు రాజోలు లాంటి గ్రామం. నా నియోజకవర్గంలో చిన్నగుమ్మడం అనే గ్రామం వుంది. ఇప్పటికీ ఇంకా గుట్టమీద వున్నారు వాళ్లు. ఇంకా గుడారాల్లో వున్నారు. వాళ్లకి ప్రభుత్వం నుంచి పక్కా ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఏర్పాట్లు వెంటనే జరగాలి. ఇంటి జాగాలను కూడా పంట చేలల్లో ఇళ్లను నిర్మించుకుంటే, కోర్ట్ యార్డ్, బ్యాక్ యార్డ్, థ్రాషింగ్ ఫ్లోర్, క్యాటిల్ షెడ్లు కోసం ఉద్దేశించిన స్థలాలను కూడా అందులో కేటాయించాల్సిన అవసరముంది. ఇప్పటికీ చీకట్లో వున్నారు సార్. మంత్రి గారు వచ్చినప్పుడు– చీకట్లో వున్నారండీ, పాములు, తేళ్లు మధ్య సహజీవనం చేస్తున్నారు, కష్టంగా వున్నది, ఇబ్బందుల్లో వున్నారంటే – నో, నో, రేపటికల్లా కరెంటు వస్తుంది అన్నారు. ఆ రేపు ఇంకా ఇప్పటికి రాలేదు సార్ మా వూళ్లల్లో. ఆ రేపు ఎప్పటికొస్తుంది? ఇప్పటికీ ఇంకా చీకట్లో వున్నారు. భయంతో, ఆందోళనతో, వణికే చలి సార్ బయట. మరి వాళ్ల పరిస్థితి ఎంత దయనీయంగా వుందో మనం ఆలోచన చేయాలి. ఇళ్ల నిర్మాణానికి

సంబంధించి ప్రభుత్వం ఎప్పుడైనా చర్యలు తీసుకుంటుంది. తప్పనిసరిగా మీరివ్వాలి, ఇచ్చి తీరాలి. కానీ, ఆ లోపల వాళ్లు ఎక్కడుండాలనేది కూడా మనం ఆలోచన చేయాల్సినటువంటి అవసరముంది.

మన పక్కనే కర్నాటక వాళ్లున్నారు. ఆ రాష్ట్రంలో కూడా వరద వచ్చింది. 3 కి.మీ. దూరంలో కర్నూలు జిల్లాకు సంబంధించింది ఒక గ్రామముంది, కర్నాటకకు సంబంధించింది ఒక గ్రామముంది. పక్కపక్కన వున్నాయి. వాళ్లు అందించిన రిలీఫ్ ఎట్లా వుందనేది ఒక్కసారి ఎగ్జామిన్ చేయండని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఇది క్రిటిసిజమ్ క్రింద తీసుకోకండి, పాజిటివ్ సజెషన్ క్రింద తీసుకోండి. ప్రెస్‌లో కూడా వచ్చింది. వాళ్లు షెడ్స్ వేసినారు. మనమేమో ఇక్కడ తడికలు, బొంగులు కొనుక్కోమని జీఓ ఇచ్చినాము. నాకు ఆశ్చర్యం వేసింది సార్. ఒక జీఓ ఇచ్చారు. జీఓ నెం.28, తేదీ. 20.10.2009 న మీరు ఇచ్చారు. దాంట్లో ఏముంది సార్? తడికెలు, బొంగులు కొనమని జీఓలిస్తారా సార్ మీరింకా? ఇళ్ల నిర్మాణం ఎప్పుడు జరగాలి సార్? అప్పటివరకు వీళ్లు తడికెలు, బొంగులు ఆధారంగా వుండాలా సార్? ఆ పక్కన కర్నాటక వాళ్లేమో ఇనుప రేకులతో షెడ్స్ వేసారు. సేమ్ అక్కడ కూడా రాష్ట్ర ప్రభుత్వం, ఇక్కడ మన ప్రభుత్వం వుంది, కేంద్రంలో మీరు ప్రభుత్వంలో వున్నారు, మీ మాటుంది, మీ పలుకుబడి వుంది. మరి నిధులు అక్కడి నుంచి వస్తాయి, ఈ లోపల మనం అందించే సాయం చూస్తే, మూడు కిలోమీటర్ల దూరంలో వున్న కర్నాటకలో ఏ రకంగా పునరావాసం వుంది ? మన జిల్లాలో ఏ రకంగా పునరావాసం వుంది? మీరు ఇచ్చిన జీఓ నెం. 28 ఏమైనా సహేతుకంగా వుందా సార్? మా జిల్లాలో మరింత ఆశ్చర్యం. మేము పట్టుపట్టి మొన్న జిల్లాపరిషత్ జనరల్ బాడీ మీటింగ్ పెట్టించాం. దాంట్లో మాకు ఒక నోటిచ్చారు. తడికలు, బొంగుల కోసమని టెండర్లు పిలిచారు. అవి డిసైడ్ కావాలి. టెండర్లు డిసైడ్ అయిన తరువాత వారికందజేయాలి. దీన్ని ప్రభుత్వంలో ఎవరన్నా ఆలోచించేవారున్నారా, ఆదేశాలిచ్చేవారున్నారా, అమలు చేసేవారున్నారా అని ఈ రోజు నిర్వాసితులు అడుగుతున్నారు. దయచేసి ప్రభుత్వం స్పందించాల్సిన అవసరముంది.

సార్, ఇల్లంటే ఒక్కరోజులో పూర్తవ్వదు. నేను కూడా ఒప్పుకోగలను. అద్భుతాలు ఎవరూ చేయలేరు. రెండు నెలల్లో, మూడు నెలల్లో మీరు చేయలేకపోవచ్చు. కానీ, అప్పటిదాకా వాళ్లకు తాత్కాలిక పునరావాసమో, తాత్కాలిక నివాసానికో ఏ రకంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నది కూడా ఒక్కసారి సమీక్ష చేయవలసిన అవసరముంది. అందుకే నేను తమరి ద్వారా అడుగుతున్నాను. కర్నాటక ప్రభుత్వంలో జరుగుతున్న, వాళ్లు తీసుకుంటున్న సహాయక చర్యలను ఎగ్జాంపుల్‌గా తీసుకోమని నేను కోరుతున్నాను. అక్కడ షెడ్స్ వేసారు. ప్రతి షెడ్‌కు కరెంటు సౌకర్యం కల్పించారు. ప్రతి షెడ్డుకు మంచినీటి ఏర్పాట్లు చేసారు. మనం ఇప్పటిదాకా ఏం చేయలేకపోయినాం. ఎందుకు సార్? ఒకవైపు ప్రకృతిశాపం, పాలకుల శాపం, అధికారుల నిర్లక్ష్యం వెరసి ఇవాళ నిర్వాసితుల గోడు వినేవాళ్లెవరు సార్? నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని మనస్సుపెట్టి ఆలోచన చేయమని కోరుతున్నాను. ప్రధానమంత్రి గారొచ్చారు, ఏరియల్ సర్వే అయిపోయింది. ముఖ్యమంత్రి గారొచ్చారు, ఆలంపూర్‌లో దిగారు. జనార్ధన్‌రెడ్డి గారి నాయకత్వంలో మా జిల్లాలోని ఎమ్మెల్యేలందరం మంత్రుల కంటే ముందుగా హెలిప్యాడ్ దగ్గరకు పోయి ఆతృతగా, ఆవేదనగా విజ్ఞాపన పత్రం ఇచ్చాము. ఇప్పటిదాకా ఏం జరగలేదు. మేము అడుగుతున్నాము. మీరేదో, ఏడు వేలో, ఎనిమిది వేలో పడిపోయిన ఇంటికి ఇచ్చినాము అయిపోయిందనుకుంటున్నారు. 20 కిలోల బియ్యం పడిపోయిన ఇంటికిచ్చినాము సరిపోయిందని అనుకుంటున్నారు. ఆ కూలిపోయిన ఇళ్ల డెబ్రీస్‌ను తొలగించడానికి కూడా మనమిచ్చిన డబ్బు సరిపోలేదనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

సార్, అదేవిధంగా ప్రభుత్వం కొన్ని జీఓలిచ్చింది. జీఓ నెం. 24. దీంట్లో ఇంట్రస్టింగ్‌గా ఒకటిచ్చారు. కోడి చనిపోతే రూ. 30 పరిహారం. అది పది కోళ్లకు పరిమితం. మూడు వందలకు మించి ఇవ్వడానికి లేదు. పౌల్ట్రీ షెడ్డు పోయినవాడు రూ. 300 కోసం మన దగ్గరకు వస్తాడా? కొంచెం రీజనబుల్‌గా ఆలోచన చేయండని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా పామాయిల్ గాని, షుగర్ గాని, దాల్ గాని, టీ పౌడర్ గాని ఇస్తామని చెప్పి జీఓ నెం. 26 ఇచ్చారు. ఇప్పటికీ అందిందా, లేదా అనేది ఒక్కసారి సమీక్ష చేయండని నేను కోరుతున్నాను. దీంట్లో రైసు, కిరోసిన్ మాత్రం నిర్వాసితులకు అందింది, మిగిలిన ఆ క్రింది ఐటెమ్స్ ఏవీ అందలేదనేది చాలా చోట్ల మేమందుకుంటున్న ఫిర్యాదులు. ఈ జీఓ 26 గురించి దయచేసి విచారణ చేయమని కోరుతున్నాను. అదేవిధంగా, జీఓ 272 ఇచ్చారు. దీని ప్రకారం ఇళ్లు కోల్పోయిన వాళ్లకు, పార్షియల్లీ కూలిపోతే రూ. 4 వేలు, లేకపోతే రూ. 8 వేలు ఇచ్చారు. నేను అడుగుతున్నాను. మీరు ఎన్యూమరేషన్‌కు పంపినప్పుడు ఇళ్లలోకి నీళ్లు వచ్చినా ఆ ఇళ్లు పడిపోలేదు. ఇవాళ వారం రోజులు నీళ్లలో వున్నాయి గనుక, పది రోజులు నీళ్లలో వున్నాయి గనుక ఆ ఇళ్లన్నీ కూడా పునాదులు లూజైపోయి ఇవాళ పడిపోయిన పరిస్థితులున్నాయి. వాళ్లను తిరిగి ఎన్యూమరేట్ చేయాల్సిన అవసరం వుందనేది కూడా ప్రభుత్వానికి నా అభ్యర్థన. మన అధికారులు వెళ్లినప్పుడు, ఇళ్లు పడిపోలేదు మాకు బాగానే కనిపించిందని అంటున్నారు. వాస్తవంగా వారం రోజులు, పది రోజులు, నెల రోజుల తరువాత అసలు రూపు బయటకు వచ్చింది. పునాదులు కదిలిపోయాయి. నీళ్లలో ఎక్కువ రోజులు పునాదులు వున్నాయి గనుక ఇళ్లు పడిపోయాయి. మరొక్కసారి దీన్ని విచారణ చేయాల్సిన అవసరముందని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ, మీరిచ్చిన జీఓ నెం. 272 ను ఇంప్లిమెంట్ చేయడానికి అధికారులకు మరొక్కసారి సరైన ఆదేశాలిమ్మని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

మ.12.00

అదేవిధంగా జీఓ నెం.1124 సార్, ఇది 19.09.2007న ఇచ్చారు. దీని ప్రకారం వరి పంట నష్టపోతే హెక్టారుకు రూ.4500 అన్నారు అంటే రూ.1800 వస్తుంది. ఇసుక మేటలు వేస్తే, హెక్టారుకు రూ.6 వేలు అన్నారు. అదేవిధంగా తోటలు పోతే హెక్టారుకు రూ.9 వేలు. మీరు అనవచ్చు, మంత్రిగారు చాలా ట్యాకిటీవ్ సార్. మీరున్నప్పుడు ఇంతిచ్చారు, అంతకుముందు ఎంతిచ్చారనే లెక్కలు కాదు ముఖ్యం. అప్పట్లో ఇల్లు కట్టినప్పుడు సిమెంట్ ధర ఎంతుండే, స్టీల్ ధర ఎంతుడే, ఇటుక ధర ఎంతుండే, ఇసుక ధర ఎంతుండే, రాయి ధర ఎంతుండే, కట్టేవాళ్ల కూలి ఏ విధంగా ఉండేది, మన బడ్జెట్ ఎంత ఉండేది వాటన్నింటినీ కూడా లెక్కలేయాల్సిన అవసరముంది. మీరిచ్చిన దానికంటే మేం ఇంతిచ్చామని సంతృప్తి పడితే, మీరు మమ్ములను ఫెయిత్‌ఫుల్‌గా ఫాలో అవుతున్నట్లు మేం భావించాలి. మీరు మాకంటే అద్భుతాలు చేస్తామని, మాకంటే చాలా బ్రంహ్మాండమైన కార్యక్రమాలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వాళ్లు మీరు. మమ్మల్ని ఇంకా బెంచ్ మార్క్‌గా కంపేర్ చేస్తారా.. ఇప్పుడు నిర్వాసితులు మేమెంత చేశాము, మీరెంత చేశారని చూడటం లేదు. రాష్ట్ర ప్రభుత్వమే గొప్పగా చెప్పుకుంది, లక్ష కోట్ల బడ్జెటని. నిర్వాసితులకి ఇంటి వాకిలి దగ్గరే అన్నీ అందజేస్తామన్నారు. నేను ఇప్పటికీ అడుగుతున్నాను. పునరావాసంలో మీరు తీసుకున్న చర్యలు కంటితుడుపు చర్యలగానే ఉన్నాయి. నిర్దిష్టమైన ఒక ప్రణాళికాబద్ధమైన సహకారంగాని, సహాయంగాని ఇప్పటికీ బాధితులకు అందలేదన్నది నేను ఈ ప్రభుత్వం మీద పెడుతున్న ప్రధానమైన చార్జ్ సార్.. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. క్రిందిస్థాయి అధికారులకు సరైన రీతిలో ఆదేశాలివ్వాల్సిన అవసరం ఉందని నేను కోరుతున్నాను.

అదేవిధంగా, జిఓనెం.1124ను కూడా మరొకసారి సమీక్ష చేయండి. వ్యవసాయ శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. సార్.. మీరు కూడా మా జిల్లాకు రెండు సార్లు వస్తానంటే, మీ పర్యటన ఉందని మేము గెస్ట్ హౌస్‌లో ఎదురు చూస్తే, చివరి క్షణంలో అనివార్య కారణాల వలన మీ పర్యటన రద్దయ్యింది. అయితే, ఒక ఎకరం వరి నాటు వేయడానికి ఎంత ఖర్చవుతుందో కూడా మనం చూడాలి. కనీసం దుక్కి దున్నడానికి ఒక ట్రాక్టర్‌ని ఎంగేజ్ చేస్తే ఒక ఎకరానికి రూ.2 వేలు తీసుకుంటున్నారు. మరి నాటు వేయడానికి, కలుపు తీయడానికి, అడుగుపిండి, యూరియ, పురుగు మందులు, ఇలా రకరకాలుగా పెట్టుబడులు ఒక ఎకరానికి రూ.12 నుండి రూ.15 వేల వరకు ఖర్చవుతుంది. ఈ సంవత్సరం రైతులు పెట్టుబడులు బాగా పెట్టారు. ఏదైనా రాబడి వస్తుందని ఎదురు చూస్తూవుండే సమయంలో వరద ముంచెత్తింది. పెట్టాల్సినంత పెట్టుబడిని పెట్టారు, ఈ దశలో పంట వరదముంపుకు గురైయ్యింది. వాళ్లకు మనం ఇస్తున్న సహాయం, రైతును మరొకసారి వ్యవసాయం చేయమంటున్నామా, వ్యవసాయానికి అది సాధ్యమవుతుందా. " వ్యవసాయంలో ఏముంది సార్ – వ్యయమే తప్ప సహాయమే లేదని ఇవ్వాళ రైతులలో ఆందోళన ఉన్నది" . దాని నుంచి ఏ విధంగానూ రాబడి లేదు. భూమిని నమ్ముకున్నారు సార్, మీరు కొంచెం మనస్సు పెట్టి, కంపేరిజన్లు కాకుండా, ఆ మాటకొస్తే, ప్రక్కన కర్ణాటకలో కూడా సందర్భాన్ని బట్టి, నష్టతీవ్రతను బట్టి రూ.15 వందల నుండి రూ.16 వేల వరకు ఇస్తున్నట్లు వార్తలో ఉంది. ప్రక్కన వాళ్లు ఎట్లా చేయగలగుతున్నారనేది కూడా మనం చూడాలి. మరి వాళ్లేదైనా ప్రత్యేకంగా గ్రాంటు ఇస్తున్నారా, ఎక్కువ సబ్సిడీ ఇస్తున్నారా, ఏ విధంగా చేయగలుగుతున్నారనేది కూడా ఒక్కసారి చూడండని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా, ఈనాడు పెద్దఎత్తున ఇసుక మేటలు వేసిన భూములున్నాయి. ఇసుక మేటలు వేసిన భూములకు మనం ఆఫర్ చేస్తున్నది రూ.6 వేలు. ఇప్పటికీ చాలచోట్ల, వ్యవసాయ మంత్రిగారూ.. సార్.. మీరు అనంతపురం వెళ్లేటప్పుడు మహబూబ్ నగర్ జిల్లా నుండి వెళ్తారు. రంగాపూర్, పెబ్బేర్ దగ్గర బ్రిడ్జ్ ప్రక్కనే పొలం ఉంది, దూరం నడవాల్సిన అవసరం లేదు. అక్కడ చూస్తే, ఆరు ఫీట్లు, ఏడు ఫీట్లు ఇసుక మేటలు వేసుంది. ఈ రూ.6 వేలతో ఒక్క హెక్టార్‌లో ఇసుక మేటను తీయడం సాధ్యమేనా, అక్కడే ఆ ప్రక్కనే తోటలు కూడా ఉన్నాయి. ఒక హెక్టారుకు రూ.9 వేలు అంటున్నారు. ఒక్క ఎకరం చీనితోట పెట్టడానికి అనంతపురం జిల్లాలో కూడా పెద్దఎత్తున తోటలు పెడతారు. మీరు స్వయంగా వ్యవసాయం చేశామంటున్నారు. ఒక మూడు సంవత్సరాల తోటకు రూ.30 నుంచి రూ.50 వేల వ్యయం అవుతుందా లేదా మీరు చెప్పండి. మనం ఆఫర్ చేస్తున్న సహాయం ఎంత సార్? హెక్టారుకు రూ.9 వేలు అంటే ఎకరానికి రూ.3,800 వరకు వస్తుంది. దీని వల్ల రైతు తిరిగి చేసుకోగలుగుతాడా? ఆ పెట్టిన మొక్కల్ని తొలగించడానికి ఎంత ఖర్చవుతుంది? తిరిగి అతడు వ్యవసాయం చేయగలుగుతాడా? ఈరోజు వ్యవసాయదారుడికి ఏదైనా సహాయం చేయాలంటే మనం చాలా బాధపడుతున్నాం. అదే పెద్దపెద్ద కంపెనీల వాళ్లు, పెద్ద ఇండస్ట్రీల పేర్ల మీద, వేల కోట్ల రూపాయలు తీసుకొని, ఎన్.పి.ఏస్ అంటారు, నాన్ ప్రొడక్టీవ్ అసెట్స్ ఈజీగా తొలగించేస్తారు. నేను పార్లమెంటులో కూడా రెయిజ్ చేశాను. ఎన్.పి.ఎస్ అగ్రికల్చర్ లోన్స్‌కి ఎంత మందికి అవుట్ స్టాండింగ్ లోన్స్ ఉన్నాయి, ఇండస్ట్రియలిస్ట్‌లవి ఎంతమందివి ఉన్నాయో చూస్తే, ఉదారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వేత్తల పట్ల ఒక్క పైసా పెట్టుబడి పెట్టని వ్యక్తికేమో ఉదారంగా ఎన్.పి.ఎస్‌లను కన్సిడర్ చేస్తారు. వ్యవసాయానికొచ్చేసరికి చాలా ఆలోచించి ఖర్చుపెడుతున్నాం. అసలు మనందరినీ నిలబెట్టిందిగాని, మనకు భోజనం పెడుతున్నదిగాని వ్యవసాయదారుడు. అతని పట్ల ఎందుకు ఈ వివక్షతను మనం చూపిస్తున్నామనేది మనం సమీక్ష చేసుకోవాల్సిన అవసరమున్నది. నేను అందుకే అంటున్నాను. ఒక ఎకరం వరి పంట వేయడానికి రూ.12 నుండి రూ.15 వేల పెట్టుబడి అవుతుంది. మీరిస్తామన్న రూ.1800 సరిపోదు. దయచేసి రీజనబుల్‌గా

ఆలోచించి కనీసం ఎకరానికి రూ.10 వేలైనా ఇస్తే తప్ప అతను తిరిగి వ్యవసాయం చేసుకోలేడు. ఇసుక మేటలను తొలగించడానికి కనీసం ఒక రూ.10 వేలు ఒక ఎకరానికి ఇవ్వకపోతే, అతను వ్యవసాయం చేయలేడు. అదేవిధంగా, తోటలకు సంబంధించి కూడా నిర్దిష్టమైన సహాయం అందించాల్సిన అవసరమున్నది.

మత్స్యకారులు సార్.. ఈ కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న వాళ్లు, అదేవిధంగా, శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేపలు పట్టే వాళ్లు, పెద్దఎత్తున వాళ్ల వలలను, పుట్టీలను అన్నీ పోగొట్టుకున్నారు. మనం రూ.2500 ఒక వలకు ఆఫర్ చేస్తున్నాం. అది కూడా ఎన్యూమరేషన్ లైసెన్స్ ఉన్నవాళ్లకే ఇస్తామంటున్నాం.

శ్రీ కె.పార్థసారథి (పశుసంవర్ధనశాఖమంత్రి)ః లైసెన్స్ లేని వాళ్లకు కూడా ఇచ్చారు సార్.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ః నేను మీ దగ్గరకు పంపిస్తాను సార్, ఎందుకంటే మా దగ్గర ఇవ్వలేదు. నేను ఊర్లలో పంచాను. నా నియోజకవర్గంలో 333 మందికి పంచేటప్పుడు నేను దగ్గరున్నాను. చాలా మంది అప్లికేషన్లను తీసుకొని వస్తే, అక్కడున్న అధికారి చెప్పారు. నిజంగానే మంత్రిగారు ఆ విధంగా లైసెన్స్ లేని వాళ్లందరినీ ఊర్లో ధ్రువీకరించి ఇస్తారంటే, I will be thankful to you, Sir. లైసెన్స్ లేని వాళ్లకి కచ్చితంగా ఇవ్వడం లేదు. మొత్తం 13 గ్రామాలకుగాను 333 మందికి మేం పంచాం. లైసెన్స్‌ల గురించి పల్లెటూళ్లలో అంత ఎవేర్‌నెస్ ఉండదు. చేపలు పట్టే వృత్తివాడు, ఆ కులంలో జీవించినవాడు, ఆ వృత్తి మీద జీవిస్తున్న కుటుంబాల వాళ్లు లైసెన్స్ ఉంటేనే చెరువులోకి దిగాలనేది, చాలా మందికి తెలియదు. మాది మహబూబ్ నగర్ జిల్లా సార్.. మీది (శ్రీ కె.పార్థసారథి గారిని ఉద్దేశించి) కొంచెం అడ్వాన్స్డ్ జిల్లా గనుక మీకు తెలిస్తే తెలుస్తుందేమో గాని, మా వాళ్లకు మాత్రం నిజంగా తెలియదు సార్. దయచేసి ఈ లైసెన్స్ ఉన్నవాళ్లకే ఇస్తామనే రూల్ ఏదైతే మీరు పెట్టారో, ఫైన్ (చాలా మంచిది), ఎందుకంటే ఎవరంటే వాళ్లు పేర్లు రాయించే అవకాశం ఉందనేది ప్రభుత్వం యొక్క ఆలోచనై ఉంటే ఉండవచ్చును. కాని, లైసెన్స్ లేని వాళ్ల విషయంలో ఆ ఊరిలో ఎంక్వయిరీ చేయించండి. ఆ ఊరిలో ఎంక్వయిరీ చేయించి, ఆ గ్రామ సెక్రటరీగాని, ఆ గ్రామ పంచాయితీవాళ్లుగాని ధ్రువీకరిస్తే, వాళ్లకు సహాయం అందించడానికి ముందుకు రమ్మని నేను కోరుతున్నాను. ఒక వల కొనాలంటే రూ.2500 సరిపోదు. అదేవిధంగా, రూ.5 వేలకు పుట్టీ తయారు కాదు. తిరిగి అతడు ఆ వృత్తిలోకి పోవాలంటే, అతనికయ్యే వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని సహాయం చేయమని నేను కోరుతున్నాను.

ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు రూ.1000 కోట్లు వస్తున్నాయని చెప్పి వెళ్లారు. తరువాత మీరిచ్చిన నోట్‌లో రూ.500 కోట్లు వచ్చినట్లుగా చెప్పారు. మీరు పెట్టిన ఖర్చు మొత్తం రూ.700 కోట్లు అంటున్నారు. అంటే కేంద్రం ఇచ్చిన రూ.500 కోట్లు గాక మీరు రూ.200 కోట్లు ఖర్చుపెట్టినట్లుగా మనం అర్థంచేసుకోవాలి. కేంద్రప్రభుత్వం ఇట్లాటి విపత్తుల సందర్భంలో ఉదారంగా సహాయం చేయడానికి వాళ్లకు అవకాశాలున్నాయి, వనరులున్నాయి. మీరు ప్రిపేలవ్వండి. అవసరమైతే మన శాసనసభ ఫీలింగ్ ఇదని, మన శాసనసభ ద్వారా రిక్వెస్ట్ చేద్దాం. తప్పకుండా, అవసరమైతే ఒక అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లైనా సరే, సహాయాన్ని అందించడంలో వెనుకంజ వేయవద్దని చెప్పి, ఉదారంగా సహాయం చేయమని, కేంద్రప్రభుత్వాన్ని కోరాల్సిన అవసరమున్నది.

అదేవిధంగా, డ్వాక్రా మహిళలున్నారు. పెద్దఎత్తున మహిళా సంఘాలకు రకరకాల రుణాలని చెప్పి, వాళ్లను ప్రోత్సహించి రుణాలు తీసుకునేలా చేశారు. ఆ తీసుకున్న రుణాలను వాళ్లు పెట్టుబడులుగా పెట్టినారు. వ్యవసాయానికి కొన్ని రుణాలు, పాడిపశువులకు కొన్ని రుణాలు, రకరకాలుగా మహిళా సంఘాల వాళ్లు ఇచ్చారు.

తిరిగి వాళ్లు కట్టలేని స్థితిలో, మహిళా సంఘాలన్నీ కూడా డిఫంక్ట్ అయిపోయిన పరిస్థితి ఉన్నది. వాళ్లిప్పుడు ఎందుకు కూర్చుంటున్నారంటే, అప్పు పెరిగిపోయింది, తిరిగి కట్టలేమని, సామూహికంగా కూర్చొని కన్నీళ్లు కార్చడానికి ఇప్పుడు సమావేశాలు పెట్టుకుంటున్నారు గాని, ట్ర్యాన్సాక్షన్ జరగడం లేదు. వాళ్ల మధ్య చర్చలు జరగడం లేదు. చర్చ ఎంత సేపు ఎమ్మెల్యేపోయి అసెంబ్లీలో మాట్లాడతాడా రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చేస్తుందా, ఎంపీల దగ్గరకు పోదామా, ప్రభుత్వం ఏమైనా ఇస్తుందా అని, ఆ విధమైన చర్చలను చేసుకుంటున్నారు. ఎందుకంటే వాళ్ల దగ్గర డబ్బులు లేవు. రుణాల పేరు మీద ఇటు వచ్చిన డబ్బంతా, తీసుకున్న అప్పులన్నీ కూడా, వాళ్లు రకరకాలుగా సభ్యుల మధ్యన ఇచ్చిన డబ్బును ఈ వరద ముంచెత్తింది. కృష్ణమ్మ తల్లి మొత్తాన్ని తీసుకుపోయింది. మరి ఆ మహిళా సంఘాలు పునరుజ్జీవనాన్ని పొందాలంటే, ఆర్థిక సహాయం చేయడంతోబాటు తీసుకున్న రుణాలను మాఫీ చేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని, కేంద్రాన్ని ఒప్పించాలని చెప్పి నేను కోరుతున్నాను.

అదేవిధంగా, విద్యార్థుల విషయంలో కూడా, ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలకు ఫీజులు లేవు. కాని ప్రైవేటు కళాశాలలను మనమే ప్రోత్సహించాం. నిజంగానే ఈరోజు పిల్లలు కార్పొరేట్ హోర్‌లో కొట్టుకుపోతున్నారు. పిల్లల తల్లిదండ్రులు అప్పులు చేసైనాసరే మంచి కళాశాలల్లో చదివించాలి అంటున్నారు. మరి ఆ కార్పొరేట్ కళాశాలల హోర్‌లో కొట్టుకుపోయిన విద్యార్థులు రెండవ సంవత్సరం ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. ఎందుకంటే వరద ముంచెత్తింది. తల్లిదండ్రులంటున్నారూ.. మొదటి సంత్సరం బాగానేవుండె, పంటలుండే ఎదో పంపించాము, ఇక లాభంలేదు నీవు కూడా రా.. అందరం కలిసి ఇసుక మేటలు తొలగించుకుందాం.. లేకపోతే ఆ కూలిపోయిన ఇంటిది ఆ డెబ్రీస్ తొలగించుదామని, పిల్లల్ని కూడా చదువులు మాన్పించే పరిస్థితి వచ్చింది. మీరు వారి మీద నియంత్రణ తెస్తారా, మీరు రియింబర్స్ చేస్తారా, వరద తాకిడికి గురైన కుటుంబాల పిల్లలుగా ఉండి, ప్రయివేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు మాఫీ చేయించడానికి మీరు ఆలోచన చేయాలని కూడా ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.10

అదే విధంగా వరదలలో పెద్దయెత్తున రోడ్లు కొట్టుకుపోయాయి, చెరువులు, కుంటలు తెగిపోయాయి. ఎలక్ట్రిసిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్ మొత్తం పోయాయి. మా మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు, అయిదు నియోజక వర్గాలలో ఎక్కువ effect అయితే అందులో ఇద్దరు మంత్రుల నియోజక వర్గాలు ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు గాని, పోల్స్ గాని యుద్ధప్రాతిపదికన ఇచ్చి పవర్‌ను రెస్టోర్ చేయాల్సిన అవసరం ఉన్నది. తాత్కాలికంగా కనెక్షన్లు ఇచ్చారు కాని వ్యవసాయం చేసుకోవడానికి అవసరమైన రీతిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను తిరిగి క్రియేట్ చేయాల్సిన అవసరమున్నది. దీని గురించి ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచన చేయాలి.

అదే విధంగా రోడ్ల మరమ్మత్తులకు డబ్బులు వస్తే అందులో వివక్షత చూపెడుతూ పాడైన రోడ్లను కాకుండా ఏదో పలుకుబడి ఉన్న గ్రామాలకు రోడ్లను వేయడం మాత్రం సమంజసంగా లేదు. వాస్తవంగా వరదకు effect అయిన రోడ్లను గాని ఆ ప్రాంతాలను గాని దృష్టిలో పెట్టుకుని నిధులను మనం అలోకేటే చేయాలి. వరద సహాయానికి వచ్చిన నిధులను సైతం పలుకుబడి కలిగిన పెద్దలు తీసుకుపోతున్నారన్న అపవాదం మీకూ వద్దు, ప్రజా ప్రతినిధులుగా మాకూ వద్దు. దయచేసి దీంట్లో రీజనబుల్‌గా వ్యవహరించమని,

దీనికి సంబంధించి అవసరమైతే మరిన్ని నిధులనిచ్చి మీ నియోజక వర్గాలు బాగు చేసుకోండి కాని వరద ప్రాంతాలలో కూడా ఎక్కువ నిధులను ఖర్చు పెట్టి రోడ్లను రెస్టోర్ చేయడానికి చర్యలు తీసుకోమని నేను కోరుతున్నాను.

అంతే కాకుండా మా వనపర్తి మునిసిపాలిటీలో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వున్నది. అకస్మాత్తుగా వరద రావడం వల్ల మొత్తం షాపులన్నీ మునిగిపోయాయి. ఈ రకంగా షాపులు మునిగిపోయి నష్టపోయిన వారికి వరద సహాయార్థం గురించి ప్రభుత్వం నుంచి వచ్చిన జి.ఓ ప్రకారం రూ.2000/- పరిహారం ఇవ్వడం చూస్తే వారిందరికీ చాలా ఆశ్చర్యం వేసింది. రూ.2000/- petty vendor గా తీసుకొని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో బిజినెస్ చేసుకోవాలనుకుంటున్న నిరుద్యోగ యువకులు అప్పులు తీసుకున్న వారు ఇవ్వాళ బిజినెస్ షాపులు పెట్టుకున్నారు. అవన్నీ నీట మునిగాయి, నీట మునిగిన షాపులను రెవెన్యూ వారు, మునిసిపాలిటీ వారు సర్టిఫై చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆలంపూర్‌కు వస్తే నేను అక్కడ ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాను. అయినా ఇప్పటివరకు వారికి ఎటువంటి సహాయం అందని పరిస్థితి. నష్టపరిహారం క్రింద ఇచ్చే రూ.2000/- తీసుకోవడానికి వారు మన దగ్గరకు రావడానికే అది ఖర్చవుతుందని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడింది.

నిరుద్యోగులైన యువకులు అనేకమైన బ్యాంకుల నుండి అప్పులు చేసి షాపులు పెట్టి చిన్న చిన్న బిజినెస్‌లు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం ఇచ్చే రూ.2000/- నష్టపరిహారం ఏ మూలకు సరిపోదు. అదే విధంగా కర్నూల్ జిల్లా గురించి ప్రభాకర్‌గారు వివరాలు చెబుతారు. అక్కడ కూడా పెద్దయెత్తున ప్రజలు నష్టపోయారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న షాపుల వాళ్లు సంపూర్ణంగా నష్టపోయారు. వాళ్లందరు తిరిగి వ్యాపారం చేసుకుంటూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేటందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని DRDL ద్వారా ఇప్పిస్తుందా, ప్రభుత్వం ఇస్తుందా లేక బ్యాంకులకు చెబుతుందా అనేది ఆలోచించి వాళ్లకు సహాయపడకపోతే వాళ్లందరు నిరుద్యోగంతో నిస్పృహతో ఉండి ఏం చేయలేక ప్రభుత్వం వైపు చాలా దీనంగా చూస్తున్న పరిస్థితిని ప్రభుత్వం మనసు పెట్టి చూడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా కృష్ణా జిల్లాలో గాని, గుంటూరు జిల్లాలో గాని కరకట్టలన్నీ వీక్ అయిపోయాయి. వాటన్నింటిని పెద్దయెత్తున రెస్టోర్ చేయాల్సిన అవసరమున్నది ఈ సందర్భంగా కోరుతున్నాను. అదే విధంగా ఏయే గ్రామాలలో నిర్వాసితులున్నారో 56 గ్రామాలు ప్రత్యేకించి లోతట్టు ప్రాంతాలుగా వుండి పునరావాస గ్రామాలుగా ఏవైతే ఉన్నాయో వాటిని ఈసారైనా ఎత్తయిన ప్రదేశంలో మరోసారి మునిగిపోకుండా ఉండేటట్లు కట్టించి ఇవ్వాలని రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే ఒకసారి ప్రాజెక్టు కోసం అక్కడి ప్రజలను మనం ఖాళీ చేయించాం, ఈసారి వరద ఖాళీ చేయించింది. మరోసారి వారు ఇబ్బందిపడే శక్తి గాని సమర్థత గాని వారికి లేదు కనుక ఈసారి పునరావాసం ఎత్తయిన ప్రదేశంలో దూరదృష్టితో ఏర్పరచి వరదతో మరోసారి ముంచెత్తకుండా వాళ్లకు పునరావాసం కల్పించాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా కరకట్టల ఎత్తు పెంచాల్సిన అవసరమున్నది. సార్, గుంటూరులో మీరు కూడా అనుభవించే ఉంటారు(డెప్యూటీ స్పీకర్ గారినుద్దేశించి). రేపల్లె గురించి పత్రికలల్లో , టీవీలలో చూశాం. మీరు చెప్పకపోయినా మీ బాధను మేం గుర్తిస్తాం సార్.

డెప్యూటీ స్పీకర్ః- ఏ సభ్యుడు మాట్లాడినా సభ తరఫునుంచే మాట్లాడతారు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః -ప్రజాప్రతినిధిగా ఇక్కడి వచ్చిందే ఎవరికైనా ఇబ్బందులు, బాధలు వుంటే వాటి గురించి చర్చించడానికే. అది మన బాధ్యత. కృష్ణా, గుంటూరు జిల్లాలలో కరకట్టల ఎత్తు పెంచాల్సిన అవసరమున్నది. కరకట్టల ఎత్తు తక్కువగా ఉండటం వల్ల పెద్దయెత్తున ప్రజలు నష్టపోయారు. రేపల్లె ఉదంతాన్ని కూడా మనం ఒక experience గా తీసుకోవాల్సిన అవసరముందని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఇది జాతీయ విపత్తు అని చాలా మంది మాట్లాడటం, కోరడం జరిగింది. జాతీయ విపత్తుగా గుర్తించడానికి ఏం ఇబ్బందులు వచ్చాయో తెలియదు, జాతీయ విపత్తుగా డిక్లేర్ చేస్తే వనగూరే ప్రయోజనాల గురించి మనం ఆలోచన చేస్తే శశీధర్‌రెడ్డి గారు అదృష్టవశాత్తూ ఆయన మన సభలో సభ్యుడిగా ఉన్నాడు. ఆయన నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంటు కమిటీలో కూడా సభ్యుడిగా ఉన్నాడు. కేంద్ర స్థాయిలో క్యాబినెట్ స్థాయిలో ఉన్నట్టుగా నేను నిన్న మొన్ననే పేపర్లో చదివాను. ఆయన చెప్పిందేమంటే వరదలు ఒక్క రాష్ట్రంలో వస్తే కాదు రెండు రాష్ట్రాలలో వస్తేనే జాతీయ విపత్తు క్రిందకు వస్తుందన్నారు. మరి కర్ణాటకలో కూడా ఒకే కాలంలో వచ్చింది కదా? అందువల్ల ఇది జాతీయ విపత్తు క్రిందకు రావాలి.

నేను రెవెన్యూ మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చేదేమిటంటే బీహార్‌లో కోసీ వరదలు వచ్చినప్పుడు 19 లక్షల 50 వేల మంది నిరాశ్రయులైనారు. కర్ణాటక రాష్ట్రంలో గాని మన రాష్ట్రంలో గాని కలిపి మన లెక్కల ప్రకారం ఇరవై లక్షల మంది నిరాశ్రయులైనారు. నేషనల్ కలామిటీ క్రింద డిక్లేర్ చేయడానికి అవసరమైన అన్ని రకాల ఇబ్బందులు మనకు వచ్చాయి. వాళ్లు పెట్టే guidelines గాని conditions గాని comply చేసే స్థితిలో మన రాష్ట్రం వుంది. దీనివల్ల పెద్ద యెత్తున సహాయం గాని సహకారం గాని కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుంది.

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ బృందం వచ్చి వెళ్లిన తర్వాత ఆ బృందం ఏం చూసింది, మనం ఏం అడిగాం, వాళ్లు రిపోర్టు ఏమిచ్చారు, కేంద్ర ప్రభుత్వం మనను ఏమైనా క్లారిఫికేషన్ అడిగిందా అని రెవెన్యూ మినిస్టర్ గారు ఒక డీటైల్డ్ నోట్ ఇచ్చారు, అందులో unfortunately అగ్రికల్చర్ మినిస్టర్ గారు చూసినట్లు లేరు. ప్రభుత్వం చేసిన సహాయం అన్ని శాఖల నుండి ఒక్క అగ్రికల్చర్ గురించి స్టాటిస్టిక్స్ వ్రాయలేదు, ఒక్క sentence కూడా చెప్పలేదు. వ్యవసాయంలో నష్టపోయిన వారికి ఏం సహాయం చేస్తున్నారనేది ఎక్కడా చెప్పలేదు. మమ్మల్ని గురించి ఇంతకు ముందు మీరు మాలో కో-ఆర్డినేషన్ సరిగా లేదన్నారు. నేననుకుంటున్నదేమిటంటే మీరు కూడా క్యాబినెట్‌లో మాట్లాడుకునే నోట్ పెట్టి ఉంటారు. రైతుల గురించి, వ్యవసాయం గురించి ఏం సహాయం చేస్తామన్నది ఒక్క sentence కూడా ఇందులో లేకపోవడం కో-ఆర్డినేషన్ లోపమని నేను అనను గాని ఒకసారి సమీక్ష చేసుకోమని నేను ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నాను.

అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తే ప్రత్యేకించి ఆలంపూర్ ఒక వైపైతే రాజోళి గ్రామంలో పెద్దయెత్తున చేనేత కార్మికులు నష్టపోయారు. అక్కడి చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరమున్నది. అదే విధంగా పుట్కనూరు గ్రామం. ఫ్లడ్ రెండు రకాలుగా వచ్చింది. ఒకటేమో నెమ్మదిగా నీటి మట్టం పెరిగి నీట మునిగిన గ్రామాలు కొన్ని అయితే రెండవదేమో వరదనే ఊరి మీదకు వచ్చి కొట్టుకుపోయిన గ్రామాలు కొన్ని . పుట్కనూరు, రాజోళి, మజ్జారు ఇంకా కొన్ని గ్రామాల్లో సుంకేశుల తెగడం వలన వరద ఊరి మీదకే వచ్చేసింది.

రక రకాల కారణాల వల్ల నీట మునిగిన గ్రామాలు కొన్ని అయితే, నీటికి కొట్టుకుపోయిన గ్రామాలు కొన్ని ఉన్నాయి. వీటిని కూడా ప్రత్యేకమైన దృష్టితో మనం చూడాల్సిన అవసరమున్నది. వరదలు వచ్చి రెండు నెలలు గడిచింది, రక రకాల కార్యక్రమాలు, ఆందోళనలు బయట జరిగాయి. వీళ్ల గురించి కూడా మనం కొంచెం సమయం కేటాయిద్దాం. వీళ్ల ఆందోళన కూడా మనం అర్థం చేసుకుందాం.

సెప్టెంబర్ 29వ తేదీన మొదలయిన వరదలు అక్టోబర్ నాల్గవ తేదీ వరకు వస్తే మనం ఇవ్వాళ డిసెంబర్ 10వ తేదీన ఉన్నాం. వరదలు వచ్చి రెండు మాసాలు అయిపోయింది. రైతులు వారి పొలాల్లో ఇసుక మేటలు తీయకుండా కనీసం అప్పు చేసి తీద్దామన్నా ప్రభుత్వం తరపు నుంచి ఎవరైనా చూడటానికి వస్తారేమో, ఒకవేళ ఇసుక మేటలు తీస్తే నష్టపరిహారం ప్రభుత్వం నుండి రాదేమోనని వారు అట్లాగే పెట్టుకున్నారు. ఎంత కాలం ఇసుక మేటలు తీయకుండా రైతులు ఈ విధంగా పెట్టుకోవాలి? మీరేమో కనీసం నోట్‌లో కూడా ఇసుక మేటలకు ఇంత నష్టపరిహారం ఇస్తాం, పంట నష్టానికి ఇంత నష్టపరిహారం చెల్లిస్తామని ఎందుకు చెప్పలేదు? కనీసం రిప్లైలోనైనా నష్టపోయిన వారికి మంచి ప్యాకేజీని ఇస్తున్నామని చెబితే మేం చాలా సంతోషిస్తాం. దయచేసి దీని మీద దృష్టి పెట్టమని కోరుతున్నాను.

అయితే ప్రభుత్వ సహాయం అందే దానికంటే ముందే దాతలు పెద్దయెత్తున సహాయం అందించారు ఈ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి. నా నియోజక వర్గం పెబ్బేర్ మండలం నేషనల్ హైవే మీద ఉంటుంది. ఒక ఊరేగింపు వచ్చినట్లుగా లారీలలో పాత దుస్తులు , క్రొత్త దుస్తులు, బియ్యం, పప్పులు, ఉల్లిపాయలు తెచ్చి తాత్కాలికంగా ఉపశమనం కల్గించడానికి అవసరమైన సహాయాలన్ని కూడా చేసి దాతలు పెద్ద యెత్తున సహాయం చేశారు. ప్రతిపక్ష నాయకునిగా చంద్రబాబునాయుడు గారు మా ప్రాంతానికి వచ్చారు. ఎన్.టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పెద్ద యెత్తున బియ్యం, దుస్తులు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో సహా తెచ్చి వారు చేయగలిగింది చేశారు. వారికి కూడా ప్రత్యేకంగా వరద బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నేను ఇవ్వాళ ఉదయం వచ్చేటప్పుడు టీవీలో స్క్రోలింగ్ వస్తున్నదేమంటే ఫలానా సినిమా ఆర్టిస్టులతో మీరు కలిసి భోజనం చేయాలంటే మాకు విరాళం ఇవ్వండని, అది నాకు సంతోషం కల్గించింది. అన్ని రంగాల వారు పెద్దయెత్తున ముందుకు వచ్చి సహాయపడినారు. అన్ని వనరులున్న ప్రభుత్వం కూడా ఉదారంగా సహాయం చేయాల్సిన అవసరముంది. వ్యక్తులకు సంస్థలకు సహాయం చేసినందుకు కృతజ్ఞతలు చెబుతూనే ప్రభుత్వం నిర్లిప్తతతో వుంది అన్న అభిప్రాయం ప్రజల్లో వుంది. నిర్లక్ష్యం అనే పదం నేను వాడటం లేదు. చేయాల్సినంత సహాయం మీరు చేయలేకపోయారు.

దయచేసి, ఇప్పుడైనా వ్యవసాయాన్ని నిలబెట్టడానికి, వ్యవసాయదారులను ఆదుకోవడానికి పంట నష్టం రూ. 10 వేలు ఎకరానికి, ఇసుక మేటలకు ఎకరానికి రూ. 10 వేలు ఇవ్వండి, టోటల్ నష్టపోయిన వారికి కనీసం రూ. 25 వేలు ఎకరానికి ఇవ్వండి. డ్వాక్రా మహిళల ఋణాలు మాఫీ చేయండి. అదే విధంగా ఇండ్ల నిర్మాణానికి కనీసం లక్ష రూపాయలు ఇవ్వండి. కర్ణాటకలో ఒక్క ఇంటికి రూ. 1,25,000/- ఇస్తున్నట్లుగా ఇందులో చూపెట్టారు. అయితే ఎప్పటిలోగా ఈ నష్ట పరిహారం ఇస్తారనేది కూడా మీరు చెప్పాలి.

పెబ్బేరు మండలం నేషనల్ హైవే మీద ఆరు, ఏడు వేల మంది ఆందోళనతో రోడ్డు మీదకు వచ్చారు. వారు బాధతో వచ్చారు కాని ఎవ్వరూ ఆర్గనైజ్ చేసింది కాదు. బాధతో వచ్చి ప్రభుత్వానికి చెప్పుకున్నారు. ప్రభుత్వం దీనిపైన స్పందించాల్సిన అవసరమున్నది. మీకున్న వనరులు అపారం. ప్రభుత్వానికి ప్రజల నుంచి

పన్నుల ద్వారా వచ్చే డబ్బును వరద బాధితుల కోసం వినియోగించండి, అవసరమైతే ఇదొక ప్రత్యేకమైన ప్యాకేజీని పెట్టడానికి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రతిపక్ష పార్టీగా అన్ని పార్టీల సహకారం తీసుకుని మీరు ఏం చేస్తారో చెప్పండి, నిర్దుష్టమైన కార్యాచరణ ఇవ్వాలని చెప్పి వరదలలో నష్టపోయిన వారికి ఉపశమనం కలిగించి పునర్జీవనం కలిగించడానికి, వ్యాపారం, వ్యవసాయం, విద్య మొదలైనవి కొనసాగించడానికి నైతిక స్థైర్యాన్ని, ధైర్యాన్ని, ఆర్థిక సహాయాన్ని అందించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.12.20

శ్రీ చెరకు ముత్యంరెడ్డి(దుబ్బాక): అధ్యక్షా, 5 జిల్లాలో వరదలు, 1068 మండలాలలో కరువు పరిస్థితి ఏర్పడి రాష్ట్రంలో ఆర్థికంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు సోదరులు గౌరవ సభ్యులు చంద్రశేఖరరెడ్డిగారు వరదలపై మాట్లాడడం జరిగింది. నైరుతి రుతుపవనాలు రాక తక్కువ విస్తీర్ణంలో వరి, పప్పు దినుసులు, పెసలు, మినుములు మొత్తానికి మొత్తం , మొక్కజొన్న చెడిపోవడం జరిగింది. కరువు జిల్లాలో దాదాపు 25 శాతం వరి పంట వేయడం జరిగింది. నీరు వుండే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలో సకాలంలో నీళ్లు రాక ఈ సారి చాలా పంటలు దెబ్బతినడం జరిగింది. రైతులకు రుణాలకు సంబంధించి రిషెడ్యూలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా రైతులను కాపాడాలని కోరుకుంటున్నాను. ఉద్యానవన శాఖ నుంచి దాదాపు 5 కోట్ల రూపాయలు 75 శాతం సబ్సిడీ మీద నిధులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా డ్రౌట్ వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డిగారు ఏవిధంగా సబ్సిడీ ఇచ్చారో, ఆ విధంగా పంటలు రానప్పుడు లిఫ్టు ఇరిగేషన్‌తో 100 శాతం, ఎస్.సి., ఎస్.టి.లకు, 90 శాతం చిన్న, సన్నకారు రైతులకు పంటలు పండించే విధానాన్ని కూడా ఎంతపడితే అంత డబ్బు అన్‌లిమిటెడ్‌గా లిఫ్టు ఇరిగేషన్‌కు స్ప్రింకల్సు కూడా ఇవ్వడం జరిగింది. ఎన్ని ఇచ్చినా రైతుల దగ్గర పండించిన పంట చాలా షార్టేజి వుంది, ఆహార కొరత రావడం జరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, రబీ సీజన్ కూడా సబ్సిడీ మీద ఇవి అన్నీ ఇచ్చినా మనం రైతులకు అనుకున్నంత సేవ చేయలేకపోయినాము. కేంద్ర ప్రభుత్వం పంటల సర్వే చేయడం జరిగింది. ఈ సర్వే ప్రకారం రెవిన్యూ మంత్రిగారు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి ఈ రైతులను కాపాడి, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కొంత వర్షాలు పడ్డా పశువుల మేతకు మళ్లీ మార్చి, ఏప్రియల్, మే నెలలో ఇబ్బందికరంగా వుంటుంది. కనుక 128 కోట్ల రూపాయలతో డ్రౌటు ప్రణాళిక చేపట్టబడింది. ఈ ప్రణాళిక తయారు చేయకపోతే ఏప్రియల్,మే నెలలో పశువులు మేత లేక కళేబరాలకు తరలి పోవడం జరుగుతుంది.

మంచినీటి పథకాలు మాత్రం నత్తనడకన నడుస్తున్నాయి. కరువు గురించి మాట్లాడుతున్నప్పుడు మన దగ్గర ఒక్క సభ్యుడు కూడా కరువు గురించి వినేటట్లులేదు. ఎవరి గ్రూపులు వాళ్లకి ఉన్నాయి. ఎవరి మీటింగ్స్ వాళ్లకి వున్నాయి. మన రాష్ట్రంలో కరువువున్నట్లయితే ఈ సబ్‌మీటింగ్‌లు పెట్టవద్దని కోరుతున్నాను. రెవిన్యూ మంత్రిగారిని కొద్దిగా డిస్టర్బ్ చేయకుండా వుండాలి. రెవిన్యూ మంత్రిగారు చాలా అనుభవజ్ఞులు వారు వీటి మీద శ్రద్ధ వహించి మంచి నీటి పథకాలు ప్రారంచిచాలని , రైతులను, పశువులను కాపాడాలని, వీటి అన్నిటి మీద కొంత శ్రద్ధ తీసుకోవాలని రుతున్నాను. రానురాను వచ్చేది గడ్డు రోజులు. డ్రింకింగ్ వాటర్ మంత్రిగారు దయచేసి వినాలి. బోర్లు రిపేరు చేసినాము, హ్యాండ్ పంపులు రిపేరు చేసినాము. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొనివచ్చి శాశ్వతమైన మంచినీటి పథకాలను తయారుచేసి ప్రజలకు అందచేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం, శ్రీమతి సోనియాగాంధి, ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌గారు,ఆత్మహత్యలు

లేకుండా ప్రజలను కాపాడాలని ప్రజలకు పని కల్పించాలని ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టారు. ఉపాధి హామీ పథకంలో చేతివృత్తుల వారికి కూడా ప్రత్యేకంగా ఒక ప్యాకేజి ఇచ్చి వారిని కాపాడాలని కోరుతున్నాను. ఈ పథకంలో లేబర్‌కు పని ఇచ్చినప్పుడు కూడా కొన్ని అవకతవకలు జరిగినాయి. మనకు కావలసిన 10 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించి 1068 మండలలాలో శాశ్వతమైన పనులు చేపట్టి ఇంకా ఎక్కువ బియ్యం ఇచ్చి నిత్యావసర వస్తుల ధరలు తగ్గించాలని కోరుకుంటున్నాను. చేతివృత్తుల వారికి సంబంధించి ప్యాకేజి కూడా పెట్టి కరువు మండలాలలో వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. ఎన్నో సంవత్సారాల నుంచి ఈ అసెంబ్లీలో కరువు గురించి అందరు నిధులు కావాలని అడగడం తప్ప శాశ్వతమైన పథకాలకు ఏ విధంగా చేద్దామని ఏ ఒక్క సభ్యుడు మాట్లాడలేదు. ఎవరి మీటింగ్‌లు వాళ్లకు వున్నాయి. మనం శాశ్వతమైన పథకాలకు ప్రభుత్వా నికి మంచి సూచనలు ఇవ్వాలి, మంచి సూచనలు అన్నిటి కంటే ముఖ్యం . మనకు ఫారెస్టు వున్నది. ఆ ఫారెస్టు గురించి బడ్జెట్ లేదు అంటున్నారు. ఫారెస్టు దినదినం తగ్గిపోతున్నది. సోషల్ ఫారెస్టు గురించి దాదాపు రెండు లక్షల 50 గానుగ మొక్కలు పెడితే వాటికి నీళ్ల పోసేటటువంటి వాళ్లు లేరు. ఎప్పటి దాకా మనం వాటిని కాపాడలేమో ఎప్పటిదాకా వనాలు పెంచలేమో అప్పటి దాకా పర్యావరణ పరిరక్షణ చేయలేము అటవీ భూముల విస్తీర్ణము రోజురోజుకి తరిగిపోతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కావాలి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కావాలి. మేఘమధనానికి డబ్బు ఖర్చు పెట్టకుండా శాశ్వతమైన వనాలు పెంచడానికి, శాశ్వతమైన వనాలు పెంచడా నికి కావలసింది కానుగ మొక్కలు, రోడ్ల ప్రక్కన, వేస్టు ల్యాండ్‌లో ఈ వనాలు పెంచవలసి యున్నది. ఈ వనాలు పెంచకపోవడం మూలంగా ఈ కరువుకాటకాలు వస్తున్నాయి. ఇప్పుడు మనం మొదటి సంవత్సరంలో వున్నాము దయచేసి 3,4 సంవత్సరాలలో చెట్లు నాటే కార్యక్రమం పెట్టాలి. కానుగ మొక్కలు పెడితే ఒక నెల నీరు పోసినట్లయితే 2,3 సంవత్సరాలలోపల మన రాష్ట్రం అంతా హరితాంధ్రప్రదేశ్‌గా మారిపోతుంది. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఏవిధంగా కోరుకున్నారో అ విధంగా జరుగుతుంది.

మ.12.30

అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు కాని, అటవీ శాఖ మంత్రి గాని దానికి ఫండ్స్ కేటాయించి ఈ పర్యావరణ పరిరక్షణను కాపాడినట్లైతే వాతావరణం సమతుల్యం అయి వర్షాలు పడుతాయి. కనుక, ఈ స్కీమ్‌కు మంత్రి గారు ఫండ్స్ ఎక్కువ ఇవ్వాలి. ఈ సంవత్సరమే కాదు, వచ్చే సంవత్సరం ఒక నియోజక వర్గానికి లక్ష మొక్కలు కాదు, కోటి మొక్కలు పెట్టినట్లైతే రాష్ట్రంలో 294 కోట్ల మొక్కలను పెట్టినట్లైతే ఒకే సంవత్సరంలో ఈ పర్యావరణ పరిరక్షణ అయి కరువు రాకుండ కాపాడుకోవచ్చు. కనుక కరువులో వ్యవసాయదారుల రుణాల రీషెడ్యూల్డు చేసి రైతులను, చేతి వృత్తుల వారిని, పశు సంపదను మనం కాపాడుకోవాలి. నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, మాకు వున్నటువంటి అనుభవంలో శాసన సభ్యులు కరువు గురించి, వరదల గురించి ఒకేసారి చర్చించుకునే అవసరం చాలా తక్కువ సందర్భంలో వచ్చి వుంటుందని అనుకుంటున్నాను. అటువంటి దురదృష్టవంతమైన పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో పేద ప్రజలకు, రైతాంగానికి వచ్చిందనే మాట మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా గత అసెంబ్లీ సమావేశంలో చాలా ఎక్కువ సేపు కరువు గురించి చర్చించుకున్నాం. చర్చించుకోవడమే కాదు, దాదాపుగా కేంద్ర ప్రభుత్వాన్ని 10

వేల కోట్ల రూపాయల పైనే మనం ఆర్థిక సహాయం అడగడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం యొక్క బృందం కూడా వచ్చి మీరు పంపించిన అంచనాల కంటే పరిస్థితి మరీ దారుణంగా ఈ రాష్ట్రంలో వుందని చెప్పారు. కాని, ఇప్పటి వరకు కరువు గురించి స్పష్టమైన ప్రకటన కేంద్ర ప్రభుత్వం నుంచి రాకముందే మళ్లీ ఒక ప్రక్క వరదల బారిన మనం పడడం జరిగింది. రాష్ట్రం అంత వరదలు రాలేదు. కేవలం అయిదు జిల్లాలలోనే వరదలు రావడం జరిగింది. అది కూడా కృష్ణా పరివాహక ప్రాంతం అయినటువంటి కర్నూలు, మహబూబ్ నగర్, కృష్ణా, గుంటూరు, నల్గొండ జిల్లాల్లోనే వరదలు వచ్చాయి. ఈ వరదలలో రైతాంగాన్ని, పేద ప్రజలను ఆదుకోవడములో ప్రభుత్వం విఫలం అయిందనే మాట వాస్తవం. కేవలం అయిదు జిల్లాల్లోనే పరిస్థితిని ఎదుర్కొలేనటువంటి దీనస్థితి ప్రభుత్వానికి వుంటే, బహుశా రాష్ట్రం అంతా అటువంటి పరిస్థితి వస్తే ప్రజల గతి ఏమిటనేది ఒకసారి ఆలోచిస్తే భయం అవుతుంది. ఈ రాష్ట్రానికి సెప్టెంబర్, 2వ తేది కాళరాత్రి అయితే, కర్నూలు జిల్లాకు అక్టోబర్, 2వ తేది కాళరాత్రి అధ్యక్షా, ఎవరు ఊహించని విధంగా కర్నూలు పట్టణం అంతా కూడా నీటిమయం అయిపోయింది. అర్థ రాత్రి పట్టణంలోకి నీళ్లు వస్తే ఆస్తులు కాపాడుకోవడం కాదు, కనీసం ప్రాణాలు ఏవిధంగా కాపాడుకోవాలో తెలియని పరిస్థితి కర్నూలులో ప్రజలకు రావడం చాలా దురదృష్టకరమైన విషయం. దీంట్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిదనే మాట కూడా వాస్తవం. ఎందుకంటే ఆ వరదలు వర్షాలతో వచ్చినటువంటి నీళ్లు కాదు. ముఖ్యంగా శ్రీశైల్యం డ్యామ్‌లో నీళ్ల పరిస్థితి ఏమిటి, డ్యామ్ లెవల్ ఏమిటి, మనకు ఇన్ ఫ్లో ఎంత వస్తుందనే అవగాహన వుండి కూడా నీటి విడుదల జాప్యం వల్లే ఈ రోజు కొన్ని కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది._ఈ ఆస్తి నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా నేను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అదేవిధంగా రాయలసీమలో కూడా ప్రజలు బోట్లల్లో తిరిగే పరిస్థితి వచ్చింది. మేము లంక గ్రామాల గురించి విన్నాం అధ్యక్షా, కాని ఎత్తైన ప్రాంతాలలో రాత్రి కరెంటు లేక మూడు, నాలుగు రోజులు ప్రజలు ఇండ్ల పైన నిలబడి, క్రిందకు కూడా రాలేనటువంటి పరిస్థితి, కోటీశ్వర్లు, లక్షాధికారులంతా కూడా రాత్రికి రాత్రి తినడానికి తిండి కూడా లేనటువంటి పరిస్థితి పేపర్లలో చూశాం. అధ్యక్షా, కోటీశ్వరులైనా కూడా అన్నం ప్యాకెట్ల కోసం వాహనాల వద్ద చేతులు చాపి అడుక్కున్న వార్తలు పేపర్లలో చూశాం.

సాక్షాత్తు మంత్రులు కూడా జిల్లాలలో వుండి అటువంటి పరిస్థితి చూసిన సందర్భాలు కూడా వున్నాయి. మరి ఈ రోజు అటువంటి వరుదలను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. రాత్రి వరుద నీరు కర్నూలు టౌన్‌లోకి వస్తే ప్రజలను కాపాడుకోవడానికి బోట్లు, ప్రభుత్వం ఏర్పాటు చేసినవి ఎక్కడ కూడా లేవు. ప్రవేట్ వ్యక్తులు ఒకొక్క వ్యక్తిని బోట్‌లోకి ఎక్కించుకోవడానికి రూ.5,000, రూ.10,000 డిమాండ్ చేస్తే, మహిళలు చెవులలో వుండే కమ్మలు కాని, తాళీ బొట్లు కాని, ఉంగరాలు, గొలుసులు ఏది దొరికితే అది వారికి ఇచ్చి వారి ప్రాణాలు కాపాడుకున్నారు. ప్రభుత్వం మరి ఏవిధంగా స్పందించిందనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ముఖ్యంగా కర్నూలు పట్టణంలో ఈ రోజు చిన్న చిన్న వ్యాపారుస్థులకు కానివ్వండీ, హోల్‌సెల్ వ్యాపారస్థులకు కానివ్వండీ పూర్తిగా తినడానికి కూడా తిండి లేనటువంటి పరిస్థితి వుంది. అదేకాకుండా వరదలు తగ్గిన తర్వాత ఇండ్లలోకి వచ్చిన మట్టిని తొలగించుకోవడానికి కూడా ప్రభుత్వ సహాయం అందలేదు. ప్రభుత్వం ఎంత ఘోరంగా విఫలం అయిందంటే అధ్యక్షా, మున్సిపల్ శాఖకు సంబంధించిన సిబ్బందిని కూడా ఏర్పాటు చేయలేనటువంటి దుస్థితిలో వుంది. ఒక్కొక్క ఇంటికి రూ.10,000, రూ.20,000 లు ప్రైవేట్ వాళ్లకు డబ్బులు ఇచ్చి వాళ్ల ఇంటిలో వున్న మట్టిని తొలగించుకునే అవస్థ ఈ రోజు కర్నూలు పట్టణంలో వుంది. ముఖ్యంగా కర్నూలు జిల్లాలోనే ఇటువంటి దారుణమైన పరిస్థితి వుంది. మిగిలినటువంటి జిల్లాలలో ఇటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వున్న మున్సిపల్ శాఖ సిబ్బందిని తీసుకొని వచ్చి

కర్నూలు పట్టణంలో ఎందుకు సహాయక చర్యలు చేపట్టలేకపోయిందని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా ఈ రోజు స్వచ్ఛంద సంస్థలే లేకపోయి వుంటే వరదలలో చిక్కుకున్న వారికి తినడానికి తిండి కూడా వుండేది కాదు. ముఖ్యంగా ఈ రోజు రాష్ట్రంలో వున్న అన్ని ప్రాంతాలకు సంబంధించిన వాళ్ళు, తెలంగాణ ప్రాంతం వాళ్ళు, ఆంధ్ర ప్రాంతం వాళ్ళు, రాయలసీమ ప్రాంతం వాళ్లు అని కాదు, కులాలు లేవు, మతాలు లేవు అన్ని ప్రాంతాలకు సంబంధించిన వాళ్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ముఖ్యంగా మా నెల్లూరు జిల్లా వాళ్లు అయితే 10 రోజులు అక్కడే వుండి వండి పెట్టి వాళ్లకు తినడానికి తిండి సౌకర్యం కల్పించగలిగారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్యంగా ప్రజా రాజ్యం పార్టీ తరపు చిరంజీవి గారు అందరి కంటే ముందుగా స్పంధించి కర్నూలు పట్టణంలో పర్యటించడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా పర్యటించి ప్రజలను ఆదుకోవడం జరిగింది. స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజలను ఆదుకోవడం జరిగింది. మా నియోజకవర్గమే కాదు, కుందు నదీ పరివాహక ప్రాంతం అంత కూడా అందరి కంటే ఇంకా ఎక్కువ నష్టపోయింది. ఈ రోజు రైతులు ఎక్కువగా నష్టపోయారు ముఖ్యంగా మా ప్రాంతంలో వరి పంట ఎక్కువగా వేస్తారు. వరి పంటకు కావాల్సినటువంటి పెట్టుబడి అంత కూడా పెట్టారు. వరి పంటకు చివరిగా వేయవల్సిన మందు కూడా వేశారు. ఇంకా 10 రోజులు, 15 రోజులు వుంటే వరి కోతకు వచ్చే పరిస్థితులలో అనుకొని రీతిలో కుందు నదీ పరివాహక ప్రాంతములోని మొత్తం పంటలు అంతా కూడా మునిగిపోయాయి. వరి పంట మొత్తం కూడా మూడు, నాలుగు రోజులు నీళ్లలో నాని కుళ్లిపోయింది. ఆ కుళ్లిన పంటను బయటకు తీయలేనటువంటి పరిస్థితి ఈ రోజు రైతాంగానికి వుంది. అదేవిధంగా ఇసుక మేటలు వేసినటువంటి పొలాలు వున్నాయి. ఈ రోజు ప్రభుత్వం రైతాంగం విషయంలో ఎంత నిర్లక్ష్యం వహిస్తుందంటే ఇప్పటివరకు వరుదల వచ్చి రెండు నెలలు అయిపోయింది, మళ్లీ ఆ ఇసుక మేటలు వేసుకున్నటువంటి పొలాలను బాగు చేసుకోవాలంటే కూడా వ్యవసాయానికి సంబంధించిన అధికారులు ఇప్పటివరకు పంట నష్టం అంచనా వేయలేదు.

మ.12.40

వరద బాధితులైన రైతులకు ఒక్క రూపాయి కూడా సహాయం అందించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. హెక్టారుకు నాలుగువేల రూపాయలను పంట నష్టం క్రింద ఇస్తామని వారు చెపుతున్నారు. అంటే ఎకరానికి రూ. 1800 కూడా రాదు. ప్రభుత్వం చెల్లించే పంట నష్ట పరిహారం పాడయిన పంట తీసివేయడానికి కూడా రైతుకు సరిపోదు. పొలాలన్నీ కూడా కోతకు గురయ్యాయి. కోతకు గురయిన పొలాలను బాగుచేసుకోవాలంటే , కనీసం ఎకరానికి 30 నుండి 40 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ప్రభుత్వం ఎకరానికి రూ.1800 నష్టపరిహారం ఇస్తే అది రైతును అవమానపరచినట్లవుతుంది. వారు రైతుకు ఇస్తామని అనౌన్స్ చేసిన మొత్తంలో ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా రైతుకు అందలేదు.

ఎన్ఆర్ఇజిఎస్ కింద ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు అందచేస్తామని ముఖ్యమంత్రిగారు కర్నూలు జిల్లాకు వచ్చినప్పుడు చెప్పారు. మేమందరం కూడా అక్కడి పరిస్థితిని వారికి వివరించాం. ముఖ్యంగా రైతాంగాన్ని ఆదుకోమని వారిని కోరాం. ఇప్పటివరకూ రైతాంగాన్ని ఆదుకోవడంలో ఎటువంటి చర్యలు ఈ ప్రభుత్వం తీసుకోలేదు. ఎన్ఆర్ఇజిఎస్ కింద గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలను ఇస్తామని చెప్పిన మొత్తాన్ని వెంటనే విడుదల చేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్ఆర్ఇజిఎస్ కింద కోతకు గురయిన పొలాలను బాగు చేసుకోవాలంటే వెంటనే మిషనరీ కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కేవలం కూలీలతో కోత

పంటలను బాగుచేయలేరు. ప్రభుత్వం కోతకు గురయిన పంటను సగం కూలీల ద్వారా, సగం మిషినరీ ద్వారా తీయించడానికి ఎకరానికి రెండు లక్షల రూపాయలు ఖర్చు పెడితే తప్ప పాడయిన పొలాలు బాగుపడే పరిస్థితి లేదు. కాబట్టి, వెంటనే ఎన్ఆర్ఇజిఎస్ కింద పంటలు బాగుచేసుకోవడానికి నిధులను విడుదల చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కుందూ నది పరీవార ప్రాంతంలో పశువులకు తినడానికి పశుగ్రాసం కూడా లేదు. వాములన్నీ కూడా నీళ్లలో కొట్టుకుపోయాయని మేము కలెక్టర్‌గారు, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. వరదల వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి, ఇళ్లలో నీరు వచ్చిన వారికి ఆరు వేలు, ఏడు వేలు రూపాయలను నష్ట పరిహారం ఇస్తున్నారు. పశుగ్రాసం గురించి ఒక్కొక్క వాము వేసుకోవడానికి రైతుకు కనీసం 20 నుండి 30 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. వాములన్నీ కూడా కొట్టుకుపోయాయి కాబట్టి, అటువంటి రైతులకు కూడా నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందుకుగానూ ప్రభుత్వం నుండి ఇప్పటివరకూ ఎటువంటి నష్టపరిహారం రైతులకు రాలేదు కాబట్టి, మంత్రిగారు స్పదించి రైతులను ఆదుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. రైతులు ఖరీఫ్ పంట మొత్తం నష్టపోయారు. రబీ పంటకు రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించవలసిన అవసరం ఉంది. రబీ పంటకు ఇస్తామని చెప్పిన 9,500 కోట్ల రూపాయలను, బ్యాంకు రుణాలను కూడా ప్రభుత్వం ఇస్తామని అనౌన్స్ చేయడం జరిగింది. కాబట్టి వెంటనే రైతులకు రుణాలను అందించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్నింటి కంటే ముఖ్యంగా కౌలు రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. కౌలు రైతులందరూ కూడా అప్పు చేసి పంట వస్తుందనే ఆశతో, ఎకరాకు 10 నుంచి 20 వేల రూపాయల వరకూ గుత్తకు ఇచ్చి తీసుకున్నారు. అటువంటి కౌలు రైతుల విషయంలో స్పష్టమైన హామీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ రాలేదు. కౌలు రైతులలో కూడా అందరూ ఎస్సీలు, బీసీలు, చాలా పేదవారు ఉన్నారు కనుక వారిని ఏ విధంగా ఆదుకుంటుందో స్పష్టమైన హామీ ఈ సభకు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కుందూ నదికి చిన్న వరదలు వచ్చినా పరీవార ప్రాంతం అంతా కోతకు, ముంపుకు గురవుతోంది కనుక, శాశ్వతమైన పరిష్కారం తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. దానిపై దృష్టి పెట్టాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతాంగానికి ఇస్తామన్న రిలీఫ్ కూడా ఇప్పటివరకూ రాలేదు. ఎకరాకు కనీసం పదివేల రూపాయలు తగ్గకుండా పంట నష్టపరిహారం కింద ప్రభుత్వం వెంటనే రైతుకు ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కర్నూలు జిల్లాకు వరద వచ్చినప్పుడు ప్రాంతాలకు అతీతంగా, కులాలకు అతీతంగా అన్ని ప్రాంతాల వారు స్పందించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కూడా స్పందించవలసిన అవసరం ఉందని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. మహీదర్ రెడ్డి : అధ్యక్షా, 2009 సంవత్సరంలో 1065 మండలాలను కరవు పీడిత మండలాలుగా ప్రకటించడం జరిగింది. ప్రకాశం జిల్లాలో 56 మండలాలను కరవు పీడిత మండలాలుగా ప్రకటించారు. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రకాశం జిల్లాలో కందుకూరు, కనిగిరి, కొండేటి ప్రాంతాలు Rain Shadow ప్రాంతాలుగా పరిగణించపడుతున్నాయి. ఈ ప్రాంతాలకు నైరుతీ రుతుపవనాలు, ఈశాన్య రుతుపవనాలు రెండు కూడా చివరలో వర్షపాతం నమోదు అయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాల్లో ఎప్పుడూ కూడా కరవు పీడిత ప్రాంతాలను పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఇటీవల గత 12 నెలల కాలంలో చూస్తే, 11 నెలలు  కేవలం ఒక చుక్క కూడా వర్షపాతం లేకుండా పూర్తిగా నీటి కొరతతో, నీటి లభ్యత లేకుండా ఈ ప్రాంత ప్రజానీకం మొత్తం విల విలలాడిన సంగతి అందరికీ తెలిసిందే.  ఒక ప్రక్క జూన్, జూలై , ఆగస్టు నెలల్లో ఉత్తరాంధ్ర రాయలసీమలో కొంత భాగంలో,  తెలంగాణా కొంత భాగంలో వర్షాలు పడుతున్నప్పటికీ కూడా ప్రకాశం జిల్లాలో చినుకు కూడా కరవైన ప్రాంతాల కింద 36 మండలాలు నమోదు అయ్యాయి.  దీనికి  సంబంధించి రైతులు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టుకోలేక గత 11 నెలల కాలం నుంచి వ్యవసాయాన్ని పూర్తిగా విస్మరించి ఒక ప్రక్కన కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఉద్యానవన పంటలు చూస్తే 11 నెలలుగా వర్షం లేక  అండర్ గ్రౌండ్‌లో కూడా నీరు లేక  సుమారు 18 నుండి 22 ఫీట్ వరకూ నీటిమట్టం పడిపోయింది. మామిడి, బత్తాయి,  నిమ్మ  తోటలు ఈ  ప్రాంతంలో పూర్తిగా ఎండిపోయాయి.  ఇటీవల వచ్చిన కేంద్ర కరవు బృందం కూడా వీటిని పరిశీలించి విచారణ వ్యక్తం చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే.   ఎక్కువ విస్తీర్ణంలో మామిడి పంట సాగులో ఉంది.  మామిడికి సంబంధించి అకాల వర్షాలు పడటం వల్ల, ముఖ్యంగా నవంబర్ డిసెంబర్ నెలల్లో తుఫాన్ల రూపంలో లేక అల్పపీడనం రూపంలో కురుస్తున్న వర్షాల వల్ల మిగతా ప్రంతాల కన్నా చాలా ఆలస్యంగా అంటే డిసెంబరు ఆఖరు నాటికి కూడా పంట చేతికి రాని పరిస్థితి ఉంది.  దీనివల్ల మామిడిలో వూహించిన దిగుబడులు తగ్గిపోయాయి. అనుకోకుండా చీడ సమస్య కూడా మామిడితోటపై వుంటోందని కూడా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. మామిడి చెట్లు బలంగా పెరుగుతాయి కాబట్టి వేరు వ్యవస్థ క్రింద కల్లా వ్యాపిస్తుంది కాబట్టి మొక్కలు చావడం లేదు, కేవలం పంట దిగుబడి మాత్రమే ఇబ్బందికరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఎప్పుడూ కూడా ప్రభుత్వం సహాయం చేసిన దాఖలాలు లేవు.  దయచేసి వీటికి కూడా ప్రభుత్వం సాయం చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఎండిపోయిన బత్తాయి, నిమ్మ తోటలకు ప్రతి సంవత్సరం తోటలు వేసే వారి సంఖ్య పెరుగుతున్నప్పటికీ కూడా దిగుబడులు గణనీయంగా తగ్గుతూ చనిపోతున్న తోటల సంఖ్య కూడా అదే మోతాదులో ఉంటున్నాయి. ఇది రైతాంగాన్ని తీవ్రమైన ఆందోళనకు గురి చేస్తుందనే విషయాన్ని కూడా తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.  చిన్న, సన్నకారు రైతులకు ఇస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీలు  ఉద్యానవన పంటలు వేస్తున్న వారికి, అంతర్‌భాగంగా కూరగాయల మొక్కలు వేసుకోవడానికి వీలుగా సబ్సిడీలు చేయాలి. మార్కెట్‌లో పెరుగుతున్న ధరల రెక్కలను నియంత్రణ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం సబ్సిడీ ప్రకటించి, విత్తనాలు సరఫరా చేయాలని కొంత మొత్తాన్ని విపత్తుల నిధుల నుండి ఇవ్వడం జరిగింది.

మ.12.50

అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ఎక్కడా కూడా కూరగాయల విత్తనాలు రైతులకు చేరిన దాఖలాలు లేవు.  ఇది ఎక్కడ జరిగిన లోటు?  ఎక్కడ జరుగుతున్న పొరబాటు అనేది ప్రభుత్వం వెనక్కి తిరిగి చూసుకుని, అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు ఇవ్వకపోతే ఒక పక్క పెరుగుతున్న ధరలను నియంత్రించలేని పరిస్థితి, మరో పక్క ఎండిపోతున్న పండ్ల తోటల పరిస్థితి మధ్య సరైన ఆదాయం లేక రైతాంగం ఇబ్బంది పడుతున్న పరిస్థితి కూడా ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

అలాగే, గత 11 నెలలుగా వర్షాలు లేక పశువులకు ఎక్కడా నీరు లభించడం లేదు. పశుగ్రాసం సంగతి ఎలా వున్నా, పశువులకు నీరు దొరకని పరిస్థితి ఉంది అధ్యక్షా. పశుగ్రాసం విషయం ఎలా వున్నా గతంలో పశువులు సంచారం చేసే ప్రాంతాలలో సామూహిక నీటి తొట్టెలను ఏర్పాటు చేసే విధానం ఉండేది అధ్యక్షా. నేటి కాలంలో సంబంధిత అధికారులు వాటి పట్ల చర్యలు తీసుకోనందు వల్ల అవి నిరుపయోగంగా వున్నాయి. మూలన పడ్డాయి. మనిషి బాధలు మనిషికి తెలుస్తాయి కాని మూగ జీవాల బాధ ఎవరికి తెలుస్తుంది? ఈ రోజు పశు సంపద ద్వారా చాలామంది రైతాంగం తమ జీవితాలను వెళ్లబుచ్చుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పశువులకు సంబంధించి, మంచి నీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాంటి చర్యల నిమిత్తం విపత్తు నిధుల నుంచి ఇచ్చిన దాఖలాలు లేవు. అలాగే పశువులకు సంబంధించి శిబిరాలు ఏర్పాటు చేసి, పశుగ్రాసం ఏర్పాటు చేసి, రైతులకు ఆర్థిక అండగా వుంటున్న ఈ పశు సంపదను వారు కోల్పోకుండా, రైతుకు నష్టం రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధ్యక్షా, గత కొన్ని దశాబ్దాలుగా చూస్తున్నాం, ఎక్కడా పశువుల కోసం శిబిరాలు ఏర్పాటు చేసి, పశుగ్రాసం ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఆ రకమైన చర్యలు వెంటనే తీసుకుని రాబోయే కాలంలో ఇటువంటి పరిస్థితులు వస్తే ధీటుగా ఎదుర్కోడానికి ఒక ప్రణాళిక ఇప్పటి నుంచే తయారు చేసుకుని, పశు సంవర్ధక శాఖ వారు నిధులను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాను.

అలాగే గ్రామీణ నీటి సరఫరా విషయానికి వస్తే, గ్రామాలలో అనేక బోర్లలో వాటర్ డిప్లీషన్ ఏర్పడి 20 అడుగుల లోపలకు నీరు పడిపోయింది. దానితో బోర్లు మూలన పడ్డాయి. ఈ నీటికి సంబంధించి, రైతు తన పంట దక్కించుకోడానికి ఒక పక్క డీప్ బోర్‌వెల్సు వేస్తూ వుంటే, ఇంకో పక్క గ్రామీణ నీటి సరఫరా శాఖ వారు వాటిని నియంత్రించలేక వాటి పక్కనే మన బోర్లు లోతుగా వేయలేక, కేవలం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ తాత్కాలిక విధానాల కోసం లక్షలాది, కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం కొరకు ఆలోచన చేయడం లేదు. ప్రతి సంవత్సరం కూడా ఈ పరిస్థితి వస్తోందని మీ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా.

అలాగే మునిసిపాలిటీల పరిస్థితి చూస్తే, ప్రకాశం జిల్లాలో 4 మునిసిపాలిటీలలో 3 మునిసిపాలిటీలలో సుమారు 6 నెలల పైచిలుకు వాటర్ ట్రాన్స్‌పోర్టేషను జరుగుతోంది. వీటికి ప్రభుత్వం నిధులు ఇస్తూ వుంటే, మునిసిపాలిటీలలో వుండే కొందరు అధికారులు ఈ ట్యాంకర్ల సంఖ్య పెంచి, అవినీతి ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది వేసవి కాలం. ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నా పేద బడుగు బలహీన వర్గాల కాలనీలకు మాత్రం చుక్క నీరు కూడా సక్రమంగా అందడం లేదన్నది యదార్థం. దీని మీద సంబంధిత శాఖ వారు దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా తగు ఆదేశాలు ఇచ్చి దీనిని సమర్థవంతంగా నిర్వహించాలని కోరుతున్నాను.

అలాగే ఈ రోజు గ్రామీణ ఉపాధి హామీ పథకం చూస్తే – 11 నెలలు వర్షాభావ పరిస్థితులు వస్తే కొంతమంది వలస పోయే పరిస్థితిని నివారించడానికి, ఆ ప్రజానీకానికి వెసులుబాటు కల్పించాలని కీర్తిశేషులు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు 100 రోజుల నుంచి 150 రోజుల వరకూ పని దినాల పద్ధతికి స్వీకారం చుడితే, ఈ రోజు తిరిగి దానిని 100 రోజులకు తెచ్చారు. ఇది వారు వలస పోవడానికి దోహదపడుతుందే తప్ప, నివారించడానికి దోహదపడదు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి, వర్షాభావ ప్రాంతాలైన కందుకూరు వంటి చోట్ల ప్రకాశం జిల్లాలో తిరిగి 150 పని దినాల పద్ధతిని జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను గుర్తించాలని కోరుతున్నాను.

అలాగే ఆహార భద్రతకు సంబంధించి ముందు జాగ్రత్త చర్యలు సంపూర్ణంగా మనం చేపట్టడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఈ రోజు ఉన్న వర్షాభావ పరిస్థితులలో కరెంటు పూర్తి స్థాయిలో లేనపుడు వారు కిరోసిన్ కోసం వెంపర్లాడే పరిస్థితి వస్తోంది. గతంలో జాయింట్ కలెక్టరుగా పని చేసిన ఒక అధికారి అనాలోచితంగా తీసుకున్న ఒక నిర్ణయం వల్ల ప్రకాశం జిల్లాలో ఒక లక్ష లీటర్లకు పైగా కిరోసిన్ కోత విధించిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. దీనిని వెంటనే పునరుద్ధరించి ప్రకాశం జిల్లాలో గ్రామీణ పేద ప్రజానీకానికి సబ్సిడీ మీద ఇస్తున్న కిరోసిన్‌ను ప్రకటించిన విధంగా అందించవలసిన ఆవశ్యకతను గుర్తు చేస్తున్నాను.

ప్రకాశం జిల్లాలో ప్రధానంగా నాలుగైదు నదులున్నాయి. వీటి మీదనే ప్రధానంగా మంచినీటి పథకాలు ఆధారపడి వున్నాయి. మన్నేరు గాని, పాలేరు గాని, ఉప్పుటేరు గాని, గుండ్లకమ్మ గాని – వీటికి అటూ ఇటూ ఉన్న గ్రామాలకు వందల స్కీముల ద్వారా నీటిని అందిస్తూ, వీటిని ప్రధాన వనరులుగా వినియోగించుకుంటున్నాము అధ్యక్షా. సంవత్సరంలో సుమారు 9 నెలల కాలం దేశంలో నీళ్లు లేని పరిస్థితులు ఉండి, నీటి వనరులు ఎండిపోయిన పరిస్థితులు వుంటే గ్రామాలకు పూర్తిగా నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. సంవత్సరంలో కేవలం 5 నెలల కాలమే ఈ గ్రామాలకు మంచి నీటి సరఫరా జరుగుతుందన్న విషయం మనందరకూ తెలిసిన వాస్తవమే. వీటిని అనుసంధానం చేసి, నీటిని వృధాగా పోనీయకుండా పైనున్న రిజర్వాయర్ల ద్వారా డెడ్ స్టోరేజీల నుంచి అంచెలంచెలుగా నీటిని విడుదల చేసి, అంచెలంచెలుగా ఈ మంచినీటి కార్యక్రమాన్ని పునరుద్ధరించే వైపు ప్రభుత్వం దృష్టిని పెట్టడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే ఉద్యానవన శాఖకు నేషనల్ హార్టీకల్చర్ మిషన్ ద్వారా డబ్బు లిస్తున్నారు. అలాగే కొత్త తోటల పెంపకానికి సంబంధించి 3 సంవత్సరాల ఖర్చు కూడా మనం భర్తిస్తున్నాం. దీనితో మన బాధ్యత తీరిపోయిందని అనుకుంటే, గత కొన్ని సంవత్సరాలుగా ఈ పండ్ల తోటలనే తమ జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న రైతాంగానికి నష్టం జరుగుతుంది కాబట్టి, రైతులను మరింత ప్రోత్సహించే విధంగా ఇన్‌పుట్ సబ్సిడీల సంఖ్యను పెంచి, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 100 శాతం సబ్సిడీ మీద ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మా ప్రకాశం జిల్లా వారికి కరువు కొత్త కాదు. అనేక దశాబ్దాల నుంచి కరువును చూస్తున్నాం. కరువులో పుట్టి, కరువులో పెరిగి, కరువులోనే మా మరణాలు సంభవించే ఆస్కారం వుంది అధ్యక్షా. కాబట్టి ఈ కరువు పీడిత ప్రాంతాలకు శాశ్వత మైన ఏర్పాట్లు చేయకపోతే వెలిగొండ వంటి ప్రాజెక్టులు స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారి ఆలోచనలతో ప్రకాశం జిల్లాలో కొంతమేరకు సస్యశ్యామలం కాబోతుందన్న ఆశ కూడా ఉన్నప్పటికీ, మిగతా ప్రాంతాలకు సంబంధించి ఈ రోజు ప్రభుత్వం దృష్టి పెట్టి నీటి వనరుల లభ్యత కలిగించే విధంగా చర్యలు చేపడితే, ఈ ప్రాంతాలు శాశ్వత కరువు ప్రాంతాలుగా గుర్తింపబడకుండా మిగతా ప్రాంతాలతో బాటు కనీసం త్రాగేదానికి దోసెడు నీళ్లకు నోచుకుంటాయని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, సెప్టెంబరు 29, అక్టోబరు 4 తేదీల మధ్య వచ్చిన వరదలు ముఖ్యంగా రాష్ట్రంలో 5 జిల్లాలలో మరీ ముఖ్యంగా తెలంగాణాలోని మహబూబునగరు జిల్లాను అతలాకుతలం చేయడం జరిగింది. అయితే ఈ వరదలనేవి ప్రతి సారీ ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవిస్తాయని మనం అనుకుంటాము. కాని ఈ సారి వరదలు మా పార్టీ తరపున, మాకున్న ఇంజనీర్లు, నిపుణులు చెప్పిన దాని ప్రకారం మానవ

తప్పిదం వల్ల, ఇంజనీర్ల నిర్లక్ష్యం వల్ల, ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల వచ్చాయని చాలా స్పష్టంగా తెలుస్తోంది. మహబూబునగరు జిల్లా ఎప్పుడూ ఆకలితో అలమటిస్తూ, కరువుతో అల్లాడే జిల్లా. అది ఈనాడు వరదలు వచ్చి ఆలంపూరు గాని, పెబ్బేరు గాని నాలుగైదు నియోజకవర్గాలు అతలాకుతలం అయిన పరిస్థితి వుంది.

మ.1.00

ఈ రోజు, క్రింద నాగార్జునసాగర్‌లో ఇంకా నీరు విడుదల చేయడానికి అవకాశంఉన్నా కూడా, శ్రీశైలం నుండి ఫుల్ రిజర్వాయర్ లెవల్ నుండి నీటిని విడుదల చేయకపోవడం వల్లనూ, ఆ విడుదల చేయడంలో కొంత దురుద్ధేశ్యంతో నీటిని నిండా నింపి పెట్టడం వల్లనే, ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా అకారణంగా నష్టపోయిన పరిస్థితి చాలా స్పష్టంగా మనకు కనిపిస్తోంది. భావిష్య త్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే, దీనిపై ఒక ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిన అవసరం ఉంది. 107 జి.ఓ. విషయంలో, ఫుల్ రిజర్వాయర్ లెవల్ వరకు నీటిని ఎందుకు విడుదల చేయలేదన్న విషయంలో, సి.డబ్ల్యు.సి. వారు ఒకటవ తేదీనే హెచ్చరించినా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్న విషయం, దానిలో ఎవరి తప్పిదం ఉందన్న విషయం తేలాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఉండాలంటే, ఒక ఉన్నత స్థాయి విచారణ జరిపి, దానిపై ఒక స్పష్టమైన నివేదిక తెప్పించుకొని, భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆదేశాలను జారీచేయాల్సిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అడుగడుగునా తెలంగాణా ప్రాంతం పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. వరదల్లో కూడా ఈ వివక్ష కనిపిస్తోంది. ఒక ఉదాహరణను ఈ సభ దృష్టికి తేదలచుకున్నాను. మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లాలు వరదల్లో ఆర్ అండ్ బి రోడ్లు అఫెక్ట్ అయ్యాయి. కర్నూలు, మహబూబ్‌నగర్‌లలో అఫెక్టెడ్ మండలాలు కానీ, ఆర్ అండ్ బి రోడ్డు లెంథ్ గానీ, దాదాపుగా సమానంగానే ఉన్నాయి. కానీ నిధుల కేటాయింపు చూస్తే, మహబూబ్‌నగర్ జిల్లాకు కేవలం రూ.30 కోట్లు కేటాయించగా, కర్నూల్ జిల్లాకు రూ.110 కోటు ్లకేటాయించారు. కర్నూల్‌కి రూ.110 కోట్లు ఎందుకు కేటాయించారని నేను అడగడం లేదు. కానీ మహబూబ్‌నగర్‌కు ఎందుకు తక్కువ కేటాయించారని అడుగుతున్నాను.

శ్రీ కె. రామ్‌భూపాల్‌రెడ్డి (పాణ్యం): మీ గురించి మీరు అడగండి.

శ్రీ టి. హరీష్‌రావు : మమ్మల్ని మాట్లాడనీయండి. మీరు కూర్చోండి. కేవలం మహబూబ్‌నగర్‌కి రూ.30కోట్లు కేటాయించి, కర్నూల్‌కి రూ.110 కోట్లు ఎందుకు కేటాయించాల్సి వచ్చింది. కర్నూలు జిల్లాలో ఎన్ని మండలాలు ఎఫెక్ట్ అయ్యాయో అన్నే మండలాలు మహబూబ్‌నగర్‌లో కూడా ఎఫెక్ట్ అయ్యాయి. గ్రామాలు కూడా ఆల్‌మోస్ట్ సేమ్. మాకూ రూ.110కోట్లను ఇవ్వాలని అడుగుతున్నాను. ఈ అంశాలను మేము లోతుగా పరిశీలన చేయడం జరిగింది. మహబూబ్‌నగర్‌లో డ్యామేజ్ కాబడిన రోడ్లకుగాను, గుంతలు పూడ్చుకోమని, ప్యాచ్‌వర్క్స్ చేసుకోమని కి.మీ. కి కేవలం ఆరు నుండి 8 లక్షల రూపాయలను ఇచ్చారు. కర్నూల్‌కి వచ్చేసరికి పూర్తిగా అధునాతనంగా సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి రోడ్లు నిర్మాణం చేసుకోవడానికి ఒక కి.మీకి గాను రూ.60 నుండి 70 కోట్ల వరకు ఇవ్వడం జరిగింది.ఈ రకంగా వరదల్లో కూడా తెలంగాణా ప్రాంతం పట్ల వివక్షత చూపడాన్ని మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాము. కేవలం ఆర్ అండ్ బి శాఖలో మాత్రమే నేను

చెపుతున్నాను. మిగతా శాఖల్లో కూడా ఇదేరకమైన పరిస్థితి ఉంది. దయచేసి దీన్ని ప్రభుత్వం సవరించాలని కోరుతున్నాను. వరదల్లో అందరం నష్టపోయాము. దీంట్లో తారతమ్యాలు చూపాల్సిన అవసరం లేదు. దీన్ని వెంటనే సవరించాలి. ఈ విషయమై గతంలో మేము ముఖ్యమంత్రి గార్కి లేఖ వ్రాశాం. మీడియా ద్వారా కూడా తెలియజేశాం. ఎస్టిమేట్స్ కమిటిలో కూడా మా సభ్యుడు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ విషయాన్ని కమిటి కూడా అంగీకరించింది. అంగీకరించినప్పటికీ దాన్ని సవరింపజేసే ప్రయత్నం జరగడంలేదు. ఇది ఆర్. అండ్ బి శాఖలో జరిగిన విషయం. ఇలాగే పంచాయితీ రాజ్ శాఖలోనూ, ఆర్.డబ్ల్యు.ఎస్. మిగతా శాఖల్లో కూడా ఇదే రకమైన వివక్ష కొనసాగుతోంది. దీనిని సవరించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ మధ్య కాలంలో వరదలు వచ్చిన తరువాత ప్రభుత్వం ఒక జీ.ఓ. ఇచ్చింది. గొడ్లు, గొర్రెలు, మేకలు, ఆవులు కోడి పిల్లలు తదితర పశు సంపద నష్టపోయినప్పుడు ఆయా కుటుంబాలకు సహాయం చేయు నిమిత్తం ఒక జీ.ఓ. విడుదల చేయడం జరిగింది. ఇంటికి ఒక పశువుకి మించకుండా పది వేల రూపాయలు ఇవ్వాలని తెలియజేస్తూ గైడ్ లైన్స్ ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో రెండవ పంట, రబీ సమయంలో వడగళ్ల వాన వచ్చి, పిడుగులు పడి ప్రతి పర్యాయం పంట నష్టం జరుగుతోంది. అలాగే, పశు సంపద కోల్పోయినప్పుడు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయాన్ని రైతులు పొందలేకపోతున్నారు. వడగళ్ల వాన, పిడుగుపాటు ఇవి ప్రకృ తి వైపరీత్యాల క్రిందనే వస్తాయి. కాబట్టి, తెలంగాణా జిల్లాల్లో ప్రతి పర్యాయం వచ్చి అనేక మండలాలు ఎఫెక్ట్ అవుతున్నందున, ఈ వరదలు సంభవించినప్పుడు సహాయం చేయుటకు ఇచ్చిన జీ.ఓ.నే, తెలంగాణా ప్రాంతంలోని అన్ని జిల్లాలకు, వడగళ్ల వాన, పిడుగుపాటు వల్ల చనిపోయే పశుసంపదకు ఇతర వాటికి కూడా వర్తింప జేయాలని కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతంలో కరువు చాలా తీవ్రంగా ఉంది. కేంద్రం నుండి కరువు బృందాలు వచ్చి చూసి వెళ్లినా, నేటి వరకు ఎటువంటి సహాయక చర్యలు చేపట్ట లేదు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన శాసనసభ్యులు ఈ సభలో ఉన్నారు. కరువు పరిస్థితుల్లో ఒక్క బోర్‌వెల్ వేయమంటే వేయడానికి ఎమ్.ఎల్.ఏలు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఉన్నారు. కరువు పరిస్థితుల్లో డీపెనింగ్ ఆఫ్ బోర్‌వెల్స్ మాత్రమే చేయమని, వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయమంటున్నారే తప్ప కొత్త బోర్లు వేయడానికి గానీ, ఉన్న బావుల పూడికలు తీయడానికి గానీ, అనుమతి ఇవ్వని పరిస్థితి ఉంది. ట్యాంకర్స్ తెలంగాణా లోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో అందుబాటులో లేవు. బోర్లను డీపెనింగ్ చేయాలంటే మరో సమస్య కూడా వస్తోంది. నాలుగున్నర ఇంఛ్‌ల పాత బోర్లు ఉన్నాయి. ఈ నాలుగున్నర ఇంఛ్‌ల బోర్లను డీపెనింగ్ చేయడానికి ఆ మిషన్స్ కూడా ఇప్పుడు అందుబాటులో లేవు. కాబట్టి డీపెనింగ్‌చేసే అవకాశం కూడా ఇప్పుడు లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్ని బోర్స్ వేసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ప్రైవేటు బోర్లను హయర్ చేసుకొంటే, ఆ బోర్సు నుండి కొద్దిపాటి పైప్‌లైన్ ద్వారా నీటిని ఇచ్చేందుకు, 50వేలు, లక్ష రూపాయల వ్యయం చేసి పైప్ లైన్ వేసుకొంటే, ఓహెచ్ ఎస్ఆర్‌కి ఎక్కించి నీటి సరఫరా మెరుగుపరిచే అవకాశం ఉంటుంది. అటువంటి వాటికి వేటికి మీరు అవకాశం ఇవ్వకుండా, నిధులు కేటాయించకుండా ఈ మంచినీటి సమస్యను పరిష్కారం చేయమని అంటున్నారు. తెలంగాణా ప్రాంతం లోని అందరు శాసనసభ్యులు మంచి నీటి సమస్యను ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది.

(అంతరాయం)

మీరు కలెక్టర్స్ దగ్గర డబ్బులు పెట్టలేదు. బోర్స్‌ని డీపెనింగ్ చేయించమనే మీరు కలెక్టర్స్‌కి చెప్పరు. కొత్త బోర్సు వేయడానికి వీల్లేదని గైడ్‌లైన్స్‌ని మీరు ఇచ్చారు. కానీ, వాటర్ సోర్సు ఉన్న చోట పైప్‌లైన్స్‌కి గానీ, ఆగ్యుమెంటేషన్ గానీ, కొత్త బోర్లు వేయడానికి కానీ, కొంత డబ్బు అవసరమౌతుంది. రాబోయే వేసవిలో ఇంకా కరువు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అందుచేత మేము మనవి చేసేది ఏమిటంటే, మీరు దయచేసి ఎమ్.ఎల్.ఏ.లకు ఇస్తే మరీ మంచిది. లేకపోతే జిల్లా కలెక్టర్ల దగ్గర కానీ, ఆర్‌డబ్లుఎస్, ఎస్.ఇ. దగ్గర కానీ డబ్బు పెడితే బాగుంటుంది. ప్రజాపతినిధులం సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు, వారు ఆ సమస్యను పరిశీలించి, వాస్తవం ఉంటే, వెంటనే స్పందించి, ఆ నీటి సమస్యకు పరిష్కారం చేసే విధంగా గైడ్‌లైన్స్‌లో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నాను. ఇప్పటికీ చాలా గ్రామాల్లో నీటిని రెండు కిలో మీటర్ల దూరం నుండి తెచ్చుకొనే పరిస్థితి ఉంది. కొన్ని కాలనీల్లో బోర్లు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి ఉంది. ఈ మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఉన్న నిబంధనలను సడలించి, జిల్లాకలెక్టర్లకు కనీసం తెలంగాణా ప్రాంతంలో ప్రతి జిల్లా కలెక్టర్‌కి పది కోట్ల రూపాయల నిధిని కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పంటనష్టం జరిగింది. కరువు వల్ల వేసిన విత్తనాలు, పెట్టుబడి పూర్తిగా రైతు నష్టపోయాడు. తెలంగాణా ప్రాంతంలో పూర్తిగా వర్షం పడకపోయినా బాగుండేది. వర్షం అడపాదడపా పడడం వల్ల దుక్కి దున్నడం గానీ, విత్తనం వేయడం కానీ, కలుపు తీయడం వంటి వాటికి రైతు పెట్టుబడిని పెట్టి ఉన్నాడు. ఆ విత్తనం, మొలకలు, మొత్తం ఎండి పోవడం జరిగింది. ఈ విధంగా రైతు రెండు రకాలుగా నష్ట పోవడం జరిగింది. రైతుకి ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద సహాయం అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇంతవరకు రైతుకి ఎటువంటి సహాయం దొరకని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని ఎప్పటి లోపు ఇస్తుంది. ఆ ఇచ్చేదేదో కొంచెం తొందరగా ఇస్తే, తెలంగాణా ప్రాంతంలోని రైతుల ఆత్మహత్యలను మనం ఆపేందుకు అవకాశం ఉంటుంది. ఆదిలాబాద్ జిల్లాలో పత్తి పంట ఎండిపోయిన పరిస్థితి ఉంది. గత నెలలో 150 మంది పత్తి రైతులు అదిలాబాద్‌లో ఆత్మహత్యలు చేసుకొన్నారు.

మ.1.10

ఈ మధ్య కాలంలో మళ్లీ వర్షాలు బాగా పడి రైతుల ఆత్మ హత్యలు బాగా తగ్గుముఖం పట్టాయి. కాని గత రెండు మూడు మాసాల నుంచీ చూస్తే తెలంగాణా ప్రాంతంలో ఆత్మహత్యలు లేనటువంటి రోజు లేదు. ప్రతి రోజూ తెలంగాణాలో ఏదో ఒక ప్రాంతంలో రైతులలో ఆత్మహత్యలు నిత్య కృత్యం అయిపోయింది. రైతులందరూ ఎంతో ఆందోళనలో వున్నారు. కాబట్టి, అలాంటి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. నష్టపోయిన రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీని రిలీజ్ చేయాలని కూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే కరువు పరిస్థితులలో ఎక్కడో కొన్ని బావులలో, కొన్ని బోర్సులో నీళ్లు వున్నాయి. 4 ఎకరాల భూమి వున్న రైతు ఒక ఎకరం భూమిలో సాగు చేసుకుంటుపటే, దానికి కూడా కరెంటు సరఫరా సరిగా లభించక రైతు చాలా యిబ్బంది పడుతున్నాడు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అస్తవ్యస్థమైన, అర్థం కాని పరిస్థితులలో తెలంగాణా ప్రాంతమంతా వుంది. మరి ప్రభుత్వం రైతులకు 9 గంటలు కరెంటు యిస్తానని చెప్పినప్పటికీ, ప్రస్తుతం ఇప్పుడున్న పరిస్థితులలో యివ్వలేక పోతోంది. అందుకే 7 గంటలు యిస్తున్నది. ఆ యిచ్చే 7 గంటల కరెంటు అయినా దానికి ఒక సమయ పాలన యిచ్చి, డే టైం లో

రెండు దఫాలుగా కరెంటు యిచ్చినట్లైతే రైతాంగానికి కొంత ఉపయోగ కరంగా వుంటుంది. కాబట్టి ఆ సరఫరాను మెరుగుపరచాలని కోరుతున్నాను. ముఖ్యంగా లో ఓల్టేజ్ వల్ల కూడా రైతాంగం బాగా యిబ్బంది పడుతున్నది. లో ఓల్టేజ్ వల్ల అదనపు ట్రాన్స్ ఫార్మర్ కావాలంటే, ప్రభుత్వం రైతులు ఇంటి కరెంటు బిల్లు కడితే తప్ప, వ్యవసాయానికి కరెంటు యివ్వమని చెబుతున్నారు. ఈ విధంగా ఇంటి కరెంటుకూ, వ్యవసాయ కరెంటుకూ ముడిపెట్టడం మూలంగా ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ రాక, కరెంటు సరిగా లేక రైతాంగం చాలా యిబ్బంది పడుతున్నారు. ఈ విధంగా కరెంటు ఆపడం సరైంది కాదు. ఈ మధ్య కాలంలో మనం ఉచిత కరెంటు యిస్తామని చెబుతున్నాము. తెలంగాణాలో వున్నటువంటి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా లో ఓల్టేజ్ ఎక్కడ వుంటే అక్కడ అదనపు ట్రాన్స్ ఫార్మర్ యివ్వడం కోసం , సమయ పాలన ద్వారా నాణ్యమైన కరెంటును యిచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

చివరగా రెండు మాటలు చెప్పి నేను ముగిస్తాను అధ్యక్షా. వరదలలో తెలంగాణా ప్రాంతం పట్ల వివక్ష కొనసాగుతున్నది. ప్రత్యక్ష ఉదాహరణ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ అని మీకు నేను చెప్పడం జరిగింది. మిగతా శాఖలలో కూడా అలాగే జరుగుతున్నది. అలాంటి పరిస్థితులను వెంటనే సవరించాలని మాకు కూడా సమ న్యాయం కల్పించాలని ఒకటి కోరుతున్నాను.

రెండవది తెలంగాణాలోని 9 జిల్లాలూ కరువు వల్ల తీవ్రంగా నష్టపోయాయి. కాబట్టి ఆ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ యిచ్చి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ యివ్వాలని, రైతులకు మంచి నీటి సౌకర్యం కోసం ప్రతి జిల్లాకూ రూ. 10 కోట్లు కేటాయించడం ద్వారా ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. యాదగిరి రావు : అధ్యక్షా, ఈ సంవత్సరం జూన్ మాసం నుంచి సెప్టెంబర్ వరకూ దాదాపు 4 మాసాలు మనం కరువులో కొట్టుమిట్టాడాము. ఎందుకో ప్రభుత్వం ఈ విషయంలో జాప్యం చేసి పోయిన బడ్జెట్ సమావేశాలలో అప్పటి ముఖ్యమంత్రి గారు రైతులకు బ్యాంకుల ద్వారా ప్యాక్ లోన్సు అని చెప్పారు. కానీ దానిలో మన రాష్ట్రం బాగా నష్టపోయింది. కరువు నివేదికను సరైన టైంలో పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి సమర్పించి అక్కడ నుంచి రూ. 1000, 1000 కోట్ల చొప్పున తీసుకున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం వారు మాత్రం కరువు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులూ పొందలేక పోయామన్నది నా ఆవేదన.

నల్గొండ జిల్లాలో బత్తాయి ప్రధానమైన పంట. అలాగే ఈ బత్తాయి ఒక్కటే కాకుండా నిమ్మ కాని లేక మామిడి కాని ఎన్నో ఎకరాలలో వేయడం జరిగింది. అయితే నాలుగు మాసాలు వర్షాలు లేకపోవడంతో ఎన్నో ఎకరాలలో బోర్ వెల్సు ఎండిపోవడం జరిగింది. దాని మూలంగా , రైతులు చిన్న పిల్లల లాగా తాము పెంచిన బత్తాయి మొక్కలు ఎండిపోవడంతో చాలా నష్టపోయారు. తర్వాత ఆ పంటల కోసం రైతులు బ్యాంకుల నుండి తెచ్చుకున్న అప్పులు మీద పడి ఏమి చేయాలో అర్థంకాని అయోమయ పరిస్థితిలో వున్నారు.

ఆ తర్వాత అప్పుడో యిప్పుడో పడిన వర్షాల మూలంగా రైతులు ప్రత్తి పంటను ప్రధానంగా వేసుకున్నారు. ఆ విధంగా వేసుకున్న ప్రత్తి పంట కూడా, దుక్కి దున్నడం, ఎండటం, విత్తనాలు విత్తడం ఆ

తర్వాత ఆ పంట ఎండిపోవడం జరిగింది. కాబట్టి ఏ విధంగానూ ప్రభుత్వం రైతులకు సహాయం చేయలేక పోయింది.

వెంటనే మనకు వరదలు రావడం జరిగింది. ఈ వరదలు రావడం గురించి మేం ప్రధానంగా భావించేది. ఇది ప్రకృతి వైపరీత్యం ఒక్కటే కాదు. మానవ తప్పిదం వల్ల కూడా ఈ వరదలు వచ్చాయి. ఇది ఎలా ఎందుకు జరిగింది. ఆ వరద నీటిని సాగర్ లోకి ఎందుకు విడువ లేక పోయారు? శ్రీశైలంలో వోవర్ ఫ్లో నీటిని ఒక సారి విడిచి, మరల ఎందుకు ఆ గేట్సును బంద్ చేయడం ఎందుకు జరిగింది? దీనిపైన కూడా ప్రభుత్వం ఖచ్చితంగా విచారణ జరపవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనికి బాధ్యులు ఎవరు, దోషులు ఎవరు అన్నది తేలాల్సిన అవసరం ఎంతైనా వుంది.

అలాగే వరదలలో ప్రధానంగా నల్గొండ జిల్లాలో పులిచింతల ముంపు గ్రామాలు, ముఖ్యంగా నల్ల చెరువు ప్రాంతానికి చెందిన గ్రామాలలో ప్రధానంగా రైతు కుటుంబాలు ఎన్నో నష్టపోయాయి. ఆ గ్రామాలలో రైతులు మొత్తం పంటను నష్టపోయారు. వరద రోజులలో అక్కడి ప్రజలను క్యాంపులలో పెట్టి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వారికి భోజనం, వసతి కల్పించడం జరిగింది. అక్కడి భూములు మంచి భూములు. రేగడి భూములు. రైతులు సంవత్సరానికి రూ. 9 వేలు అడ్వాన్సుగా యిచ్చి కౌలుకు తీసుకుని అందులో ప్రత్తి పంట వేశారు. ఇప్పుడు ఆ పంట అంతా ముంపుకు కొట్టుకు పోయింది. ఆ భూములన్నీ పులిచింతల ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో వున్నాయి, ఆల్ రెడీ ప్రభుత్వం నష్ట పరిహారం యిచ్చింది కాబట్టి, ఈ భూములు ప్రభుత్వ భూములు కాబట్టి ఆ భూములకు నష్ట పరిహారం యివ్వమని ప్రభుత్వం చెప్పడం జరిగింది. మా ప్రతినిధి బృందం అక్కడకు వెళ్లినప్పుడు అక్కడి రైతులు ఈ విషయం మాకు చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని సంబంధిత అధికారులకు మేము తెలియజేయడం జరిగింది. ఈ విషయమై కూడా ప్రభుత్వం తగు విధంగా స్పందించి ఆ పంట నష్ట పోయిన రైతులకు ఖచ్చితంగా నష్ట పరిహారం యివ్వవలసిందిగా కోరుతున్నాము.

అలాగే నల్గొండ జిల్లాలో మంచి నీటి సమస్య వుంది. కరువులో ఇంకా విపరీతమైన మంచి నీటి సమస్య యిక్కడ ఏర్పడింది. కనీసం బోర్సు వేసుకుందామన్నా కూడా అక్కడ మంత్రులు, కలెక్టర్సు బోర్ వెల్సు వేసేందుకు నిధులు లేవు, కాబట్టి బోర్‌వెల్స్ వేసేందుకు అవకాశం లేదు అని చెబుతున్నారు. ఎంత సేపూ ట్యాంకర్ ద్వారానే నీళ్లు తీసుకోవాలని, వాటినే ఉపయోగించుకోవాలని చెబుతున్నారు. అక్కడ బోర్ వెల్ వేసుకునేందుకు కలెక్టరుకు గాని, ఎమ్మెల్యేకు గాని నిధులు లేవు, అవకాశం లేదని అనేక సార్లు చెబుతున్నారు. దానితో మొన్నటి కరువులో అక్కడి ప్రజలు మంచి నీటికి బాగా యిబ్బంది పడ్డారు. అక్కడి పశు సంపద కూడా మంచి నీరు, మేత లేక చాలా నష్టపోవలసి వచ్చింది. వాటిని కబేళాలకు తరలించవలసి వచ్చింది. పశు సంపదను

అమ్ముకోవలసిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో వేల, లక్షల పశువులను రైతులు కోల్పోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం ఈ మంచి నీటి విషయంలో ఒక ఖచ్చితమైన , నిర్దిష్టమైన పథకం ప్రకారం నిధులను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

అలాగే, కరెంటు విషయంలో , అక్కడ వరద నీరు రావడంతో ట్రాన్స్ ఫార్మర్స్ ఓవర్ లోడ్ కావడంతో చెడిపోయాయి. నీరు వచ్చిన తర్వాత ప్రభుత్వం అక్కడ ప్రత్యామ్నాయంగా ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెట్టించాలి. ఈ విధంగా అన్ని సమస్యలపైనా ప్రభుత్వం స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన నివేదిక ప్రకారం, లేకపోతే వివిధ నిపుణులు చెప్పిన అనేక రకాల అభిప్రాయాల ప్రకారం గత 100 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా వరదలు రావడం జరిగిందని , ఆ విధంగా అపారమైన నష్టం జరిగిందనీ మనం గుర్తించాము.

ఈ రోజు కర్నూలు, మహబూబ్ నగర్, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాలలో ప్రజలు తీవ్రమైన యిబ్బందులకు గురవుతున్నారు. ఈ వరదలు వచ్చినప్పుడు వివిధ జిల్లాలలో జన జీవనం పూర్తిగా స్థంభించి పోయింది. ఇది ప్రకృతి వైపరీత్యమే కావచ్చు. కానీ ప్రభుత్వం సకాలంలో స్పందించి సరైన చర్యలు తీసుకోనటువంటి కారణంగా ఈ రోజు జన నష్టం,ఆస్తి నష్టం ఎక్కువగా జరిగిందని, పెద్ద సంఖ్యలో జనం తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

అలాగే ఈ విపత్తును ఎదుర్కోవడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. యుద్ధ ప్రాతిపదిక మీద కదలవలసిన రాష్ట్ర యంత్రాంగం, వివిధ శాఖల మధ్య పూర్తి సమన్వయం లేని కారణంగా , సరైన అవగాహనా రాహిత్యం మూలంగా యింకా చాలా గ్రామాలలో ఇసుక మేటలను తీయించడం గానీ, రోడ్లను పునరుద్ధరించడం గాని, అక్కడి వారికి కనీస సహకారం అందించడం గాని జరగలేదు. ఈ విషయాలను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని నేను భావిస్తున్నాను.

మ.1.20

వాస్తవానికి ఇది మానవ తప్పిదం కారణంగా జరిగింది. కేంద్ర జలసంఘానికి సంబంధించిన అధికారులు చాలా స్పష్టంగా పత్రికల్లో, టి.వి.ల్లో చెప్పటం జరిగింది. మేము హెచ్చరించినప్పటికి కూడా రాష్ట్రప్రభుత్వం పెడచెవిన పెట్టింది కాబట్టే, రాష్ట్రప్రభుత్వం సరిగా స్పందించలేదు కాబట్టే ఈ 5 జిల్లాల్లో ఇంత నష్టం జరిగిందని చెప్పటం జరిగింది. మేము ఏదైతే సూచన ఇచ్చామో, మేము ఏవైతే హెచ్చరికలు చేశామో వాటిని అధికారులు వినిపించుకోలేదు, ప్రభుత్వం మరియు అధికారులు సకాలంలో స్పందిచలేదు కాబట్టే నష్టం జరిగిందని చెప్పి కేంద్ర జలసంఘం అధికారులు చాలా స్పష్టంగా చెప్పటం జరిగింది. చాలా జిల్లాల్లో చాలా రోజులనుండి డిమాండ్స్ ఉన్నాయి. కర్నూలు పట్టణానికి రిటైనింగ్ వాల్ కట్టాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ జరుగుతున్నప్పటికీ దానిని మనం పట్టించుకోవటంలేదు. మంత్రాలయం దేవాలయానికి రిటైనింగ్ వాల్ కావాలని చెబుతున్నప్పటకీ దానిని పట్టించుకోవటంలేదు. వరదల కారణంగా శ్రీశైలం పవర్ ప్రాజెక్ట్‌కు ఒక రిటైనింగ్ వాల్ కట్టటం జరిగింది. అది పూర్తి స్థాయిలో కట్టని కారణంగా ఆ రిటెయినింగ్ వాల్ కూడా ఓవర్‌ఫ్లో అయిపోయి శ్రీ శైలం పవర్ ప్రాజెక్ట్‌లో కూడా నష్టం జరిగింది. ప్రాజెక్ట్‌లలో ప్రాపర్ మెయింటెనెన్స్ లేదు. శ్రీశైలానికి సంబంధించి గేట్లు ఓపెన్ చేయటం కోసం అక్కడ ఉన్నటువంటి సిబ్బంది ఎంత కష్టపడ్డారో మనందరకు తెలుసు. దీనివలన శ్రీశైలం పవర్ ప్రాజెక్ట్‌కుగాని, సాగునీటి ప్రాజెక్ట్‌కుగాని చాలా ఇబ్బంది అయినది. ప్రాజెక్ట్‌లు నిర్మాణం చేయబోయే ముందు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల రక్షణ విషయంలో సరైన

జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు కడుతున్న సాగునీటి ప్రాజెక్ట్‌లపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పాత తప్పిదాలనుండి గుణపాఠం నేర్చుకోవాలని మనవిచేస్తున్నాను. ఎమర్జెన్సీ యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలి. శ్రీశైలం పవర్ ప్రాజెక్ట్‌వద్ద టార్చ్‌లైట్స్ కూడా ఉంచుకోనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు మనం ఏరకంగా ఎదుర్కొంటామో ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. సుంకేశుల ప్రాజెక్ట్ నిర్మాణంలో జాగ్రత్త తీసుకోలేదు. అధికారుల మధ్య సమన్వయం లేని కారణంగా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రాజెక్ట్‌ల భద్రతపైగాని, వస్తున్న నీరు, ఉన్నటువంటి నీరు ఆధారంగా సాగునీటి ప్రాజెక్ట్‌లనుండి నీటిని విడుదల చేయటంలోగాని సరైన నిర్ణయం తీసుకోవాలి. సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ విషయంలో ఎక్స్‌పర్ట్స్ నిర్ణయం తీసుకోవాలి. నీరు వదలాలా, వదలకూడదా, ఎంత నీరు వస్తుంది, కేంద్ర జలసంఘం ఎటువంటి హెచ్చరికలు చేసింది, మనం ఏ రకమైన యాక్టివిటీ తీసుకోవాలి అనే విషయాలలో ఎక్స్‌పర్ట్స్ కమిటి ఎక్కడా నిర్ణయం తీసుకోని కారణంగా మనం అనేక రకాలుగా నష్టపోయిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్‌వచ్చి మీ జిల్లాకు చాలా తక్కువ నష్టం జరిగింది, కర్నూలుకు ఎక్కువ నష్టం జరిగిందని చెబుతారు. కర్నూలుకు వచ్చి మీ జిల్లాలో ఒక్క టౌన్‌కు తప్ప నష్టం జరగలేదు, మహబూబ్‌నగర్‌లో చాలా గ్రామాలు నష్టపోయాయని చెబుతారు. కృష్ణా జిల్లాకు వచ్చి మీ వద్ద పెద్దగా ఆస్తి నష్టం జరగలేదు, కర్నూలు, మహబూబ్‌నగర్‌లలో చాలా ఆస్తి నష్టం జరిగింది, మీరు పెద్దగా ఆందోళన చెందవలసిన పనిలేదని అంటారు. అదేవిధంగా గుంటూరు, మిగతా జిల్లాలకు వచ్చి మీ వద్ద చాలా తక్కువగా జరిగింది, మిగతా జిల్లాలలో ఎక్కువ జరిగింది, కాబట్టి మీరు బాధపడవలసిన పనిలేదని అంటారు. సెక్రటేరియట్‌లో కూర్చుని మన రాష్ట్రంలో చాలా తక్కువ జరిగింది, కర్ణాటకలో చాలా ఎక్కువ జరిగిందని చెబుతారు. వస్తున్న నష్టాన్ని నివారించటంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఎంతెంత చేయాలో అంత చేయలేదు. అర్ధరాత్రివరకు కూర్చున్నాము, రాత్రంతా సెక్రటేరియట్‌లో జాగారం చేశాము అంటున్నారు. సెక్రటేరియట్‌లో జాగారం చేస్తే సమస్య పరిష్కారం కాదు. ఫీల్డ్ లెవెల్లో ఉండి ఎదుర్కోవలసిన ఆఫీసర్స్ సరైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోని కారణంగా ఈ విపత్తు వాటిల్లిన విషయాన్ని ఈరోజు ముఖ్యమంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను. కేంద్ర జలసంఘం హెచ్చరికలు చేసిన విషయం వాస్తవమా, కాదా అనేది ఈ రోజు ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉన్నది. కేంద్ర జలసంఘం ఇచ్చిన సూచనలు మన ప్రభుత్వం పాటించిందా, లేదా అనేది ఈరోజు తేలాల్సిన అవసరం ఉన్నది. కేంద్ర జలసంఘం హెచ్చరికలకు వ్యతిరేకంగా అక్కడ ఉన్న అధికారులు స్పందించిన విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నష్టం తగ్గించటానికి చర్యలు తీసుకోవటంలో ఎవరు వైఫల్యం చెందారు, కారణం ఎవరనే విషయాల్లో సమగ్రమైన దర్యాప్తు జరగాలి. ఈరోజు 5 జిల్లాల్లో జరిగింది. కేంద్ర జలసంఘం ఇచ్చిన హెచ్చరికలను ఈరోజు అధికారులు ఎందుకు పట్టించుకోలేదనే విషయాలపై సమగ్రమైన దర్యాప్తుచేసి కేంద్ర జలసంఘానిది తప్పా, రాష్ట్ర అధికారులది తప్పా, రాజకీయ నాయకుల ఆదేశాలు విన్నారా, ఏ కారణంగా ఇంత నష్టం జరిగిందనే విషయం తేల్చాలి. వర్షం ఎక్కువ వచ్చింది, వరదలు వచ్చాయి, దానితోపాటు మానవ తప్పిదం కూడా ఉన్నది. దీనిపైన సమగ్రమైన దర్యాప్తు చేయాలి. అనేక సాగునీటి ప్రాజెక్ట్‌లు మనం కడుతున్నాము. భవిష్యత్తులో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు. వంద సంవత్సరాల తరువాత ఇంత వరద వచ్చిందని వింటున్నాము. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా రాష్ట్రప్రభుత్వం దీనిపైన ఖచ్చితమైన దర్యాప్తు జరపవలసిన అవసరం ఉన్నది. భవిష్యత్తులో ఇటువంటి మానవ తప్పిదాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రప్రభుత్వం వరదలవల్ల కలిగిన భారీ నష్టాన్ని రూ.12,465 కోట్లుగా గుర్తించి కేంద్రప్రభుత్వ సహాయాన్ని కోరటం జరిగింది. ప్రధానమంత్రి వచ్చారు, కేంద్ర బృందం వచ్చింది. వారు వచ్చి ఏమి చేశారు? ప్రధానమంత్రిగారు వచ్చి వెయ్యి కోట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చారు. వరదలవల్ల వాటిల్లిన నష్టాన్ని మనం ఏరకంగా పూరించుకోబోతున్నాము? ఈరోజు రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అడగవలసిన అవసరం ఉన్నది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపైన కేంద్రప్రభుత్వాన్ని రూ.10,106 కోట్లు అడిగాము. అధ్యక్షా, కరువు మనకు ఎప్పుడు వచ్చింది? జులై, ఆగస్టులలో కరువు వచ్చింది. ఆగస్ట్‌లో అంచనా వేసినట్లు ఈరోజు ప్రభుత్వం చెప్పింది. ఆగస్ట్‌లో కేంద్రప్రభుత్వాన్ని రూ.10,106 కోట్లు కరువు సహాయం కోసం అడిగితే ఇంత వరకు చెయ్యి విదిలించలేదు. చెయ్యిగుర్తుమీద ఓటు గుద్దిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇంతవరకు చెయ్యి విదిలించలేదు. ఒక్క నయాపైసా రాలేదు. వరదల నష్టంపై రాష్ట్రప్రభుత్వం సుమారు రూ.12,000 కోట్లు అడగటం జరిగింది. కేవలం రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చారు. ముఖ్యమంత్రిగారిని, రెవెన్యూ మంత్రిగారిని నేను అడుగుతున్నాను. మీరు అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లండి. వరదలు, కరువుకు సంబంధించి రాష్ట్రానికి వాటిల్లిన నష్టం విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌పట్ల వివక్షత చూపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నది, ఢిల్లీలో కూడా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నది. కాని బీహార్‌లో బి.జె.పి.కి సంబంధించిన ప్రభుత్వం అధికారంలో ఉన్నది. అక్కడ ఎక్కువ సహాయం చేశారు. కాని కాంగ్రెస్ అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రానికి సరైన న్యాయం చేయటంలో కేంద్రం విఫలమైనది. రోశయ్యగారుగాని, రాష్ట్రప్రభుత్వంగాని కేంద్రంనుండి సహాయం రాబట్టుకోవటంలో వైఫల్యం చెందారనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా భేషజాలకుపోకుండా మీరు పోరాటం చేసైనా తీసుకురండి. మీరు పోరాటం చేయలేకపోతే మేమందరం కలసి వస్తాము. కేంద్రప్రభుత్వంవద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకెళ్లి కరువు, వరదల విషయంలో కేంద్రంనుండి రావలసిన సహాయం కోసం కలసికట్టుగా పోరాడదాము. ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ ఆలోచన చేయాలి.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విషయానికివస్తే హైదరాబాద్‌లో ఏదైనా జరిగితేనే డిజాస్టర్ మెనేజ్‌మెంట్ ఉండదు. వచ్చి మ్యాన్‌హోల్స్ లేపిపోతారు. ఈ రోజు వరదలు వస్తే హైదరాబాద్‌నుండి మునిసిపల్ సిబ్బందిని పంపవలసిన పరిస్థితి ఉన్నది. ఎక్విప్‌మెంట్ ఉండదు, ఏ రకమైన సపోర్ట్ ఉండదు. మనకు అనేక రకాలైన అనుభవాలు ఉన్నవి. మనం అనేక రకాలైన తుఫాన్లను ఎదుర్కొన్నాము. ఆ తుఫాను వచ్చే జిల్లాల్లో ఆ సిబ్బందికి కొద్దోగొప్పో ఎక్స్‌పీరియన్స్ ఉన్నది. మహబూబ్‌నగర్, కర్నూల్‌లోని వారికి ఏరకమైన అనుభవం లేని కారణంగా పూర్తిగా నష్టపోయాము. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ముందు జాగ్రత్తగా కావలసిన వ్యవస్థను ఏర్పాటుచేసి, సిబ్బందికి ఆ రకమైన శిక్షణ ఇవ్వాలి. కర్నూలులో మునిసిపల్ సిబ్బంది ఇళ్లే పోయాయి. వారి పిల్లలు అక్కడ అల్లాడుతుంటే వారు బయటివారికి ఏవిధంగా సహాయం చేస్తారు? కాబట్టి ఆ సిబ్బందిది కూడా తప్పులేదు. దీనికి సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ అధికారుల ముందు పెట్టాలి, ప్రభుత్వ యంత్రాంగం ముందు పెట్టాలి. ఈ రకమైన డిజాస్టర్ వచ్చినప్పుడు ఏరకంగా ఎదుర్కోవాలనే విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించుకోవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను. శ్రీశైలం తెగిపోతుంది, నాగార్జునసాగర్ తెగిపోతుంది, ప్రకాశం బ్యారేజ్ తెగిపోతుంది, మిమ్మల్ని మీరు కాపాడుకోండి, నేనేమీ చేయలేను అని చెప్పారు. ఒక ముఖ్యమంత్రిగారు ఆ రకంగా ప్రకటిస్తే ప్రజల్లో ఎటువంటి భయానకమైన పరిస్థితి వస్తుందో ఒక్కసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. మేమేమీ చేయలేము, కర్ణాటకనుండి నీరు వచ్చేస్తుంది, ఏమైపోతుందో, ఏమో అంటున్నారు. ఒక ముఖ్యమంత్రిగా మేము ఉన్నాము, ఎటువంటి విపత్కర పరిస్థితి

వచ్చినప్పటికీ, నిజంగా నాగార్జునసాగర్, శ్రీశైలం, ప్రకాశం బ్యారేజ్‌లు తెగిపోయే పరిస్థితి వచ్చినప్పటికీ మేమందరం ఉన్నాము, మీరు ధైర్యంగా ఉండండి అని ధైర్యం చెప్పవలసిన ప్రభుత్వం మీ సంగతి మీరు చూసుకోండి, సమస్యను మీరే ఎదుర్కోండి, మేమేమీ చేయలేము, దేవుడి మీదే భారం వేశామని సెక్రటేరియట్‌లో అర్ధరాత్రివరకు కూర్చుని ప్రకటనలు ఇస్తే అది డిజాస్టర్ మేనేజ్‌మెంటా?

**మ.1.30**

కాబట్టి ప్రభుత్వం ఏ రకంగా వైఫల్యం చెందిందో మీ దృష్టికి తీసుకొస్తున్నాను తప్ప విమర్శించడం లేదు. ఏ రకంగా ప్రభుత్వం వరదల సమయంలో బాధ్యతా రహితంగా వ్యవహరించిందో మీ దృష్టికి తేవడం జరిగింది. సిడబ్ల్యుసి పైన ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే సిడబ్ల్యుసి పైన ప్రభుత్వం, మంత్రులు, అధికారులు అందరూ చిర్రుబుర్రులాడుతున్నారు. వరదల సమయంలో సిడబ్లుసి వారు సూచనలిచ్చారని నేషనల్ ఛానల్స్ మొదలుకొని తెలుగు ఛానల్స్ వరకు చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. కాని వాళ్ల సూచనలు ఏ మాత్రం మన అధికారులు అమలు చేయలేదు. పాటించలేదు. వాళ్ల సూచనలు పాటించకుండా మీ సంగతి చూస్తామని వాళ్ల పైన అధికారులు, మంత్రులు చిర్రుబుర్రులాడడం ఎంతవరకు సమంజసమని నేను తెలియజేస్తున్నాను. సిడబ్ల్యుసి అనేది ఒక వ్యవస్థ. ఒక సిస్టం. ఆ సిస్టం ఇచ్చిన సూచనలను మనం గౌరవించాలి.ఒక వేళ సూచనలలో పొరపాటు చేస్తే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలి తప్ప వారిచ్చిన సూచనలను ఏ మాత్రం పాటించకుండా వాటి అమలులో పూర్తిగా వైఫల్యం చెంది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సిడబ్లుసి పైన చిర్రుబుర్రులాడితే ఏం లాభమని నేను అడుగుతున్నాను.

అదేవిధంగా మనకు కమిటీ ఆన్ ఇంట్రిగ్రేటెడ్ ఆపరేషన్ ఆఫ్ క్రిష్ణా, పెన్నా రివర్స్ బేస్‌డ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అనేది ఒకటి ఉంది. ఈ కమిటీ సమావేశం ఎక్కడా జరగలేదు. ఏ రివర్‌లో ఎంత వాటర్ వస్తుంది, ఎంత నీరు వదలాలి, ఏ సమయంలో వదలాలి, ఇలాంటి విషయాలను, కేంద్ర జల సంఘంతో ఎప్పుడు, ఎలా సంప్రదించాలి, కర్నాటక ప్రభుత్వంతో ఏ రకంగా సంప్రదించాలి, వాళ్లు ఎంత నీరు వదులుతున్నారు, ఇలాంటి విషయాలను కూడా ఏ మాత్రం పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. ప్రజల్ని గాలికొదిలేసేవిధంగా మాట్లాడింది. వరదలొచ్చి మూడు నెలలయింది. మేం మొన్ననే రాజోలికెళ్లాము. మొన్నటి వరదల్లో మగ్గాలు, ఇళ్లు, ఆస్తులు, తమ సర్వస్వం పూర్తిగా కోల్పోయిన రాజోలిలోని చేనేత కార్మికులను ఆదుకోవడానికి సిరిసిల్ల తరహా ప్యాకేజీని అమలు చేస్తామని చెప్పారు. ఇంతవరకు అమలు చేయలేదు. ఇంకా ఎప్పుడు అమలుచేస్తారు? మొన్నటి వరదల్లో సర్వస్వం కోల్పోయిన, రైతులకు, చేనేత కార్మికులకు, ప్రజానీకానికి రాష్ట్రంలోని అనేక సామాజిక సంస్థలు, బస్తీ అసోసియేషన్లు, కాలనీ అసోసియేషన్లు, వందలాది, వేలాది లారీలలో ఆహారం, దుస్తులు, వంట సామాగ్రి, ఇతర వస్తు సామాగ్రి అందించడం మొదలైన పద్ధతుల్లో సహాయసహకారాలు అందించడం వల్లనే వాళ్లు ఈ విధంగానైనా బ్రతుకుతున్నారు తప్ప ప్రభుత్వమందించిన సహాయంతో మాత్రమే అయితే బ్రతకలేని పరిస్థితి ఉండేది. అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి వరద సహాయక చర్యల అమలుపై అన్ని పార్టీల వారితో సమీక్షించి ఇంకా అవసరమైన చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి గారు సెక్రటేరియట్‌లో ఒక మీటింగ్‌లో చెప్పడంజరిగింది. కాని అది క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఇప్పటికైనా మీరు జిల్లాల వారీగా, మండలాల వారీగా అఖిలపక్ష పార్టీల సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు ఏ విధంగా అమలు చేయడం జరిగింది, ఇంకా చేయవలసింది ఏమిటి, దానిని ఏ విధంగా చేపట్టాలి అనే పద్ధతిలో

ఈ అంశాలన్నింటినీ సవివరంగా సమీక్షించి ఇంకా అవసరమైన సహాయ కార్యక్రమాలను తక్షణమే చేపట్టాలి. ఆర్థికపరమైనఇబ్బందులను పట్టించుకోకుండా ఖచ్చితంగా వెంటనే చేపట్టాల్సిన అవసరమున్నది. ఎందుకంటే ఒకపక్కన సామాజిక సంస్థల సహాయ కార్యక్రమాలే తప్ప ప్రభుత్వ పరమైన సహాయ కార్యక్రమాలు వరద బాధితులకు ఇంతవరకు అందలేని పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వపరంగా వారికి అవసరమైన సహాయ కార్యక్రమాలను అమలు చేయాల్సిన అవసరమున్నది. అట్లాగే కరువు ప్రాంతాలకు సంబంధించి కూడా త్రాగు నీరు లభించని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఆ ప్రాంతాలకు త్రాగు నీరు అందించే చర్యలను చేపట్టాల్సిన అవసరమున్నది. దీని కోసంమీకు చేతనైతే కేంద్ర సహాయాన్ని అధికంగా తీసుకురావలసిన అవసరమున్నది. మీకు చేత కాకపోతే అన్ని రాజకీయ పార్టీలం మీతో కలిసివస్తాము. కేంద్ర ప్రభుత్వంతో పోరాడి అయినా సాధించుకుందాము. ఎందుకంటే బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని పార్టీలతో కలిసికట్టుగా ఢిల్లీకివెళ్లి ప్రధాన మంత్రి గారితో మాట్లాడి, హెచ్చరించి ఆర్థిక సహాయం పై ఒత్తిడి తెచ్చి ఒక ప్రత్యేక ప్యాకేజీని సాధించుకోవడం జరిగింది. మనం కూడా ఆ రకమైన పద్ధతుల్లో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆర్థిక సహాయం పొంది వరద బాధిత ప్రజలను, కరువు బాధిత ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, 2009 సంవత్సరం ఏం సంవత్సరమో ఏమో తెలియదు కాని అన్నీ నష్టాలే, కష్టాలే, సంక్షోభాలే మనం చూస్తున్నాము. కరువు సంక్షోభం, వరద సంక్షోభం, ముఖ్యమంత్రి గారు చనిపోవటం, రాజకీయ సంక్షోభం, ఆర్థిక సంక్షోభం, జబ్బుల సంక్షోభం ...... కొత్త కొత్త జబ్బులు వస్తున్న పరిస్థితి ఉన్నది. ఇలాంటి పరిస్థితులన్నీ మనం ఈ 2009వ సంవత్సరంలో చూడవలసివస్తున్నది. సంతోషకరమైన పరిస్థితి ఈ 2009వ సంవత్సరంలో మనం చూడలేకపోతున్నాము. ముమ్ముందైనా మనం చూస్తామని ఆశ పడుతున్నాము. మన రాష్ట్రంలో మొదట కరువు 981 మండలాలలో ఏర్పడిందని ప్రభుత్వం ప్రకటించింది. తరువాత దానికి అదనంగా 87 మండలాలను చేర్చి మొత్తం 1,068 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించటం జరిగింది. పంటనష్టం అనేదానిని మూడు రకాలుగా అంచనా వేస్తారు. ఒకటి పెట్టుబడి అంటే విత్తనాలు, ఎరువులుమొదలైనవి రెండవది దిగుబడిని దృష్టిలో పెట్టుకొని లెక్కిస్తారు. జీవో నెంబర్ రెండు ప్రకారం ఎకరాకు రూ. 1800/-ల చొప్పున నష్టం అనేది అంచనా వేస్తారు. ఏరకంగా చూసినా పైన పేర్కొనబడిన మూడు రకాల అంచనాల ప్రకారంపదివేల కోట్ల రూపాయలుగా పంట నష్టాన్ని అంచనా వేయవలసివుంటుంది. పదివేల కోట్ల రూపాయల పంట నష్టం జరిగితే మీరు రూ. 3007 కోట్లుగా మాత్రమే అంచనా వేయటం జరిగింది. ఇది ఏ రకంగానూ శాస్త్రీయం కాదు. అంత పెద్దయెత్తున నష్టం జరిగినప్పుడు ఇంత తక్కువగా తప్పుడు అంచనా వేశారు. ఈ రూ. 3007 కోట్లలో కూడా కేవలం రూ. 471 కోట్లు మాత్రమే మీరు జిల్లా కలెక్టర్లకు విడుదల చేశారు. మీరు విడుదల చేసిన ఇంత తక్కువ డబ్బును దేనికి ఎంత ఇవ్వాలో అర్థం కాక జిల్లా కలెక్టర్లు సకాలంలో సక్రమంగా దానిని ఉపయోగించుకోలేకపోతున్నారు. కాబట్టి సకాలంలో మీరు ఆ డబ్బు ఉపయోగించుకోకపోతే అది కూడా క్యాన్సిల్ చేస్తామనే పద్ధతిలో మీరు చెప్పటంజరుగుతున్నది. 15 సంవత్సరాలుగా ప్రతి ఏటా రాష్ట్రమంతటా కాకపోయినా ఏవో కొన్ని జిల్లాలలో అయినా ఎక్కడో ఒక చోట ఏటా కరువు వస్తునే ఉన్నది. కాబట్టి కొన్ని ప్రాంతాలకో లేక కొన్ని జిల్లాలకో పరిమితమైనా ప్రతి ఏటా గత 15, 20 సంవత్సరాల నుండి ఏదో ఒక రూపంలో వస్తూనే ఉన్నది. కరువు వచ్చినప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా వంటివి అమలు చేయాల్సిన అవసరమున్నది. పంటల బీమా పథకంక్రింద కేంద్రం నుంచి వచ్చిన డబ్బు, రాష్ట్రం యొక్క డబ్బు అన్నీ కలిపి అనంతపురం, కడప జిల్లాలలోనే కొన్ని వందల కోట్ల రూపాయల మేరకు అమలు చేయటం జరుగుతున్నది. అంటే మీకు అనంతపురం, కడప

జిల్లాలు తప్ప మిగతా రాష్ట్రం పట్టలేదా? అంత డబ్బు ఇచ్చినా అక్కడ కూడా అందటం లేదని ఆవేదన చెందుతున్నారు. కాని పంట నష్టపోయిన రాష్ట్రంలోని మిగతా జిల్లాల రైతుల పరిస్థితి ఏమిటని అధికారులు ఎంత మాత్రం ఆలోచించటం లేదు. వాళ్ల గురించి పట్టించుకోవటం లేదు. ఈ విషయంలో అధికారులు ఏమి చేస్తున్నారు, మీ ప్రభుత్వం ఏమి చేస్తుందని ఇవ్వాళ రాష్ట్ర రైతాంగం అడుగుతోంది.

మ.1.40

దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం లక్ష ఎకరాలలో బత్తాయి తోటలు పూర్తిగా పాడయ్యాయి. ఈ తోట లైఫ్ 15, 20 సంవత్సరాలుంటుంది. 15, 20 సంవత్సరాల వరకు ప్రతి యేటా రైతుకు పెద్ద ఎత్తున లాభాలు తీసుకొచ్చే పంట అది. అటువంటిది కరెంటు లేకపోవడం వల్ల, గ్రౌండ్ వాటర్ పడిపోయి బోర్లలో నీళ్లు లేక మొత్తం లక్ష ఎకరాలలో బత్తాయి తోటలు నష్టపోయిన విషయాన్ని పోయిన బడ్జెటు సమావేశాలలో సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాం . ఇప్పటి వరకు ఒక్క బత్తాయి రైతుకు గానీ, ఒక్క ఎకరాకు గానీ పది రూపాయలు మీరు సహాయం చేసిన పరిస్థితి లేదు. ఆ రైతులు ఏ రకంగా బతకాలి, వాళ్లు వ్యవసాయ రంగంలో నిలబడి ఏవిధంగా వ్యవసాయం చేస్తారో మీరు ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది.

పశుసంవర్థక విషయానికి వస్తే – కంటిన్‌జెన్సీ ప్రణాళిక క్రింద మీరు రూ. 128.50 కోట్లు పెట్టారు, కానీ మీరు ఇచ్చింది మాత్రం రూ. 3.50 కోట్లు మాత్రమే. రూ. 3.50కోట్లు ఇచ్చి దీంతో మేమేదో ఆదుకుంటున్నామని చెబుతున్నారు. రూ. 128.50కోట్లు ఎక్కడ, రూ. 3.50కోట్లు ఎక్కడ? అసలు ఏమైనా సంబంధం వుందా? చెప్పండి. జరిగినటువంటి నష్టానికి, ఇచ్చే సహకారానికి ఏమి పోలిక లేకుండా ఆ రకమైన సహాయక చర్యలు చేపడితే ఇక రైతులు ఏవిధంగా నిలబడతారో మీరు ఈరోజు ఆలోచించవలసిన అవసరం వుంది. అదే విధంగా మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే, బోర్లన్నీ ఎండిపోతుంటే రాష్ట్రం మొత్తానికి మీరు రూ. 18.50కోట్లు విడుదల చేశారు. ఈ 18.50 కోట్లతో రాష్ట్ర ప్రజలందరూ మంచినీళ్లు తాగి బతుకుతారా? మీరు ఇచ్చింది ఒక్క జిల్లాకు కూడా సరిపోని పరిస్థితి వుంది. మీరు ఈరకంగా వ్యవహరించడం మూలంగా కరువుకు గురైన ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ. 1200 కోట్లు విడుదల చేస్తామన్నారు, ఇంతవరకు విడుదల చేయలేదు. ఈ పథకానికి సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయకపోవడం వల్ల ఈరోజు పనులు చేసిన వ్యవసాయ కూలీలకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అదే విధంగా వారికి పనులు చూపించే పరిస్థితి కూడా లేదు. కరువు జిల్లాలను ప్రకటించారే తప్ప కరువు నిధులు విడుదల చేయలేదు. కరువుకు గురైన ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఇప్పటికీ కూడా సాయం కోసం వారంతా ఎదురు చూస్తున్నారు. పంట నష్టపోయిన వారికి ఏరకమైన సహాయం అందలేదు. ఇది వాస్తవం . ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టిపెట్టి నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజానీకాన్ని ఆదుకోవడానికి కావలసిన ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

వరదల విషయం గురించి మాట్లాడుతూ, అది ప్రకృతి వైపరీత్యమని చెబుతున్నారు. అది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ వైఫల్యం . ఒక దూరదృష్టి, ఆలోచన లేకపోవడం వల్ల మొన్న వచ్చిన వరదల మూలంగా తీరని నష్టం వాటిల్లింది. ఎందుకంటే ముందుగానే సెంట్రల్ వాటర్ కమిషన్ వాళ్లు హెచ్చరించారు. రెండు రోజుల ముందే వాళ్లు హెచ్చరించారు. ఇప్పుడున్నటువంటి వరదల మూలంగా దగ్గర దగ్గర 25 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చే పరిస్థితి వుందని, శ్రీశైలం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీ దిగువ భాగంలో వున్న వారికి ప్రమాదం ఉంటుందని చెప్పారు. ఆనాటికి ఈ ప్రాజెక్టుల కెపాసిటీ చూస్తే – వచ్చే నీళ్లలో సగం భాగం మాత్రమే నిలువ చేసుకునే సామర్థ్యం వాటికుంది. మిగతా సగం వాటర్ పంపించాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సెంట్రల్ వాటర్ కమిషన్ వాళ్లు హెచ్చరించారు. కానీ నాగార్జునసాగర్ మొత్తాన్ని ఖాళీగా పెట్టి, శ్రీశైలం ప్రాజెక్టును మాత్రం బాగా నింపి పెట్టారు. పైనుంచి 25 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది, క్రింద మొత్తం గేట్లు లేపినా 11 లక్షల క్యూసెక్కుల కంటె ఎక్కువ నీరు పోయే పరిస్థితి లేదు. దాని వల్ల వచ్చే నీళ్లంతా స్టాక్ అయిపోయి బ్యాక్‌వాటర్‌తో నష్టం జరిగింది. అందుకనే ఇది ప్రభుత్వ వైఫల్యం, మానవ తప్పిదం . ముందు చూపు, ఆలోచన లేకపోవడం వల్ల, సెంట్రల్ వాటర్ కమిషన్ హెచ్చరించినా కూడా మీరు పట్టించుకోక పోవడం వల్ల జరిగినటువంటి నష్టమే తప్ప మరొకటి కాదని ప్రభుత్వం, ఇంజినీరింగ్ అధికారులందరూ గుర్తించవలసిన అవసరం వుంది. భవిష్యత్తులో ఇటువంటి నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ వరదల వల్ల ఒక్క కర్నూల్ పట్టణానికే రూ. 1500కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. రూ. 1500కోట్ల నష్టం జరిగితే ప్రభుత్వం చేసిన సహాయం ఏమిటి? ఈ విషయంలో ప్రభుత్వం కంటె ప్రజలే ఎక్కువ సహాయం అందించారు. ఎక్కడికక్కడ స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, రాజకీయ పార్టీలు, ఎవరికి వాళ్లు ముందుకు వచ్చి, లారీలకు లారీలు బియ్యం, బట్టలు, సామాన్లు ఎంతో ఉదారంగా అందజేసి సహాయం చేశారు. వరదలకు గురైన ప్రజలను ఆదుకునే విషయంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అనేకమైన సహాయ సహకారాలు అందించి వారికి ప్రాణ నష్టం లేకుండా కాపాడడం జరిగింది. ఇప్పుడైన ప్రభుత్వం ఆలోచించాలి. ఇప్పుడు మహారాష్ట్రతో పంచాయితీ, కర్ణాటకతో పంచాయితీ, ఇప్పుడు తెలంగాణా వస్తే తెలంగాణాకు ఆంధ్రాకు పంచాయితీ, మొత్తం కృష్ణా, గోదావరి జలాలు ఎక్కడ ప్రారంభం అవుతాయో, ఎక్కడ ఎండ్ అవుతాయో – ప్రారంభం నుంచి ఎండ్ అయ్యే వరకు నీళ్లు ఎక్కువైనపుడు తగాదాలే, నీళ్లు తక్కువైనప్పుడూ తగాదాలే. వరదలు ఎక్కువైనప్పుడు తగాదాలే, వరదలు లేనప్పుడూ నీళ్ల దగ్గర సమస్యలే. నీటి విషయంలో దేశం మొత్తం ఆలోచించి జాతీయ స్థాయిలో నీటి వనరుల శాఖ, సెంట్రల్ వాటర్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ విషయాన్ని పెట్టి, ఇక్కడ నుంచి అక్కడి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు లేకుండా, కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుని ఈ జల వనరులను వాళ్ల మేనేజ్‌మెంటు క్రింద నడపకపోతే మాత్రం వచ్చే కాలంలో రాష్ట్రాలకు రాష్ట్రాల మధ్య తగాదా, జిల్లాలకు జిల్లాలకు మధ్య తగాదా, ప్రాజెక్టుకు ప్రాజెక్టుకు మధ్య తగాదాలు వచ్చే ప్రమాదం వుంది. దీన్ని ఇప్పటి నుంచి సీరియస్‌గా ఆలోచించకపోతే, వరదలు వచ్చినా నష్టమే, రాకపోయినా నష్టమే కాబట్టి ప్రభుత్వం వైపు నుంచి ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీశైలం విద్యుత్ ప్లాంటు 1996లో ఒకసారి మునిగింది. అప్పుడే వాళ్లు చెప్పారు, ఎప్పుడైనా ఈ ప్రమాదం ఉంటుందని. మళ్లీ పెద్ద ఎత్తున వరదలు వచ్చినపుడు ఈ ప్రమాదం ఉంటుందని చెప్పినా ఆ జాగ్రత్తలు తీసుకోవాలా వద్దా? తీసుకోలేదు. మరొకసారి నష్టం జరిగింది. వేల కోట్ల రూపాయల నష్టం జరిగే పరిస్థితి ఏర్పడింది. కరువు గానీ, వరదలు గానీ ఈ రెండింటి మూలంగా మనకు రూ. 21వేల కోట్ల నష్టం వాటిల్లింది. సోనియాగాంధీగారు వచ్చి చూసి వెళ్లారు, ప్రధానమంత్రిగారు వచ్చి చూసి వెళ్లారు. రూ.

1000కోట్లు ఇస్తామని ప్రధానమంత్రిగారు చెప్పారు. రూ. 1000కోట్లు ఇస్తామని చెప్పి రూ. 500 కోట్లు మాత్రమే ఇచ్చారు. రూ. 21వేల కోట్ల నష్టం జరిగితే, ఇస్తామన్న రూ. 1000కోట్లు కూడా ఇవ్వకుండా రూ. 500కోట్లు మాత్రమే ఇచ్చారు. మా రాఘవరెడ్డిగారు చెప్పేవారు, ' ఊరికో కోడి, ఇంటికో ఈక ఇచ్చినట్లుగా వుంటుంది ' అని. ఊరికో కోడి ఇచ్చినట్లుగానే ఉంటుంది గానీ వాడికి తినడానికి ఏమీ ఉండదు. అటువంటపుడు రూ. 500 కోట్లతో ఈ నష్టాన్ని ఏవి ధంగా భరించగలమో ఆలోచించవలసిన అవసరం వుంది.

సార్, తమరి నియోజకవర్గానికి కూడా వచ్చాను. మీరు ఆరోజు కనిపించలేదు. అక్కడ కరకట్టలను జాగ్రత్త తీసుకుని కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి వున్నట్లయితే ఈ ప్రమాదం వుండేది కాదు. ముందే హెచ్చరించారు, అక్కడ వాటర్ లీక్ అవుతోంది, పైపులు వేసి ఆ నీటిని బయటకు కొట్టాలని చెప్పారు. కరకట్టలు సరిగా వేయకపోవడం వల్ల గుంటూరు జిల్లాలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. 5500 ఎకరాలకు నష్టం జరిగింది. వెయ్యి ఇళ్లు దెబ్బతినడం జరిగింది. ఐఏవై క్రింద ఇళ్లు మంజూరు చేసి వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. చివరగా నేను చెప్పేదేమంటే – ఈ కరువు, వరదల మూలంగా నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలి. వాళ్ల రుణాలన్నింటినీ మాఫీ చేయాలి. తిరిగి వారికి రుణాలు ఇప్పించే ఏర్పాట్లు చేయాలి. అదే విధంగా ఎరువులు, విత్తనాలను పూర్తి స్థాయిలో సబ్సిడీ తో ఇచ్చి వారిని ఆదుకోవాలి. చనిపోయిన అన్ని రకాల జంతువులకు సంబంధించి నష్టపరిహారం ఇవ్వవలసిన అవసరం వుంది. పొలాలలో ఇసుక మేట వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి. నష్టపోయిన అనేక మంది మత్స్యకారులకు సంబంధించి సహాయక చర్యలు చేపట్టాలి. ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు మంజూరు చేయించాలి. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. వారికి కావలసిన రుణాలను అందజేయాలి. చేతి వృత్తుల వారికి కావలసిన రుణాలు అందించి, సహాయక చర్యలు చేపట్టి వారిని నిలబెట్టాలి. దీంట్లో ప్రభుత్వ వైఫల్యం చాలా వుంది. దాని వల్ల ఈ నష్టం జరిగింది. దూరదృష్టితో ఆలోచించి కరువు వచ్చినా, వరదలు వచ్చినా నిలబడి తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. ముందు ముందు ఆ రకమైన చర్యలు గైకొని ఎటువంటి నష్టం జరగకుండా చూసి, సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ : అధ్యక్షా, రంగారెడ్డిగారు ఒక కీలకమైన మాట చెప్పారు. ఆగస్టు నెలలో ఈ సభలోనే సభ దద్దరిల్లేలా వర్షాభావాల గురించి, దుర్భిక్షం గురించి మనం చర్చించుకున్నాం . అక్టోబర్‌లో కనీవినీ ఎరుగని వరద . కృష్ణానది చరిత్రలో లేనటువంటి వరద వచ్చింది. ఇది ప్రకృతి వైపరీత్యమా, మానవ వైఫల్యమా అన్నదానిపై చర్చ జరుగుతోంది. కానీ ఖచ్చితంగా ఒక వైఫల్యం వుందనే విషయాన్ని మనం గుర్తించాలి. రుతుపవనాల మీద ఆధారపడిన దేశంలో , కొంచెం రుతుపవనాలు ఆలస్యమైనా, వర్షం ఎక్కువైనా తట్టుకోలేకపోతున్నామంటే ఇన్నేళ్లుగా మనం ఎక్కడో పొరపాటు చేశాం. అందుచేత పార్టీలకు అతీతంగా వాటర్‌షెడ్ మేనేజ్‌మెంటును పెద్ద ఎత్తున చేపట్టకపోయినట్లయితే ఇబ్బందులు తప్పవు. కృష్ణా నదిలో పది లక్షల క్యూసెక్కులు దాటి ఎప్పుడూ చూడని వాళ్లం, ఈరోజు 25 లక్షల క్యూసెక్కుల నీటిని చూశాం .

మ. 1.50

మరల ఇంకోసారి చూడమనే గ్యారంటీ లేదు. పదివేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అంటే ఒక మధ్యస్థాయి జిల్లా విస్తీర్ణంలో ఒక్క రోజులో వంద మి.మీ.ల వర్షపాతం 24 గంటలలో పడితే అది మూడు లక్షల ఫ్లోకి సమానం . అదే 2లక్షల చ.కి.మీ.లలో 70 ఎం .ఎం . లేక 80 ఎం .ఎం . వర్షపాతం పడితే 25 లక్షల క్యూసెక్కు నీరు వస్తుంది. వర్షం పడినదంతా ఒకేసారి నదులలోకి ప్రవహిస్తే నదులలోని వరదను ఎవరూ ఆపలేరు. అది వెంటనే నదుల్లోకి రాకుండా చేయాలంటే వాటర్‌షెడ్ పథకాలు మినహాయించి ఆ నీటిని ఎక్కడికక్కడ స్థానికంగా నెమ్మదిగా ప్రవహించే ఏర్పాట్లు చేయడం మినహా ప్రపంచంలో మరొక మార్గం లేనేలేదు. ఇప్పటికి దయచేసి ఎన్ఆర్ఇజిపి ప్రోగ్రామ్స్‌లో కొన్ని పథకాల ద్వారా వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలి. లేకపోతే వచ్చే ఐదారు ఏళ్లలో అయినా మనం ఆ చర్యలు చేపట్టాలి.

శ్రీశైలంలో ఒకటవ తేది మధ్యాహ్నానికి 880 అడుగుల నీటిమట్టం ఉంది. ఆ మరునాటికి నీటిమట్టం 894 అడుగులకు పెరిగింది. అంటే 890 ఎఫ్ఆర్ఎల్‌దాటి పోయింది. కర్నూలు ఒకటవ తేది సాయంత్రానికే చాలా వరకు మునిగిపోయింది. ఆ రాత్రి కర్నూలు పట్టణం మునిగిపోతుందేమోనని భయపడ్డాము. శిల్పామోహన్ రెడ్డిగారు, మిగతా పెద్దలు అంతా అక్కడ ఉన్నారు. రెండవ తేది నాటికి శ్రీశైలంలో 7అడుగులు నీళ్లు పెరిగినా, కర్నూలులో నీళ్లు తగ్గడం ప్రారంభం అయింది. అంటే ఇక్కడ మానవ వైఫల్యం ఆ తరుణంలో జరగలేదు. దీర్ఘకాలిక వైఫల్యం ఉంది. ఆ సమయంలో మన అదృష్టమేమిటంటే ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలు రెండూ సహకరించుకున్నాయి. నీటి వివాదాలు ఉన్నప్పటికీ ఆ రోజు సహకరించుకున్నాయి. వర్షం సకాలంలో ఆగిపోయింది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్స్ అన్నీ పూర్తిగా నిండిపోయినా, సమయంలో వర్షం ఆగిపోయింది లేదంటే మునిగేపోయే వాళ్లము. అంతేగాక డెల్టా ప్రాంతంలో వర్షం పడలేదు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఒక్క చుక్క వర్షం పడలేదు. డెల్టా ప్రాంతంలో వర్షం వచ్చి నేల నానిపోయినా, గట్లు నానిపోయినా, సకాలంలో వర్షం పైన ఆగకపోయినా ప్రజలను ఈ ఉత్పాతం నుండి రక్షించడం ఏ ప్రభుత్వ తరం , ఏపార్టీ తరం కాదు. దీనిని నుండి మనం ఒక గుణపాఠం నేర్చుకోవాలి. ఒక వైట్ పేపర్ రిలీజ్ చేద్దాము. ప్రతి గంట ఏమి జరిగింది? ఇకముందు ప్రొటోకాల్స్ ఏమి ఉండాలి? రాష్ట్ర ప్రభుత్వం, కర్నాటక ప్రభుత్వం కలిసి రిజర్వాయర్ నిర్వహణ భవిష్యత్తులో ఎలా చేయాలి? ఇంతకుముందు 25 లక్షల క్యూసెక్కే కదా అని అనడానికి లేదు. ఒకసారి వచ్చింది. ఆ విధంగా ఎప్పుడైనా రావచ్చు. 2లక్షల చదరపు కిలోమీటర్సులో కృష్ణానదీ పరీవాహ ప్రాంతంలో 100 మి.మీ. వర్షపాతం పడితే 25 లక్షల నీరు వచ్చే ప్రమాదం ఎప్పుడైనా ఉంది. దానికోసం దీర్ఘకాలికంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. బండ్సును ఏర్పాటు చేయాలి. కృష్ణానదికి ఇప్పటివరకు 10 లక్షలు, 12 లక్షలు దాటితే మనకు శక్తి లేదు. వచ్చిన నీరంతా రిజర్వాయర్ నిండి క్రిందకు పంపినట్లయితే కృష్ణా నది లేదు, మొత్తం డెల్టా ప్రాంతం అంతా నదిగా ఉండేది. ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు అయినా సరే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎన్‌సిఆర్ఎఫ్ నుండి వచ్చిన నిధులన్నీ తాత్కాలిక తాయిలాల కోసం కాకుండా కృష్ణా నదికి బండ్సును దీర్ఘకాలికంగా బాగుచేయాలి. వరదలు వస్తే కృష్ణా , గోదావరి వద్ద ఉన్న లంక గ్రామాలలోని ఇళ్లు మునగడం మనం 50 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ చూడలేదు. మాకేమి ఫరవాలేదనుకుంటున్నారు . వ్యవసాయం వేరు. లంక గ్రామాలను వీలైనంత వరకు తరలించి సిద్దపడ్డ వారికి రీహ్యాబిలిటేషన్ ద్వారా ముఖ్యమంత్రిగారు కేటాయించిన రూ.80వేలు కేటాయించి ప్రజలు ఇళ్లు కట్టుకునేలా చర్యలు చేపట్టాలి.

కర్నూలు పట్టణం ఈ వరదల వల్ల అందరికంటే బాగా నష్టపోయింది. అక్కడ తాత్కాలికంగా జరిగిన నష్టమే కాకుండా వేలాది మంది జీవనోపాధి కోల్పోయారు, చిన్న చిన్న ఉద్యోగులు, చిన్న చిన్న వ్యాపారులు

నష్టపోయారు. పదుల వేలమంది ఉపాధి కోల్పోయారు. అటువంటి వారందరికీ భవిష్యత్తు లేకుండా పోయింది. ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రయివేటు రంగం వారు టి.వి. ఛానెల్సు పుణ్యమా అని సహాయం బాగా అందించారు. దీర్ఘ కాలిక సహాయం కోసం ప్యాకేజి ప్రకటించలేదు. ఎకనామిక్ రిహ్యాబిలిటేషన్ ప్రకటించలేదు. రాయలసీమ ముఖ ద్వారం కర్నూలు . వారికి అండగా ఉంటుందనే విశ్వాసం కలిగించాలి. కేవలం ఆరోజు మనం చర్యలు చేపడితే చాలదు.

పవర్ స్టేషన్స్ గతంలో శ్రీశైలంలో 12లక్షల క్యూసెక్కు నీరు వస్తే పవర్ స్టేషన్ మునిగిపోయింది. ఈసారి 17 లక్షల క్యూసెక్కు నీరు వస్తే పవర్ స్టేషన్ తట్టుకుంది కాని తరువాత మునిగిపోయింది. కాబట్టి ఎంత ప్రవాహం వచ్చినా మునగకుండా ఉండేట్టు దానికి వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉండాలి. ప్రభుత్వ లెక్కల ప్రకారం శ్రీశైలం రైట్ పవర్‌స్టేషన్ వల్ల ఆ రిపెయిర్సు కోసం కాకుండా రూ.260 కోట్లు నష్టాన్ని సుమారుగా అంచనా వేశారు. భవిష్యత్తులో నాగార్జున సాగర్, శ్రీశైలం పవర్ స్టేషన్సు ఎంత వరద వచ్చినా మునిగిపోకుండా దీర్ఘ కాలిక చర్యలు చేపట్టాలి. రూ.1000లు, రూ.2000లు 20 కేజీల బియ్యం, పప్పులు ఇచ్చామని కాకుండా దీర్ఘ కాలిక చర్యలు చేపట్టాలి లేకపోతే ఎప్పుడూ వరగడుపే.

భారత ప్రభుత్వం ద్వారా కొంచెం ఆలస్యం అయినా ఎన్‌డిఆర్‌ఎఫ్ ద్వారా మనకు మంచి సహాయం చేశారు. దాని ద్వారా పర్మినెంట్ కంటిజెంట్సును గోదావరికి రాజమండ్రిలో, కృష్ణానదికి శ్రీశైలంలో, నాగార్జున సాగర్‌కు విజయవాడలో శాశ్వతంగా కంపెనీ లేదా బెటాలియన్‌ను ఏర్పాటు చేయడం అవసరం . ఆ విధంగా నాలుగు చోట్ల పెట్టి వర్షాలు వచ్చినప్పుడు వెంటనే ఏర్పాట్లు చేయాలి. అదృష్ట వశాత్తుమన సభలోనే మర్రి శశిధర్ రెడ్డిగారు ఎన్‌డిఆర్‌ఎఫ్ అథారిటీలో సభ్యులుగా ఉన్నారు. వారు ఈ మధ్య కొన్ని పనులు చేస్తున్నామని అన్నారు.

హైదరాబాద్ నగరం, పట్టణ ప్రాంతాలలో, గ్రామాలలో వర్షాలు వచ్చినప్పుడు వరదలు వచ్చి డ్రెయిన్స్ అన్నీ చౌక్ అవుతున్నాయి. నవంబర్ చివర్లో వర్షం వస్తే పంటలు చాలా నష్టపోయాము. కోస్తా ప్రాంతంలో సైక్లోన్ వచ్చి 20 శాతం పంట పోయింది.గతంలో ప్రతి గ్రామంలో కల్లాలు ఉండేవి. ఇప్పుడు కల్లాలు పోయాయి. పర్మినెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. మనం తాత్కాలిక హడావిడి చేయడం తప్ప ఏ మాత్రం వైపరీత్యం వచ్చినా తట్టుకునే స్థితి లేకుండా పోతుంది. అందుకోసం డ్రెయిన్స్, రోడ్సు, కల్లాలు ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ క్రింద ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి. వాటి కోసం ప్రభుత్వ భూములు కేటాయించి వాటిని ఏర్పాటు చేయాలి. దాని కోసం ఎన్ని వందల కోట్ల రూపాయలు అయినా కేటాయించండి. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ క్రింద డబ్బులు పుష్కలంగా ఉన్నాయి. ఆ విధంగా కల్లాలు ఏర్పాటు చేస్తే వర్షం పడ్డప్పుడు 20 శాతం పంట నష్టం కూడా జరగకుండా ఉంటుంది.

ఇటీవల కాలంలో ప్రపంచం అంతా ప్రకృతి వైపరీత్యాల వస్తాయనే భయం పెరిగిపోతుంది. గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ చేంజ్ అంటున్నారు. ఎంతవరకు వాస్తవమో తెలియదు కాని, ఆధారాలు కనిపిస్తున్నాయి.

యూరప్‌లో గత కొన్ని సంవత్సరాలుగా వింటర్ త్వరగా థాయింగ్ అయిపోయి చాలా దేశాల్లో వసంత రుతువు త్వరగా వచ్చి వ్యవసాయ సీజన్స్ ముందుకు వస్తున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని ఆ

దేశాలలో  ఒక వారం నుండి రెండు వారాల పాటు వ్యవసాయాన్ని  ముందుకు తీసుకువచ్చే ఏర్పాటు చేశారు. మనది ఉష్ణదేశం కాబట్టి  కరెక్ట్‌గా దానికి ఆపోజిట్ అవుతుంది.

మ 2.00

మనకు ఋతు పవనాలు ఆలస్యం అయిపోయి వర్షం కూడా ఒకేసారి ఎక్కువ వచ్చేసి వరదల ప్రభావం పెరుగుతుంది.   అందుకనే ఎప్పుడూ లేని ఉత్పాతాలు ఈ సంవత్సరం ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో సంభవించాయి. ఇది ఈసారి మాత్రమే అని అనుకోడానికి వీలులేదు.  కాబట్టి దీర్ఘకాలంగా ఏం చేయాలి?  ఋతు పవనాలలో మార్పు వస్తుందా?  వస్తున్నట్లయితే మనం ఏ రకంగా ప్రతిస్పందించాలి? మనకు ఆ సమాచారం లేదు.  మనకు ఆ పరిజ్ఞానం లేదు.  ప్రధాన మంత్రి గారిని నేను స్వయంగా కోరాను.  దయచేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని  మేము కోరేది కేంద్ర ప్రభుత్వంతో కూర్చోమని , అంతర్జాతీయ నిపుణులతో కూడా కూర్చోమని, చర్చించమని.  ఈ దేశంలో ఋతుపవనాల ప్రభావం ఏమైనా వుందా?  ప్రకృతి వైపరీత్యాలు రావడానికి కారణం అదేమైనా వుందా?  ఈ గ్లోబల్ వార్మింగ్ వల్ల ఋతు పవనాలు ఆలస్యం అవుతున్నాయా?  వర్షాలన్నీ కూడా ఆ మూడు, నాలుగు నెలలు సాఫీగా పడకుండా ఒక్కసారి బంచింగ్ జరుగుతుందా?  ఈ రాష్ట్రంలో ఈ సంవత్సరం స్పష్టమైన ఆధారం కనిపిస్తుంది.  ఇది ఒక్కసారి వచ్చిన ప్రమాదమా? లేక మళ్లీ వచ్చే అవకాశం వుందా? శాస్త్రీయ పరిశోధన చేసి మళ్లీ, మళ్లీ వచ్చే అవకాశం వుందని అంటే మనం దానిని ఆపలేకపోవచ్చు కానీ దానికి సిద్ధపడాలి.  దానికి మన రాష్ట్రాన్ని, మన దేశాన్ని సిద్ధం చేయాలి.  దాని కోసం మన సర్వ శక్తులన్నీ సమీకరించాలి. కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని, భాషను పక్కన పెట్టి అందు కోసం ఏర్పాట్లు చేయడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఉపద్రవాలు వచ్చాక లబ,లబలాడడం కాకుండా ఇవి వస్తాయని ఊహించి దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో ముందు వుంటుందని చెప్పి, ఈ అనుభవం నుంచి పాఠం నేర్చుకుంటుందని ఆశిస్తూ,  అధ్యక్షా మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 9.00 A.M tomorrow.**

(The House  adjourned at 2.01 P.M to meet again at 9.00 A.M on Friday, the 11th December, 2009.)